# సమాచార యోగి
## మాసపత్రిక
# SAMACHARA YOGI
## Telugu Monthly

సంపుటి : 2 సంచిక : 11 నవంబర్ : 2025 వెల : రూ.25/-

Volume:2 Issue : 11 November: 2025 Cost : Rs. 25/-



ఎడిటర్ :
**డా॥ పోలోజు కృష్ణమాచారి**

సబ్ఎడిటర్ : **విష్ణుమూర్తి**

స్టాఫ్ రిపోర్టర్స్ :
**ఇ. కిరణ్ కుమార్**
**పి. సుధీర్ కుమార్**

డి.టి.పి. : **అప్పం శ్రీనివాస్**

**అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ :**
H.No. 6-3-1373, B-1373
NGO's Colony, Vanasthalipuram
Hyderabad - 500070
Cell : 9390222472



Edited,Printed, Published and Owned by:
**POLOJU KRISHNAMACHARY,**
Printed At : MANI RAGHAVA PRINTERS,
#A-20, VAMBAY COLONY,
HYDERGUDA, RAJENDRAGANAR,
RANGAREDDY TELANGANA,
PUBLISHED FROM: B-1373, NGOS
COLONY, VANASTHALIPURAM,
HAYATH NAGAR MAN DAL,
DISTRICT, RANGA REDDY
TELANGANA - 500070.
EDITOR : **POLOJU KRISHNAMACHARY,**
Ce11:9390222472,
pkrishnamachary1979@gmail.com
RNI TEL TEL NO.2024/89286


## లోపలి పేజీలలో..





అతి త్వరలోనే నక్సలిజం అంతం... వందలాది మంది మావోయిస్టులు లొంగిపోయారు: మోదీ 3






వరద బాధితులను ప్రతీ ఒక్కరినీ చిదుకుంటాం... మొంథా తుఫాన్ 12 జిల్లాల్లో తీవ్రంగా నష్టం వాటిల్లింది సీఎం 5






నవంబర్ 15న లోక్ అదాలత్ సక్సెస్ చేయాలని డీజీపీ, కమిషనర్లకు జస్టిస్ శ్యాంకోశీ సూచన 9





ఏరో ఇంజిన్ రాజధానిగా తెలంగాణ 2030 నాటికి తీర్చిదిద్దేలా సమగ్ర రోడ్ మ్యాప్: మంత్రి శ్రీధర్ బాబు 11

## ఎడిటోరియల్

# అంతరిక్ష యాత్ర

ఇస్రో చరిత్రలో అత్యంత బరువైన నాలుగువేల నాలుగు వందల పదికిలోల కమ్యూనికేషన్ శాటిలైట్ నిర్దేశిత కక్ష్యలోకి దిగ్విజయంగా ప్రవేశించింది. భారత నౌకాదళ సమాచార అవసరాలు తీర్చడానికి ఉద్దేశించిన ఈ అత్యాధునిక ఉపగ్రహాన్ని జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీవో) లోకి ప్రవేశపెట్టడానికి ఎప్పటిలాగానే బాహుబలి రాకెట్ వాహన మైంది. చంద్రయాన్ 3లో వాడిన లాంచ్ వెహికల్ మార్క్-3 ని సాంకేతికంగా మరిన్ని మెరుగులు దిద్ది, శక్తిని సైతం మరో పదిశాతం పెంచి ఈమారు వినియోగించారు. నలభై మూడున్నర మీటర్ల ఎత్తున్న ఈ వాహక నౌకకు ఇది ఐదో ప్రయాణం. రాబోయే రోజుల్లో మానవసహిత అంతరిక్ష యాత్రలకు ఈ రాకెట్‌నే వాడబోతున్నందున ఈ ప్రయోగం అనేక కారణాల రీత్యా కీలకమైనది. అత్యంత బరువైన ఉపగ్రహాల ప్రయోగానికి ఇతరదేశాల ప్రైవేటు సంస్థలపై ఆధారపడుతున్న నేపథ్యంలో ఈ ఆత్మనిర్భరత ప్రశంసనీయమైనది.

పన్నెండేళ్ళక్రితం ఫ్రెంచ్ గయానానుంచి ప్రయో గించిన జీశాట్ 7 కాలపరిమితి ముగియడంతో దానిస్థానంలో మరింత ఆధునికమైన, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఈ కొత్త ఉపగ్రహం వచ్చిచేరింది. మరో పదేళ్ళపాటు సువిశాల భారతీయ తీరప్రాంతాన్ని కాపలాకాయడంలో మన నౌకాదళానికి తన సమర్థవంతమైన, వేగవంతమైన సేవలతో సహకరించబోతోంది.

భారీ ఉపగ్రహాన్ని భద్రంగా దాచుకున్న ఓ అతిభారీ రాకెట్ శ్రీహరికోట సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్‌నుంచి నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకుపోయిన ఈ దృశ్యాలు చూసినవారికి 1960లలో మన శాస్త్రవేత్తలు సైకిల్ మీద ఒక రాకెట్ విడిభాగాన్ని మోసుకుపోతున్న అలనాటి బ్లాక్ అండ్ వైట్ చిత్రం గుర్తుకు వచ్చేవుంటుంది. 1963లో తిరువనంతపురం సమీపంలోని తుంబా ప్రయోగక్షేత్రం నుంచి ఏడువందల పదమూడు కేజీల బరువున్న రాకెట్ ఓ ముప్పైకేజీల పేలోడ్‌ని రెండువందల ఏడు కిలోమీటర్ల ఎత్తువరకూ మోసుకుపోవడంతో ఈ ప్రయాణం ఆరంభమైంది. చిన్నచిన్న అడుగులతో ప్రస్థానం కొనసాగి జీఎస్ఎల్వీవంటి భారీ రాకెట్‌తో, తరువాత దానిని సైతం పలు రీతుల్లో ఆధునికీకరించుకుంటూ దేశం చేసిన సాహసాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి.

ఎడ్లబండి మీద ఉపగ్రహాన్ని తీసుకుపోయిన కాలంనుంచి అంతరిక్షకేంద్రం నిర్మాణానికి నడుంబిగించడం వరకూ సాగిన 'ఇస్రో' ప్రస్థానం మనసు పులకింపచేస్తుంది. బడ్జెట్ కేటాయింపుల్లో పాలకులు ప్రదర్శించే కాపీనాన్నీ తట్టుకొని నిలిచి, తనకు ఇచ్చినదానితోనే అనేకానేక ప్రయోగాలు చేసింది. ఆంగ్లచిత్రాలకంటే తక్కువ ఖర్చుతో అంతరిక్షయా త్రలు చేసివస్తోంది. గగనయానాలు, చంద్రయా నాలు, సూర్యన మస్కారాలు, అంగారక అధ్యయనాలతో ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది. ఒకేమారు వంద ఉపగ్రహాలను విభిన్నమైన కక్ష్యల్లోకి వెదజల్లగలిగే సమర్థతను పెంచుకుంది. శతాధిక రాకెట్ ప్రయోగాలతో ఐదువందల యాభై ఉపగ్రహాలను నింగికి చేర్చింది. విదేశీ ఉపగ్రహప్రయోగ వ్యాపారం చేస్తూ దేశానికి సంపాదించిపెడుతోంది. అంతరిక్షంలో రెండుఉపగ్రహాలను అనుసంధానించి, మళ్ళీ విడదీసిన స్పేడెక్స్ ప్రయోగం సాంకేతిక అద్భుతమే కాదు, అంతరిక్ష కేంద్రం నిర్మాణం కలను సాకారం చేయడంలో మరో అడుగు. నేడు అగ్రరాజ్యాల సరసన దేశం తలెత్తుకొని నిలబడటంలో సోవియట్ యూనియన్ సహకారం విస్మరించలేనిది. తదనంతరం ఆ సహకారానికీ, పరిజ్ఞానం బదలాయింపుకీ అడ్డుపడిన అమెరికా మనను పెట్టిన కష్టాలు ఎప్పటికీ విస్మరించలేనివి.

భారతదేశం నుంచి రోదసీలోకి వెళ్ళబోతున్న గగన్‌యాన్ వ్యోమగాములు నలుగురిని ప్రధాని మోదీ గత ఏడాది దేశానికి పరిచయం చేస్తూ, నలభైయేళ్ళ తరువాత భారతీయులు అంతరిక్షంలోకి వెడుతున్నారు అని ఓ మాటన్నారు.

మంచి గతాన్ని స్మరించడం మోదీకి ఇష్టం ఉండదు కానీ, ప్రజలకు మాత్రం రాకేశ్ శర్మ అంతరిక్షయానం, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రశ్నకు 'సారే జహాసే అచ్ఛా' అంటూ అతడిచ్చిన సమాధానం గుర్తుకొచ్చాయి. నలుగురు వీరులను అంతరిక్ష యాత్రకు సిద్ధం చేసే క్రమంలో మొన్న జూన్‌లో శుభాంశు శుక్లా రోదసిలో కాలూనిన రెండవ భారతీయుడుగా, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) లో అడుగిడిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించాడు. 'నాసా'కు ఆరువందలకోట్లు చెల్లించి మరీ ఈ యాక్సియం4 యాత్రలో పాలుపంచుకున్న శుక్లాకు లభించిన అనుభవం, నైపుణ్యం భారత భవిష్యత్ అంతరిక్ష యాత్రలకు ఉపకరిస్తుంది. మరో పదేళ్ళలో సొంత అంతరిక్ష కేంద్రం కట్టుకోవాలని, మరో పన్నెండేళ్ళకు చంద్రుడిమీద మన వ్యోమగాములు కాలూనాలని లక్ష్యాలు పెట్టుకొని దేశాన్ని స్పేస్ సూపర్‌పవర్‌గా తీర్చిదిద్దుతున్నందుకు ఇస్రోను అభినందించాలి.

**- ఎడిటర్**

# అతి త్వరలోనే నక్సలిజం అంతం...

- వందలాది మంది మావోయిస్టులు లొంగిపోయారు: మోదీ
- మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య 125 నుంచి మూడుకు తగ్గింది




రాయ్పూర్ : మన దేశంలో నక్సలిజం అంతమయ్యే రోజు మరెంతో దూరంలో లేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో 11 ఏండ్ల కింద మావోయిస్టు ప్రభా విత జిల్లాల సంఖ్య 125 ఉండగా, ఇప్పుడది మూడు జిల్లాలకు పడిపోయిందని తెలిపారు. నవంబర్ 1న నయా రాయ్పూర్లో నిర్వహించిన చత్తీస్ గఢ్ 25వ అవత రణ దినోత్సవ వేడుకల్లో మోదీ పాల్గొని మాట్లాడారు. మావోయిస్టుల హింస కారణంగా చత్తీస్గఢ్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందని ఆయన అన్నారు. "నక్సలి జం కారణంగా గత 50 ఏండ్లుగా ఇక్కడి ప్రజలు ఎన్నో బాధలు అనుభవిస్తున్నారు. మావోయిస్టు భావజాలం తో గిరిజన ప్రాంతాలకు కనీస సౌకర్యాలు అందకుం డాపోయాయి. కొన్నేండ్ల పాటు రోడ్లు, స్కూళ్లు, ఆస్ప త్రులనేవే లేకుండాపోయాయి. ఎప్పుడూ బాంబుల మోత మోగేది. డాక్టర్లు, టీచర్లను చంపేశారు. ఆనాడు దశాబ్దాల పాటు దేశాన్ని పాలించినోళ్లు ఆదివాసీలను పట్టించుకోలేదు. అడవి బిడ్డల జీవితాలు నాశనమ వుతంటే, వాళ్లు మాత్రం ఏసీ రూమ్లో ఎంజాయ్ చేశారు" అని గత పాలకులపై మండిపడ్డారు.

**ఆనాడే నిర్ణయం...** 2014లో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నక్స లిజాన్ని అంతం చేయాలని సంకల్పం తీసుకున్నామని ప్రధాని మోదీ తెలిపారు. "మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదివాసీ తల్లుల కన్నీళ్లను చూసి చలించిపో యాను. నక్సలిజాన్ని అంతం చేయాలని ఆనాడే నిర్ణ యించుకున్నాను. ఫలితం ఇప్పుడు మీ ముందే ఉంది. పదకొండేండ్ల కింద దేశవ్యాప్తంగా 125 జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం ఉండగా, ఇప్పుడా జిల్లాలసంఖ్య మూడుకు తగ్గింది. చత్తీస్ గఢ్ సహా దేశమంత టా నక్సలిజం అంతమయ్యే రోజు మరెంతో దూరంలో లేదు. ఇది నేను మీకు ఇస్తున్న గ్యారంటీ" అని చెప్పారు. గత కొన్ని నెలల్లో వందలాది మంది మావోయిస్టులు లొంగిపోయారని పేర్కొన్నారు. "ఇటీవల కాంకేర్లో 20మంది మావోయిస్టులు లొంగిపోయారు. గత నెల బస్తర్లో 200మందికిపైగా మావోయిస్టులు సరెండర య్యారు. ఇప్పుడు వాళ్లంతా రాజ్యాంగాన్ని గౌరవించి, శాంతి పథంలో నడుస్తున్నారు" అని అన్నారు.

**ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధి...** గత 25 ఏండ్ల చత్తీస్ గఢ్ ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకమని మోదీ అన్నారు. నక్సలిజం సవాళ్లను ఎదుర్కొంటూనే అభివృద్ధిలో ముందుకెళ్లిందని చెప్పారు. ఇప్పుడు అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలిపారు. "ఒకప్పుడు బాంబులు, తుపాకుల మోత మోగిన చత్తీస్ గఢ్ లో శాంతి నెలకొంది. బీజాపూర్ లోని చికపల్లి గ్రామానికి గత 70 ఏండ్లలో మొదటిసారి కరెంట్ వచ్చింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారి అబూజ్మడ్లో స్కూల్ ఓపెన్ అయింది. మావోయిస్టులకు అడ్డాగా మారిన పువ్వర్తి గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి" అని పేర్కొన్నారు.

# అంతరిక్షంలోకి 4,410కిలోల శాటిలైట్...

- **స్వదేశీ గడ్డపై నుంచి తొలిసారి అతి భారీ ఉపగ్రహ ప్రయోగం**
- **జీశాట్7ఆర్ ను విజయవంతంగా కక్ష్యలోకి చేర్చిన 'బాహుబలి' రాకెట్**
- **హిందూ మహాసముద్రంలో నేవీ కమ్యూనికేషన్ కు కీలకం కానున్న శాటిలైట్**



భారత భూభాగం నుంచి తొలిసారిగా అతి బరువైన శాటిలైట్ ను ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. 4,410 కిలోల బరువైన సీఎం ఎస్03 (జీశాట్ 7ఆర్) ఉపగ్రహాన్ని బాహుబలి రాకెట్ ఎల్వీఎం3-ఎం5 (జీఎస్ఎల్వీ మార్క్ 3) సక్సెస్ ఫుల్ గా అంతరిక్షానికి చేర్చింది. ఏపీలోని శ్రీ హరికోట షార్ అంతరిక్ష కేంద్రం నుంచి నవంబర్ 2న సాయంత్రం 5.26 గంటలకు జరిగిన ఈ ప్రయో గంతో ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చరిత్రాత్మక విజయాన్ని అందుకుంది. నిప్పులు కక్కుతూ నింగికి దూసుకెళ్లిన ఎల్వీఎం 3 రాకెట్ 16 నిమిషాల్లో శాటిలైట్ ను నిర్దేశిత జీటీవో (జియో సింక్రనస్ ట్రాన్స్ ఫర్ ఆర్బిట్)లోకి చేర్చింది. దీంతో స్వదేశీ గడ్డపై నుంచి అతి బరువైన ఉపగ్రహ ప్రయో గాలకు ఈ మిషన్ తో ఇస్రో నాంది పలికినట్టయింది. జీశాట్ 7 (రుక్మిణి) ఉపగ్రహం స్థానంలో కమ్యూని కేషన్ సేవలను అందించేందుకు ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. హిందూ మహాసముద్రంలో నేవీ యుద్ధనౌకలు, ఫైటర్ జెట్ లు, సబ్ మెరైన్ లు, తీర ప్రాంతంలోని కమాండ్ సెంటర్ల మధ్య సమర్థమైన కమ్యూనికేషన్ సేవలను సీఎంఎస్03 శాటిలైట్ అందించనుంది. ఇందుకోసం దీనిలో సీ, ఎక్స్ టెండెడ్ సీ, కేయూ బ్యాండ్ పేలోడ్లను అమర్చారు. ప్రయోగం అనంతరం మిషన్కంట్రోల్ రూం నుంచి ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ మాట్లాడారు. జీశాట్7ఆర్ ఉపగ్రహం 15 ఏండ్ల పాటు సేవలు అందిం చనుందని తెలిపారు. శాటిలైట్ ను దశలవారీగా కక్ష్యను పెంచుతూ గమ్యస్థానానికి చేర్చనున్నట్టు వెల్లడించారు.

**క్రయోజెనిక్ ఎక్స్ పరిమెంట్ కూడా విజయవంతం..**

తాజా మిషన్ తో ఇస్రో బాహుబలి రాకెట్ ఎల్వీఎం 3 మరోసారి సత్తా చాటిందని ఇస్రో చైర్మన్ నారాయణ న్ తెలిపారు. "ఇప్పటివరకూ చంద్రయాన్ 3 వంటి ప్రతిష్టాత్మక మిషన్లను ఈ రాకెట్ తో సక్సెస్ చేశాం. మొత్తం 8 సార్లు ఈ రాకెట్ ను ప్రయోగించగా, వంద శాతం సక్సెస్ రేటును సాధించింది" అని చెప్పారు.

సుమారు 2,200 కిలోల బరువైన శాటి లైట్లను అంతరిక్షానికి చేర్చగల జీఎస్ఎల్వీ రాకెట్ క్రయోజెనిక్ స్టేజ్ కు మార్పులు చేసి, ఎల్వీఎం 03 రాకెట్ ను రూపొందించినట్టు ఆయన వెల్లడించా రు. తాజా ప్రయోగంలో రాకెట్ క్రయోజెనిక్ ఇంజన్ ను రెండోసారి కూడా మండించడం ద్వారా కీలక ఎక్స్ పరిమెంట్ ను కూడా విజయవంతంగా చేపట్టా మన్నారు. క్రయోజెనిక్ స్టేజ్ ను రీఇగ్నైట్ చేయడం ద్వారా శాటిలైట్లను వేర్వేరు కక్ష్యల్లోకి పంపేందుకు వీలవుతుందన్నారు. కాగా, చివరిసారిగా 2023లో ఎల్వీఎం3 రాకెట్ ద్వారా 3,841 కిలోల బరువైన చంద్రయాన్ 3 స్పేస్ క్రాఫ్ట్ ను ఇస్రో విజయవంతం గా ప్రయోగించింది.

# వరద బాధితులను ప్రతీ ఒక్కరినీ ఆదుకుంటాం...

- **మొంథా తుఫాన్ 12 జిల్లాల్లో తీవ్రంగా నష్టం వాటిల్లింది**
- **పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై వెంటనే నివేదికలు అందించాలి.**
- **వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 15 వేలు, మృతి చెందిన వారికి 5లక్షల ఎక్స్ గ్రేషియా, ఎకరా పంట నష్టానికి 50వేలు చెల్లింపు..**
- **ఇసుక మేటలు తొలగించేందుకు ప్రణాళికలు**
- **వరంగల్ వరద ప్రాంతాల్లో సీఎం ఏరియల్ సర్వే**
- **కలెక్టరేట్ అధికారులతో రేవంత్ సమీక్ష**
- **ఓరుగల్లును త్వరగా పునరుద్ధరించాలి.**
- **అధికారుల్లో సమన్వయ లోపం వరంగల్ వరదల్లో స్పష్టంగా కనిపించింది**
- **ఇలాగే వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు: సీఎం**




మొంథా తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని, ఎకరా పంట నష్టానికి రూ.10 వేల చొప్పున అందజే స్తామని సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని నిర్ణయించినట్టు చెప్పారు.

ఇండ్లు మునిగిన వారికి రూ.15 వేల చొప్పున చెల్లిస్తామని తెలిపారు. అక్టోబర్ 31న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్రెడ్డితో కలిసితుఫాన్ భావిత సిద్దిపేట జిల్లా హుస్నాబాద్, గ్రేటర్ వరంగ ల్లో సీఎం రేవంత్రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహిం చారు. అనంతరం హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ హెలిప్యాడ్లో దిగారు. ఆ తర్వాత ముంపు ప్రాంతాల్లో పర్యటించి.. బాధితు లతో మాట్లాడి సాధకబాధకాలు తెలుసుకున్నారు. భారీ వర్షాలు, వరద నష్టంపై వరంగల్ కలెక్టరే ట్లోవ్యూ నిర్వహించారు. వీలైనంత తొందరగా పంట నష్టం అంచనా వేయాలని అధికారులకు సూచించారు.గ్రేటర్ వరంగల్ లో ఏటా వరద సమస్యకు ప్రధానం గా నాలాల ఆక్రమణ, కబ్జాలే కారణమవు తున్నాయని సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. 10 మంది కోసం 10 వేల మందికి నష్టం జరుగుతుంటే ఎట్టి పరిస్థితు ల్లోనూ కబ్జాలను ఉపేక్షించొద్దని అధికారులను ఆదేశించారు. వరదలు తగ్గగానే సమన్వయంతో శానిటేషన్, మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న 12 జిల్లాల్లో అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి ప్రాణ, పంట, పశు సంపద నష్టాలకు సంబంధించి రిపోర్టులు తెప్పించాలన్నారు. స్థానిక ప్రజాప్రతి నిధుల సహకారం తీసుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు సైతం కలెక్టర్లకు తమ నియోజక వర్గాల నివేదికలు అందించాలన్నారు. వాతావరణ మార్పులతో క్లౌడ్ బరస్ట్ కామన్ గా మారిందని



తెలిపారు ఈ సమస్యను అధిగమించడానికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించుకోవా లని సూచించారు. గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ, ఇతర అభివృద్ధి పనులపై ప్రత్యేక రిపోర్ట్ తయారు చేయాలని చెప్పారు. అధికారుల మధ్య కో ఆర్డినే షన్ లేక సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. నిర్లక్ష్యం వీడాల్సిందేనని తెలిపారు.

క్షేత్రస్థాయిలో ఇసుక మేటలు వేసినచోట ఎస్ఆర్ ఈజీ ఎస్ స్పెషల్ ప్యాకేజీలు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. పశు సంపదైన మేకలు చనిపోతే రూ.5 వేలు, అవులు, బర్రెలులాంటి పెద్ద పశువులు చనిపోతే రూ.50 వేలు చెల్లిస్తున్న క్రమంలో.. వీటికి సంబంధించిన అంచనాలు కూడా పంపాలని చెప్పారు. మనుషులు చనిపోయినచోట పోలీసులు వెంటనే కావాల్సిన ఎన్ఐఆర్ నమోదు చేసి.. బాధిత కుటుంబాలకు పరిహారం అందించేలా సహకారం అందించాల న్నారు. సీఎం వెంట మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, ఎంపీ కడియం కావ్య, వరంగల్, హనుమకొండ కలెక్టర్లు సత్య శారద, స్నేహ శబరీశ్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ ఉన్నారు. కోఆర్డినేషన్ కమిటీ వేసుకొని మున్సిపల్, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు.

# నిపుణులను స్వదేశానికి రప్పిద్దాం

## విదేశాల్లో స్థిరపడిన భారత సంతతి... నిపుణులను ఆకర్షించేందుకు కేంద్రం ప్లాన్

న్యూఢిల్లీ, : ఉన్నత విద్యపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న విధానాలతో పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఈ నేపథ్యంలో అమెరికా సహా విదేశాల్లో స్థిరపడిన భారతీయ, భారత సంతతి పరిశోధకులు, విద్యా నిపుణులను స్వదేశానికి రప్పించి.. వారిని ఇక్కడి విద్యా సంస్థల్లో బోధించేలా, పరిశోధనలు చేసేలా కేంద్రం చర్యలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. దేశ పరిశోధన, సృజనాత్మక రంగాలను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. గతంలో ఇలాంటి ప్రణాళికను పరిశీలించినప్పటికీ.. విధానపరమైన జాప్యం, అనిశ్చిత పరిస్థితులు వంటి అనేక అడ్డంకులు ఎదురయ్యాయి. అయితే అమెరికాలో ఇటీవలి పరిణామాల నేపథ్యంలో మోదీ సర్కారు.. ఈ ప్రణాళికను కొత్తగా పరిశీలిస్తోంది. పరిశోధనలు లేదా బోధన కోసం నిర్దిష్ట కాలంపాటు భారత్‌లో గడిపేందుకు సిద్ధంగా ఉన్న వారిని తిరిగి తీసుకురావడం కోసం విద్య, శాస్త్ర సాంకేతిక శాఖలతో సంప్రదించి ఒక పథకాన్ని రూపొందిస్తున్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఐఐటీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో వారికి ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు పేర్కొన్నాయి. ప్రస్తుతం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ విజిటింగ్ అడ్వాన్స్‌డ్ జాయింట్ రిసెర్చ్(వజ్ర) ఫ్యాకల్టీ స్కీమ్‌ను నిర్వహిస్తోంది. దీని ద్వారా ప్రవాస భారతీయులు, భారత సంతతికి చెందిన విదేశీ శాస్త్రవేత్తలను స్వదేశానికి తీసుకొచ్చి ప్రభుత్వసంస్థలు, యూనివర్సిటీల్లో నిర్దిష్ట కాలంపాటు పనిచేసేలా చర్యలు తీసుకుంటోంది. అలాగే రామానుజమ్ ఫెలోషిప్ కూడా విదేశాల్లో నివసిస్తున్న భారతీయపరిశోధకులు ఇండియాలోని వర్సిటీల్లో పనిచేయడానికి అవకాశం కల్పిస్తోంది.

# శంకర్ మఠ్ లో సీఎం ప్రత్యేక పూజలు

## విధుశేఖర భారతి స్వామి ఆశీస్సులు తీసుకున్న రేవంత్ రెడ్డి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నల్లకుంటలోని శంకర్ మఠ్ కి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన గణపతి, శారదాంబ, చంద్రమౌళీశ్వర స్వామి, ఆదిశంక రాచార్యుల ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆయన వెంట మంత్రి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సైతం ఉన్నారు. 'ధర్మ విజయయాత్ర'లో భాగంగా శృంగేరి జగ ద్గురువులు విధుశేఖర భారతీ స్వామి శంక రామరక్కు వచ్చిన విషయం తెలుసుకున్న సీఎం నేరుగా వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భం గా సీఎం వేములవాడ ఆలయ అభివృద్ధి వివరాలను విధుశేఖర భారతీ స్వామికి వివరించారు.

# 'కీలక ఖనిజాల'పై పరిశోధనలకు మరింత ఊపు

- **మరో రెండు సంస్థలకు 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' హోదా**
- **జాబితాలో హైదరాబాద్ సీ-మెట్, బెంగళూరు ఐఐఎస్సీ**




దేశ భవిష్యత్ అవసరాలకు అత్యంత ముఖ్యమైన 'కీలక ఖనిజాల రంగంలో పరిశోధన, అభివృద్ధిని బలోపేతం చేసేందుకు కేంద్ర గనుల శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ (ఎన్సీఎంఎం) కింద మరో రెండు ప్రతిష్టాత్మక సంస్థలకు 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'(సీఓఈ) హోదాను కల్పించింది. ఈ జాబితాలో హైదరాబాద్ లోని సెంటర్ ఫర్ మెటీరియల్స్ ఫర్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ (సీ–మెట్), బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ) చేరాయి. దీంతో ఈ హోదా పొందిన మొత్తం సంస్థల సంఖ్య 9కి పెరిగింది.ఇటీవల కేంద్ర గనుల శాఖ కార్యదర్శి పియూష్ గోయల్, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి ప్రొఫెసర్ అభయ్ కరందీకర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రాజెక్ట్ అప్రూవల్ అండ్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఈ మేరకు ఆమోదముద్ర వేశారు. గుర్తింపు పొందిన ఈ సంస్థలు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారిస్తాయి. ఒక్కో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఒక కన్సార్టియంగా పనిచేస్తుంది. ఇందులో కనీసం ఇద్దరు పరిశ్రమ భాగస్వాములను, ఇద్దరు ఆర్అండీ/విద్యాసంస్థల భాగస్వాములు ఉంటారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీల్లో జరిగే పరిశోధనల్లో కనీసం 90 పరిశ్రమలు, విద్యా/పరిశోధన సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయని గనుల శాఖ తెలిపింది.

# 150 మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి

- ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- త్వరలో మహారాష్ట్రకు వెళ్లి సంప్రదింపులు జరుపుతాం
- కాళేశ్వరం బరాజ్ పునరుద్ధరణ బాధ్యత కాంట్రాక్టర్లదే
- సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణలో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మించి 80 టీఎంసీల జలాలను తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ బరాజ్ నిర్మాణంతో మహా రాష్ట్రలో ఏర్పడే ముంపుపై అక్కడి ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపేందుకు త్వరలో మహారాష్ట్రలో పర్యటించనున్న ట్టు ఆయన తెలిపారు.నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణపై మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం సమీక్ష నిర్వహించారు. తుమ్మిడిహెట్టి బరాజ్ నుంచి సుందిళ్ల బరాజ్కి గ్రావిటీ ద్వారా నీళ్లను తరలించి అక్కడి నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఎత్తిపోయాలనే ప్రత్యామ్నాయ అలైన్మెంట్ను ఈ సమావేశంలో సూత్రప్రాయంగా ఆమో దించారు.

తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మించినా 80 టీఎంసీల నీళ్లను తరలించుకోవచ్చనే వాదన ను ఈ సమావేశంలో సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ (సీడీఓ) అధికారులు తోసిపుచ్చారు. కనీసం 149 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మిస్తేనే 80 టీఎంసీలను గ్రావిటీతో సుందిళ్ల వరకు తరలించగలమని స్పష్టం చేశారు. దీంతో 150 మీటర్ల ఎత్తు లో తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ప్రాణహిత ప్రాజెక్టు కింద గతంలో నిర్మించిన పనులను వినియోగంలోకి తెచ్చి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగునీటి సరఫరా చేయాలనే లక్ష్యంతో ఈ ప్రతిపాదనల రూపకల్పన జరగాలన్నారు. సుందిళ్ల బరాజ్కు సత్వరం మరమ్మతులు నిర్వహించి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఇందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

**కాళేశ్వరం మరమ్మతుల బాధ్యత కాంట్రాక్టర్లదే..**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్ పునరుద్ధరణ బాధ్యత నిర్మాణ సంస్థలదేనని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చిచెప్పారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను

ఆదేశించారు. డ్యామ్ సేఫ్టీ యాక్ట్ -2021 ప్రకారం 5 ఏళ్లలోపు దేశంలోని ఆనకట్టల భద్రతకు సంబంధించిన సమగ్ర మూల్యాంకనం పూర్తి చేయాల్సి ఉండగా, ఈ విషయంలో రాష్ట్రం వెనకబడిందని పేర్కొంటూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 17న సీఎం రేవంత్ లేఖ రాశారు. రాష్ట్రంలోని 173 ఆనకట్టల భద్రతకి సంబంధించి మూల్యాంకనం పూర్తిచేసేందుకు 15 నెలల సమయమే మిగిలి ఉందని, ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు స్వయంగా సమీక్ష నిర్వహించాలని సీఎంకు కేంద్ర మంత్రి సూచించారు. దీంతో కేంద్రం నిర్దేశించిన గడువులోగా అన్ని ఆనకట్టల భద్రతకు సంబంధించి మూల్యాంకనం పూర్తిచేసి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. పురోగతి విషయంలో ఆనకట్టలవారీగా స్థితిగతుల నివేదిక రూపొందించాలని, నవంబర్ రెండోవారంలో మళ్లీ సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

# నవంబర్ 15న లోక్ అదాలత్

## సక్సెస్ చేయాలని డీజీపీ, కమిషనర్లకు జస్టిస్ శ్యాంకోశీ సూచన




హైదరాబాద్: కోర్టుల్లో పెండింగ్ ఉన్న కాంపౌండబుల్ క్రిమినల్ కేసుల పరిష్కారానికి సహకరించాలని పోలీసులకు రాష్ట్ర లీగల్ సర్వీ సెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి.శ్యాం కోశీ సూచించారు. ప్రధాన న్యాయమూర్తి, లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్యాట్రన్ ఇన్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ సూచనలతో నవంబరు 15న ప్రత్యేక లోక్అదాలత్ను రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టుల్లోనిర్వ హిస్తున్నామని, దీన్ని విజయవంతం చేయడానికి తగిన సహాయ సహకారాలు అందించాలన్నారు. అక్టోబర్ 28న డీజీపీ బి.శివధర్రెడ్డి, అదనపు డీజీపీలు మహేశ్ భగవత్, చారు సిన్హాలతోపాటు సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు, హైదరాబాద్ జాయింట్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్లతో లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యాల యంలో జస్టిస్ శ్యాంకోశీ సమావేశమయ్యారు. జరిమానా విధించదగ్గ చిన్న చిన్న క్రిమినల్ కేసు లతోపాటు చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి సహ కరించాలని సూచించారు. చిన్న చిన్న కేసులతో కోర్టులపై భారం ఎక్కువగా ఉందన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. దీనిపై డీజీపీ స్పందిస్తూ.. కోర్టుల్లో పెండింగ్ ఉన్న కాంపౌండ బుల్ కేసులను పరిష్కారానికి సహకారం అంది స్తామన్నారు. ప్రత్యేక లోక్అదాలత్ విజయవంతా నికి సహకరించాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్యకార్యదర్శి సీహెచ్.పంచా క్షరి, పరిపాలన అధికారి ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో రాష్ట్రాన్ని నంబర్‌వన్ చేయడమే లక్ష్యం

## డిప్యూటీ సీఎం భట్టి

- పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే యువత కోసం అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు
- వచ్చే విద్యా సంవత్సరం నుంచే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క




విద్యారంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం, ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు, సీఎం అంచనాలకు అనుగుణంగా ఆర్థికశాఖలో ప్రణాళికలు వేసుకొని ముందుకుపోతాం' అని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ఖమ్మం జిల్లా మధిర క్యాంప్ ఆఫీస్లో అక్టోబర్ 28న విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే గ్రామీణ ప్రాంత యువత కోసం నియోజకవర్గ కేంద్రాల్లోనే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభిస్తామని, పోటీపరీక్షలకు అవసరమైన మెటీరియల్ తో పాటు డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేస్తామని స్పారు. నిష్ణాతులైన అధ్యాపకులతోఆన్లైన్ కోచింగ్ ఇప్పించే ఏర్పాటు సైతం చేస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఈ సెంటర్లను ప్రారంభించేందుకు ఇప్పటికే ప్రపోజల్స్ సిద్ధం చేశామన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఆలోచన చేస్తున్నామని, ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు. ఉపాధి కల్పనే ప్రధాన ధ్యేయంగా ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్గ్రేడ్ చేసుకుంటున్నామన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్కు దీటుగా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రతి మండలంలో మూడు ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి, దశల వారీగా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఇంటర్ స్టూడెంట్లకు మధ్యాహ్న భోజనం కోసం సీఎస్ఆర్ నిధుల ద్వారా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వవిద్యాసంస్థలన్నింటిపైన సోలార్ రూఫ్ టాప్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణ, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నికోలస్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ఆదిత్య భాస్కర్, ఈడబ్ల్యూఎస్ ఐడీ ఎండీ. గణపతిరెడ్డి, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్రెడ్డి, ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.

# ఏరో ఇంజిన్ రాజధానిగా తెలంగాణ

- 2030 నాటికి తీర్చిదిద్దేలా సమగ్ర రోడ్ మ్యాప్: మంత్రి శ్రీధర్ బాబు
- రంగారెడ్డి జిల్లా ఆదిబట్లలో టాటా. సాఫ్రాన్ కలిసి తయారీ యూనిట్ ప్రారంభించిన మంత్రి
- రూ.425 కోట్ల పెట్టుబడి.. 500 మందికి ఉద్యోగాలు




హైదరాబాద్: ఏరో స్పేస్లో కొత్త పెట్టుబడులు వచ్చేలా సమగ్రమైన రోడ్మ్యాప్ను తయారు చేస్తున్నామని ఐటీ, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 2030 నాటికి రాష్ట్రాన్ని దేశానికి ఏరో ఇంజిన్ రాజధానిగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ లిమిటెడ్, సాఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్స్ కలిసి రూ.425 కోట్లతో రంగారెడ్డి జిల్లా ఆదిబట్లలో ఏర్పాటు చేసిన 'ఏరో ఇంజిన్ రొటేటివ్ కాంపొనెంట్స్' తయారీ యూనిట్ ను అక్టోబర్ 28న ఆయన హైటెక్ సిటీ నుంచి వర్చు వల్గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్లోబల్ 'ఏరోస్పేస్ డిఫెన్స్ స్పేస్' హబ్ గా తెలంగాణను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను వివరించారు. హైదరాబాద్ అంటే కేవలం ముత్యాల నగరమే (సిటీ ఆఫ్ పెరల్స్) కాదని, ప్రొపల్షన్, ప్రెసిషన్, ప్రోగ్రెస్ నగరంగా మార్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నా మని పేర్కొన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగాల ఎగుమ తులు 2023–24లో రూ.15,900 కోట్లు ఉండగా 2024–25 ఆర్థిక సంవత్సరంలో మొదటి 9 నెలల్లోనే రూ.30.742 కోట్లకు పెరిగాయన్నారు. ఇవి కేవలం అంకెలు మాత్రమే కాదని, తమ ప్రభుత్వ హయాంలో ఈ రంగం సాధించిన వృద్ధి రేటుకు నిదర్శనమ న్నారు. ఈ కొత్త తయారీ యూనిట్లో ఎయిర్బస్, బోయింగ్ సంస్థలు లీప్ ఇంజన్ల తయారీలో వినియో గించే బేరింగ్ హౌసింగ్ (స్టేషనరీ కాంపోనెంట్)లో ప్రెషర్ టర్బైన్ షాఫ్ట్ (రోటేటివ్ కాంపోనెంట్) తయా రవుతాయన్నారు. ఫలితంగా తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తమవ్వడంతో పాటు కొత్తగా 500 మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. విమాన ప్రయాణ భవిష్యత్తును నిర్మించాలనుకుంటే దానిని తెలంగాణలో నిర్మించాలంటూ అంతర్జాతీయ ఏరో స్పేస్ సంస్థల. కు మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ఇంజిన్స్, కాంపోనెంట్స్, ఎమ్మార్వో, కన్వర్షన్స్, స్పేస్, డ్రోన్స్, డిజిటల్, ఏఐ మాన్యుఫ్యాక్చరింగ్ తదితర రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. కార్యక్రమం లోటాటా అడ్వాన్స్ సిస్టమ్స్ లిమిటెడ్ సీఈవో, ఎండీ సుకరన్ సింగ్. ఈడీ మసూద్ హుస్సేన్, సాఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్స్ వైస్ ప్రెసిడెంట్ డొమినిక్ డూవ్, టీజీఐఐసీ ఎండీ శశాంక, తెలంగాణ ఏరో, స్పేస్, డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పది రోజుల పసిగుడ్డు అమ్మకం

## నల్లగొండ జిల్లా కేంద్రంలో దారుణం నాల్గోసారి పాప పుట్టిందని వదిలించుకున్న తండ్రి




నాలుగోసారి ఆడ బిడ్డ పుట్టిందని కేవలం పది రోజుల పసిగుడ్డును అమ్మేశారు కన్నవారు. ఈ దారుణమైన ఘటన నల్గొండ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నల్లగొండ బీటీఎస్‌కి చెందిన కుర్ర బాబుకి నాలుగో సంతానంలో కూడా అమ్మా యి పుట్టడంతో కుటుంబానికి అమ్మాయి భారంగా ఉందనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్లోని ఏలూరుకి చెందిన వ్యక్తులకు అమ్మజూపాడు. విషయం తెలుసుకున్న నల్లగొండ జిల్లా ఐసీడీ ఎస్ సిబ్బంది, చైల్డ్ ప్రొటెక్షన్, సీడబ్ల్యూసీ అధికారులు అతన్ని పట్టుకొని విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో పాప తండ్రి తాను ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న మూలంగా ఈ పనిచేసినట్లు చెప్పినట్లు తెలిసింది. అబ్బాయి పుడతాడనే ఉంచుకోవడం జరిగిందని మరోసారి కూడా అమ్మాయి పుట్టడంతో మా కుటుంబానికి ఆమె భారం కాకూడదని ఉద్దేశంతోనే పాపను తెలిసిన బంధువులకి ఇచ్చినట్లు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయమై సదరు అధికా రులు నల్గొండ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్లో ఫిర్యాదు చేశారు. మరోవైపు జిల్లా కేంద్రంలో ఇంత జరుగుతున్నా జిల్లా సంక్షేమ అధికారిని ఘటన స్థలానికి స్వయంగా రాకపోవడం, క్రింది స్థాయి అధికారులను పంపి.. తర్వాత ఏమైనా జరిగితే వారి తప్పులను ఎత్తి చూపు తుందనే ఆరోపణలు ఉన్నాయి.

**కన్నబిడ్డ అమ్మకంపై మంత్రి సీతక్క సీరియస్** : ఘటనపై రిపోర్ట్ ఇవ్వాలని ఆఫీసర్లకు ఆదేశాలు నల్గొండ జిల్లాలో కన్నబిడ్డ అమ్మకం ఘటనపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సీరియస్ అయ్యారు. మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజాతో మాట్లాడి వెంటనే నివేదిక అందించాలని అక్టోబర్ 28న ఆదేశించారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం ఉంటేకఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మంత్రి సూచించారు. పిల్లల అమ్మకాలపై, అక్రమ దత్తతపై ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తున్నా.. ఇలాంటి ఘటనలు జరుగుతుండడంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ, బాలల సంరక్షణ కేంద్రాల ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు. నల్గొండ జిల్లాకు చెందిన దంపతులకు నాలుగో సారి కూడా పాప పుట్టగా కుటుంబానికి భారంగా మారుతుందని ఏపీలోని ఏలూరుకు చెందిన వ్యక్తులకు అమ్మేందుకు యత్నించిన ఘటన అక్టోబర్ 27న వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.

దీంతో ఐసీడీఎస్ సిబ్బంది, చైల్డ్ ప్రొటెక్షన్, సీడబ్ల్యూసీ అధికారులు విచారణ చేపట్టారు. చిన్నారిని స్టేట్ హోమ్ కు తరలించారు. ఆర్థికంగా ఇబ్బందుల కా రణంగానే చిన్నారిని అమ్మేందుకు నిర్ణయించినట్టు తండ్రి చెప్పినట్టు తెలిసింది. దత్తతకు ప్రోత్సహించిన వారిపైనా చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ ఆదేశించింది. పోలీసులు ఎంక్వైరీ ముమ్మరం చేశారు. తల్లిదండ్రులతో పాటు మధ్యవర్తులను కూడా అదుపులోకి తీసుకొని విచారి స్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# భారత్‌తో లోతైన చర్చలు జరిపాం: చైనా



చైనా-భారత్ నడుమ సరిహద్దు సమస్య పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడింది. ఇరు దేశాల సైన్యాలు ఈ మేరకు లోతైన చర్చలే జరిపినట్లు చైనా రక్షణ మంత్రిత్వ శాఖ అక్టోబర్ 29న అధికారికంగా ప్రకటించింది. ఢిల్లీ వర్గాలు ఈ ప్రకటనను ధృవీకరించాల్సి ఉంది.పశ్చిమ సరిహద్దు ప్రాంతాల నిర్వహణపై కీలక చర్చలు జరిగాయని చైనా రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. భవిష్యత్తులో సైనిక దౌత్య మార్గాల ద్వారా చర్చలు కొనసాగించేందుకు ఇరు దేశాలు అంగీకరించినట్లు తెలిపింది. ఈ సమావేశం అక్టోబర్ 25వ తేదీన భారత వైపు ఉన్న ఒక నిర్దిష్ట సమావేశ స్థలంలో జరిగినట్లు తెలుస్తోంది. అయితే..ఇదే తరహాలో జూలైలో కూడా లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (LAC) పరిసర ప్రాంతాల్లో పరిస్థితులపై చర్చలు జరిగాయి. చైనా ఈ చర్చలను కూడా "స్పష్టమైన" విగా పేర్కొంది. ఆ సమయంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ.. సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుతంగా, సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని.. ద్వైపాక్షిక సంబంధాలు క్రమంగా సాధారణ స్థితికి చేరుతున్నాయని తెలిపింది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణలో 20 మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికులు మరణించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి సైనిక మోహరింపుతో నాలుగేళ్ల పాటు ఉద్రిక్త పరిస్థితులే కొనసాగాయి. అయితే.. 2024 అక్టోబర్ కుదిరిన ఒప్పందం తర్వాత ఇండియా-చైనా సంబంధాలు మెరుగవుతున్న సూచనలు కనిపించాయి. ఈలోపు.. భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ మధ్య తియాంజిన్‌లో షాంగై సమ్మిట్ సందర్భంగా చారిత్రక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో, "భారత్-చైనా ప్రత్యర్థులు కాదు, భాగస్వాములు" అని ఇరు దేశాధినేతలు స్పష్టం చేశారు. సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని కాపాడుకోవడం, పరస్పర గౌరవం, సహకారం అందించుకోవడంపై రెండు దేశాలు అంగీకరించాయని ఆ సందర్భంలో మోదీ తెలిపారు. ఈ భేటీ వేదికగా.. వాణిజ్య, పౌరవిమానయాన, పెట్టుబడుల పరంగా పరస్పర సహకారం పెంచేందుకు 12 అంశాలపై అవగాహన ఏర్పడింది.అయితే ఈ ఒప్పందాల తర్వాత సరిహద్దు ఉద్రిక్తతలు చల్లారతాయని భావించినప్పటికీ.. అలాంటిదేం కనిపించేదు. ప్రస్తుతం.. తూర్పు లడాఖ్ LAC వెంబడి ఇరు దేశాలు సుమారు 50,000-60,000 సైనికులను మోహరించాయి. అయితే తాజా చర్చల పురోగతితో ఈ పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# రఫే యుద్ధ విమానంలో రాష్ట్రపతి గగన విహారం

## అంబాలా ఎయిర్ బేస్ నుంచి ముర్ము ప్రయాణం




ఆపరేషన్ సిందూర్ లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్కు చెందిన రఫేల్ ఫైటర్ జెట్ లను కూల్చామని, స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్ను పట్టుకున్నామంటూ ఫేక్ ప్రచారం చేసుకున్న పాకిస్తాన్కు గుణపాఠం చెప్పేలా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రఫేల్ ఫైటర్ జెట్ లో విహరించారు. ఎయిర్ బేస్లో శివాంగి సింగ్తో కలిసి ఆమె ఫొటోలు సైతం దిగారు. భారత సాయుధ బలగాలకు కమాండర్ ఇన్ చీఫ్ అయిన రాష్ట్రపతి ముర్ము అక్టోబర్ 29న హర్యానాలోని అంబాలా ఎయిర్ ఫోర్స్ స్టేషన్ను సందర్శించారు. ఎయిర్ ఫోర్స్ పైలట్ల తోపాటు యాంటీ గ్రావిటీ డ్రెస్ ధరించి రఫేల్ జెట్ లో అరగంట పాటు ప్రయాణించారు. అంబాలా ఎయిర్ బేస్ నుంచి ఉదయం 11.27 గంటలకు రాష్ట్రపతితోపాటు 17వ స్క్వాడ్రన్ కమాండింగ్ ఆఫీసర్ గ్రూప్ కెప్టెన్ అమిత్ గెహానీ రఫేల్ జెట్లో టేకాఫ్ అయ్యారు. గరిష్టంగా గంటకు 700 కిలోమీ టర్ల స్పీడ్ తో, సముద్రమట్టానికి అత్యధికంగా 15 వేల అడుగుల ఎత్తులో రఫేల్ ప్రయాణించింది. దాదాపు 200 కిలోమీటర్ల దూరం ప్రయాణించిన వీరు 30 నిమిషాల తర్వాత తిరిగి ఎయిర్ బేస్లో ల్యాండ్ అయ్యారు. అనంతరం విజిటర్స్ బుక్లో రాష్ట్రపతి సందేశం రాసి, సంతకం చేశారు. “రఫేల్ విహారం మరిచిపోలేని అనుభూతి.

ఈ ఫైటర్ జెట్లో తొలిసారి ప్రయాణించిన నేను రక్షణ రంగంలో మన దేశ సత్తా పట్ల గర్విస్తున్నాను. ఇండియన్ ఎయిర్ ఫోర్స్కు అభినందనలు” అని ఆమె పేర్కొన్నారు. దీంతో వాయుసేనకు చెందిన రెండు వేర్వేరు ఫైటర్ జెట్లో ప్రయాణించిన తొలి ప్రెసిడెంట్గా ముర్ము నిలిచారు. ఇంతకుముందు 2023 ఏప్రిల్లో ఆమె అస్సాంలోని తేజ్ పూర్ నుంచి సుఖోయ్ 30 ఎంకేఐ జెట్ లో విహరించారు. అలాగే రఫేల్ జెట్లో ప్రయాణించిన తొలి ప్రెసిడెంట్గానూ ముర్ము ఘనత సాధించారు. కాగా, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ కూడా ఇదే ఎయిర్ బేస్ నుంచి మరో ఫైటర్ జెట్ లో విహరించారు.

# అమెజాన్‌లో రోబోలు

## ఉద్యోగులను తగ్గించుకునే ప్రణాళికలు... 6లక్షల మంది ఉద్యోగుల స్థానంలో నియామకం !

న్యూఢిల్లీ, : ప్రముఖ దిగ్గజ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్.. తమ ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకునే ప్రయత్నం చేస్తోంది. రోబోల ద్వారా ఆ స్థానాలను భర్తీ చేసుకోవాలని యోచిస్తోంది. 2033 నాటికి 6లక్షల మంది దాకా ఉద్యోగులను తగ్గించుకొని.. రోబోలతో ఆ పనులు చేయించే ఆలోచనలో ఉంది. ఇందుకు సంబంధించి అమెజాన్‌కు చెందిన కీలక సమాచారంతో కూడిన పత్రాలు లీకైనట్లు న్యూయార్క్ టైమ్స్ పత్రిక పేర్కొంది. ఇప్పటికే వేర్‌హౌసలలో భారీగా రోబోలను వినియోగిస్తున్న అమెజాన్.. రానున్న రోజుల్లో వాటిని మరింత విస్తృతం చేయనున్నట్లు తెలిపింది. 75 శాతం పనులను ఆటోమేషన్ చేసేందుకు రోబోటిక్స్ బృందం పనిచేస్తోందని పేర్కొంది.

అయితే దీనిపై అమెజాన్ సూటిగా స్పందించలేదు. లీకైన పత్రాలు పూర్తిగా సంస్థ ప్రణాళికను వెల్లడించేవి కావని అమెజాన్ అధికార ప్రతినిధి కెల్లీ నాంటెల్ అన్నారు. సంస్థలోని ఒక బృందం అభిప్రాయాలనే తెలియజేస్తాయని పేర్కొన్నారు. రానున్న హాలిడే సీజన్‌లో 2.5 లక్షల మంది ఉద్యోగులను నియమించుకునే ప్రణాళికను వెల్లడించినట్లు తెలిపారు.

# మా ఒత్తిడి వల్లే దేశవ్యాప్త కులగణన

- **కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**
- **ఓట్ల కోసం స్టేజి మీద డ్యాన్స్ చేయడానికి మోదీ సిద్ధపడతడు..**
- **బిహార్ లో బీజేపీ రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం నడుపుతోందని ఫైర్**



ప్రతిపక్షాలు పట్టుబట్టడం వల్లే దేశవ్యాప్త కుల గణనకు మోదీ సర్కారు అంగీకరించిందని లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నా రు. మోదీ పాలనలో దేశ సంపద కొంత మంది చేతుల్లోకే వెళ్లిపోతోందని, బిహార్ లాంటి రాష్ట్రాలు పేదరికంలో కూరుకు పోవడానికి ఇదే కారణమన్నా రు. నోట్ల రద్దు వల్ల దేశానికి నష్టం జరిగినా.. దీనిపై మోదీ పెదవి విప్పడంలేదని మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో ఓట్ల చోరీ జరిగిందని, ఇప్పుడు బిహార్ లోనూ అదే జరగబోతోందన్నారు. ఓట్ల చోరీ రాజ్యాంగంపై దాడి లాంటిది అని, రాజ్యాంగాన్ని రక్షించడానికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. మహాఘట్ బంధన్ అభ్యర్థులను గెలిపిస్తే బిహార్ లో సమ్మిళిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని, అన్ని వర్గాల ప్రజలను జాగ్రత్తగా చూసుకుంటామని చెప్పారు.

**ఓట్ల కోసం మోదీ డ్యాన్స్ చేయడానికీ రెడీ..** ఓట్ల కోసం ప్రధాని నరేంద్ర మోదీ ఎంతదాకైనా వె ళ్తారని, స్టేజీ మీద డ్యాన్స్చేయాలని అడిగితే చేసేస్తా రని రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల సమయంలో ఆయన ఏదైనా చేస్తారని ఎద్దేవా చేశారు. బిహారీలకు ఛత్ పూజ పెద్ద పండుగ అని, కానీ.. భక్తులు కలుషితమైన యమునా నదిలోనే పూజలు చేయాల్సి వస్తోందన్నారు. యుమునా నది ఘాట్ వద్ద పూజలు చేయనున్నట్లు ప్రకటించిన మోదీ.. ఆ తర్వాత అది ఆర్టిఫిషియల్ నిర్మించిందని తెలుసుకొని తన స్విమ్మింగ్పూల్లో స్నానం చేసేందుకు వెళ్లిపోయా రని విమర్శించారు. అక్టోబర్ 29న బిహార్ లోని ముజఫ రూర్లో నిర్వహించిన తొలి ప్రచార సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. బిహార్లో నితీశుమార్ను ముందుంచి బీజేపీ రిమోట్ కంట్రోల్ సర్కారును నడుపుతున్నదని అన్నారు. 20 ఏండ్లు పాలించినా రాష్ట్రానికి నితీశ్కుమార్ ఏమీచే యలేదని ఆరోపించారు. "నితీశ్కుమార్ను బీజేపీ వాడుకుంటు న్నది. అత్యంత వెనుకబడిన ప్రజల గొంతును వారు వింటార నుకుంటే అది పొరపాటే. బీజేపీ నేతృత్వంలోని కేంద్రానికి సామాజిక న్యాయంతో పనిలేదు" అని పేర్కొన్నారు.జాబ్లు ఇవ్వలేక రీల్స్కు అడిక్ట్ చేశారు..చౌకైన ఇంటర్నెట్తో పేదలకు సోషల్ మీడియాను కూడా అందుబాటులోకి తెచ్చామని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను రాహుల్ గాంధీ తప్పుబట్టారు. "టెలికాం రంగంలో ఒక వ్యాపార సంస్థ గుత్తాధిపత్యా న్ని అనుమతించానని మోదీ ఎందుకు వెల్లడించలేదు. ప్రజలు రీల్స్, ఇన్స్టాగ్రామ్కు బానిసలు కావాలని ఆయన కోరుకుంటున్నారు. ఎందుకంటే వారికి ఆయన ఉద్యోగాలు ఇవ్వలేదు" అని వ్యాఖ్యానించారు

# స్కాలర్‌షిప్ దుర్వినియోగానికి చెక్

- విద్యాసంస్థలపై విజిలెన్స్ దర్యాప్తునకు సర్కార్ ఆదేశం
- నియమాలు ఉల్లంఘించిన కాలేజీలపై కఠిన చర్యలు
- కాలేజీల్లో సౌకర్యాలు, లోపాలపై ప్రత్యేక దృష్టి
- సోదాల అనంతరం ప్రభుత్వానికి నివేదిక



పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ నిధులను దుర్వి నియోగం చేస్తున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలకు దిగింది. రాష్ట్రంలో స్కాలర్ షిప్ కిందకు వచ్చే అన్ని విద్యా సంస్థలను తనిఖీ చేయాలని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ (వీఅండ్ఈ) శాఖ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు జరపాలని ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్, సైబరా బాద్, రాచకొండ, వరంగల్ కమిషనరేట్లు, సీఐడీ, ఏసీబీ, ఇంటెలిజెన్స్ శాఖలు ఈ దర్యాప్తునకు సహకరించనున్నాయి. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ తెలిపిన ప్రకారం, కొన్ని కాలేజీ లు రియల్ టైమ్ మానిటరింగ్ (RTM) సిస్టమ్ ద్వారా స్కాలర్షిప్ నిధులను తారుమారు చే స్తున్నట్టు ఫిర్యాదులు వచ్చాయని, దీనిపై విచారణ చేసేందుకు ఉన్నత విద్యా, పాఠశాల విద్యా శాఖ విజిలెన్స్ బృందాలకు సహకరించనున్నారు.

**తనిఖీల్లో ప్రధానాంశాలు..** తనిఖీల పరిశీలనలో భాగంగా ప్రధానంగా కొన్ని అంశాలను ప్రస్తావించనున్నారు. కాలేజీలు గుర్తింపు పొందినవేనా?, విద్యార్థులు అర్హత ప్రమాణాలు నెర వేర్చారా?, బోధనా, బోధనేతర సిబ్బంది సరిపోతు న్నారా?, తరగతి గదులు, ల్యాబ్లు, ఫర్నిచర్ వంటి మౌలిక వసతులు ఉన్నాయా?, విద్యార్థుల హాజరు, అకడమిక్ పనితీరు సంతృప్తికరంగా ఉందా అని పరిశీలించనున్నారు. అక్రమాలు బయటపడితే, సంబంధిత సంస్థలపై కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది.

# నవంబరు 1 నుంచి బ్యాంక్‌ల కొత్త రూల్స్ ఇవే




బ్యాంకింగ్ చట్టాల సవరణ చట్టం 2025లో భాగంగా ఈ కొత్త నిబంధనలను ప్రవేశపెట్టారు. దీని ప్రకారం బ్యాంకు డిపాజిట్లకు నామినీలను రెండు విధాలుగా నియమించుకునే అవకాశం కల్పించారు. ఖాతాదారులు తమకు నచ్చిన విధంగా నలుగురు నామినీలకు ఒకేసారి లేదా ఒకరి తర్వాత మరొకరికి ప్రయోజనం అందేలా ఎంచుకోవచ్చు. అయితే, బ్యాంకుల్లోని సేఫ్ కస్టడీ వస్తువులకు, సేఫ్టీ లాకర్లకు మాత్రం ఒకరి తర్వాత మరొకరు అనే పద్ధతిలోనే నామినేషన్ చేసుకునేందుకు వీలుం టుంది. ఈ కొత్త విధానంలో నలుగురు నామినీలను ఎంచుకు న్నప్పుడు, ఎవరికి ఎంత వాటా చెందాలో కూడా ఖాతాదారులే ముందుగా నిర్దేశించవచ్చు. అయితే, మొత్తం వాటాలన్నీ కలిపి 100 శాతానికి సమానంగా ఉండాలి. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులోక్లెయిమ్ సెటిల్‌మెంట్లు చాలా సులభంగా, పారదర్శకంగా పూర్తవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడటం, కస్టమర్లకు సౌకర్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ మార్పులు చేసినట్లు ఆర్థిక శాఖ తెలిపింది. బ్యాంకింగ్ చట్టాల సవరణ చట్టంలోని 10, 11, 12, 13..సెక్షన్లు నవంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. ఈ నిబంధనలను అన్ని బ్యాంకుల్లో ఒకే విధంగా అమలు చేయడానికి అవసరమైన 'బ్యాంకింగ్ కంపెనీల నిబంధనలు-2025'ను,సంబంధిత ఫారాలను త్వరలోనే విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# రాజీనామా చేస్తే రిజర్వేషన్లు రావు

## బీసీ జేఏసీలో మరిన్ని సంఘాలను చేర్చుకుంటాం : ఆర్.కృష్ణయ్య



బీజేపీ ఎంపీలు రాజీనామా ఉప ఎన్నికలు వస్తాయి తప్ప బీసీ రిజర్వే షన్లు రావని బీసీ జేఏసీ చైర్మన్, రాజ్య సభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య స్ప ష్టంచేశారు. అక్టోబర్ 24న బంద్ తో కేంద్రం ఆలోచనలో పడిందని ఇదే తరహాలో మరోసారి బలమైన ఉద్య మాలు చేస్తే బీసీ రిజర్వేషన్లు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తాజాగా ఓ యూట్యూబ్ చానల్తో మాట్లాడిన కృష్ణయ్య.. బీసీ రిజర్వేషన్లు, బీసీ ఉద్యమంపై కీలక వ్యాఖ్యలు చేశారు. రెడ్లలో కూడా పేదలు ఉన్నారని వారి సంక్షే మం కోసం రెడ్లు స్కీమ్లు అడగాలన్నారు. బీసీలకు అధికారం ఆత్మగౌరవం కోసమైతే అగ్రకులాలకు అధికారం వారి ఆస్తులను కాపాడుకో వడానికి అని ఈ రెండింటికి చాలా తేడా ఉందన్నారు. బీసీ జేఏసీలో మరిన్ని సంఘాలను చేర్చుకుంటా మని, బీసీ బంద్ను ఊరూ రుకు తీసు కువెళ్తామన్నారు.

మహా రాష్ట్ర, యూపీ, మధ్యప్రదేశ్, కర్ణాటకలో ఇదే తరహాలో సుప్రీంకోర్టు, హైకోర్టులు ఇదే తరహా కేసును కొట్టి వేస్తే అక్కడ ఉద్యమాలు జరగలేదు. కానీ తెలంగా ణలో తొలిసారి గ్రామా ల్లోనూ స్వ చ్ఛందగా బంద్ జరిగిందని గుర్తు చేశారు. బీసీ నేత జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆర్. కృష్ణయ్య కలయికపై వస్తు న్న ఆరోపణలపై ఆయన స్పందిస్తూ అందరం కలిసి పోరాటం చేస్తున్నామ న్నారు. 42 శాతం రిజర్వేషన్ల సాధన సమితికి, బీసీ జేఏసీకి మధ్య బిన్నాభి ప్రాయాలు ఉన్నాయని రిజర్వేషన్ల సాధన విషయంలో ఎంచు కున్న మార్గాలు వేరని ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో డ్యాముల పరిస్థితేంటి ?

- **15 నెలల్లో వాటి భద్రతపై స్టడీ చేయండి**
- **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఆదేశాలు**
- **ఎక్స్‌పర్ట్స్ ప్యానెల్తో స్టడీ చేయించి రిపోర్టులు ఇవ్వాలని వెల్లడి**



హైదరాబాద్: రాష్ట్రంలోని డ్యాముల పరిస్థితి పై కేంద్ర ప్రభుత్వం ఆరా తీసింది. డ్యామ్ సేఫ్టీ యాక్ట్ 2021కు అనుగుణంగా కాంప్రిహెన్సివ్ డ్యామ్ సేఫ్టీ ఎవాల్యుయేషన్ (సీడీఎస్ఈ) నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ మేరకు ఈ నెల 17నే సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ లేఖ రాశారు. రాష్ట్రంలో 173 స్పెసిఫైడ్ డ్యామ్స్ ఉన్నాయని, వాటన్నింటికీ భద్రతకు సంబం ధించిన స్టడీలు చేయాలని స్పష్టం చేశారు. అందుకు ఓ స్వతంత్ర ఎక్స్పర్ట్స్ ప్యానెల్ను నియమించాలని ఆదే శించారు. “ప్రతి డ్యామ్కు సంబంధిత ఓనర్.. డ్యామ్ సేఫ్టీ యాక్ట్ నిబంధనలకు అనుగుణంగా ఆనకట్టల భద్రతపై స్టడీ చేయాలి. నిబంధనలకు అనుగుణంగా ఎక్స్పర్ట్స్ ప్యానెల్ను నియమించాలి. ఆ ఎక్స్పర్ట్స్ ప్యానెల్తోనే అధ్యయనాలు చేయించాలి. డ్యాముల పటిష్టత, ఆపరేషనల్ పరిస్థితులను విశ్లేషించాలి. డ్యామ్ సేఫ్టీ యాక్ట్ అమల్లోకి వచ్చిన ఐదేండ్లలోపు అన్ని స్పెసిఫైడ్ డ్యాముల భద్రతపై విశ్లేషణ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే తెలంగాణ నుంచి అన్ని డ్యాముల భద్రతపై అధ్యయనం చేసి లోపాలు ఏవైనా ఉంటే తెలియజేయండి” అని లేఖలో పేర్కొన్నారు.

# స్థానికం'లో ప్రతిపక్షాలను తుడిచిపెట్టండి..

- **భూతద్దంతో వెదికినా అవి కనిపించరాదు**
- **మహారాష్ట్ర బీజేపీ శ్రేణులకు అమిత్ షా పిలుపు**



ముంబై: త్వరలో మహారాష్ట్రలోని స్థానిక సంస్థలకు జరగనున్న ఎన్నికల్లో ప్రతిపక్షాన్ని పూర్తిగా తుడిచిపెట్టేయాలని బీజేపీ శ్రేణులకు హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. అందరం కష్టించి పనిచేసి, ప్రతిపక్ష పార్టీల ప్రాతినిథ్యం బూతద్దంతో వెదికినా కనిపిం చని స్థాయికి తగ్గించాలన్నారు. దక్షిణ ముం బైలోని చర్చ్ రైల్వే స్టేషన్ వద్ద బీజేపీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన జరిపిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహారాష్ట్రలో బీజేపీకి సొంతంగానే పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఊతకర్రలపై ఆధారపడే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. 'దేశంలో కుటుంబ రాజకీ యాలకు కాలం చెల్లిందనే విషయాన్ని మనం నిరూపించి చూపాం. పనితీరు, ప్రతిభ ఆధా రంగా చేసే రాజకీయాల వల్లే దేశం ప్రగతిబాటన పయనిస్తుంది. ఇందుకు మన ప్రధాని నరేంద్ర మోదీయే చక్కని ఉదాహరణ' అని అమిత్ షా తెలిపారు. నిరుపేద టీ దుకాణం యజమాని ఇంట్లో పుట్టిన మోదీ.. అంకితభా వం, త్యాగశీలత, కష్టించే తత్వంతోనే భారత ప్రధాని స్థాయికి ఎదిగారన్నారు. మోదీ సార థ్యంలో బీజేపీ సైద్ధాంతిక పరమైన హామీ లు..ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామ మందిర నిర్మాణం, పౌరసత్వ సవరణ చట్టం, ట్రిపుల్ తలాక్ వంటి వాటిని అమ ల్లోకి తెచ్చిందన్నారు.

ఇందులో భాగమైన ఉమ్మడి పౌరస్మృతిని ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ఇప్పుడిక 2047నాటికి వికసిత్ భారత్ అనే కల సాకారానికి నడుం బిగించిందని అమిత్ షా వివరిం చారు. అనంతరం సీఎం ఫడ్నవీస్ మీడియాతో మాట్లాడారు. అమిత్ షా చేసిన ఊతకర్రలనే వ్యాఖ్యలపై ఆయన స్పంది స్తూ.. స్నేహితులను ఊతకర్రలుగా భావిం చడం లేదన్నారు. అమిత్ షా వ్యాఖ్యలకు అర్థం తెలియని వారికే ఇలాంటి సందేహాలు వస్తాయన్నారు.

# బీసీల ఆత్మగౌరవ భవనాలకు రేవంత్ ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదు

## వడ్డెరల అభివృద్ధి బీఆర్ఎస్ బాధ్యత: హరీశ్‌రావు

హైదరాబాద్, : బీసీ కులాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి కేసీఆర్ ప్రభుత్వం విలువైన భూములు కేటాయించి నప్పటికీ, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ఆ నిర్మాణాలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మొదలుపెట్టిన ఈ పనులకు వెంటనే నిధులు విడుదల చేసి పూర్తిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన వడ్డెర సంఘం ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, వడ్డెరలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అందుకే వారు అడగకపోయినా హైదరాబాద్‌లో ఆ సంఘం భవన నిర్మాణానికి ఎకరం భూమి కేటాయించడంతో పాటు నిధులు కూడా ఇచ్చిందని గుర్తుచేశారు.

కాంగ్రెస్ పాలన 'ఇంట్లో ఈగలమోత.. బయట పల్లకిల మోత' అన్నట్లుగా మారిందని, పంపకాల్లో తేడావచ్చి మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకుంటున్నారని విమర్శించారు. వాటాలు పంచుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ విజయయాత్ర జూబ్లీహిల్స్ నుంచే ప్రారంభం కావాలని, కారుకు ఓటేసి మాగంటి సునీతను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# డిజిటల్ అరెస్ట్.. పౌరుల పాలిట పెనుముప్పు

## రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన



న్యూఢిల్లీ: వేగంగా అందు బాటులోకి వస్తున్న సాంకేతికత పోలీసింగ్ రూపురేఖల్నే మార్చివే స్తోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్ నేరాలు పౌరులకు అత్యంత ప్రమాదకరమైనవిగా తయార య్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. అణగా రిన వర్గాల ప్రజలు ఇలాంటి వాటి బారినప డితే పోలీసులను తమకు సాయపడే ఏకైక మార్గంగా భావిస్తారన్నారు. అక్టోబర్ 27న రాష్ట్రపతి భవన్లో తనను కలుసుకున్న ఐపీఎస్ ప్రొబేషనరీ అధికారుల బృందంతో రాష్ట్రపతి మాట్లాడారు. ప్రపంచంలో అత్యం త వేగంగా అభివృద్ధి చెందుతున్న మన దేశ ఆర్థిక వృద్ధి నిలకడగా కొనసాగించడానికి, వేగవంతం చేయడానికి మరింత పెద్ద ఎత్తున ప్రభుత్వ మరియు ప్రైవేట్ పెట్టుబడులు అవ సరమని రాష్ట్రపతి అన్నారు. ఏ రాష్ట్రంలోగానీప్రాంతంలోకి గానీ పెట్టుబడులను ఆకర్షించేందుకు అత్యవసరమైంది మెరుగైన శాంతి భద్రతలేనని తెలిపారు. ఈ విషయం లో ప్రభావవంతమైన పోలీసింగ్ వ్యవస్థ ఆవ సరం ఎంతో ఉంటుందని ముర్ము చెప్పారు. వికసిత్ భారత్ కల సాకారానికి భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే ఐపీఎస్ ప్రొబేషనరీలు కీలకంగా మారనున్నారని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతి కత కారణంగా పోలీసింగ్ వ్యవస్థ రూపురే ఖలే మారిపోయాన్న రాష్ట్రపతి ముర్ము.. పదేళ్ల క్రితం డిజిటల్ అరెస్ట్ అనే మాటను అర్థం చేసుకోవడం అసాధ్యంగా ఉండేదని, ఇప్పుడిది పౌరులపాలిట భయంకరమైన బెడదగా మారిందని చెప్పారు.

ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు భద్రతాధి కారులు కృత్రిమ మేధ వంటి అత్యాధునిక సాంకేతికతను అలవర్చుకోవాల్సి ఉంద న్నారు. అదే సమయంలో పోలీసులంటే భయపెట్టే వ్యవస్థగా కాకుండా సేవాభావం, సున్నితత్వం, సాను భూతితో పనిచేయాలని, ముఖ్యంగా సమాజంలోని అణగారిన వర్గాల భయాందోళనలను దూరం చేసి, అండగా నిలవాలని వారిని కోరారు. ప్రస్తుతం ఐపీ ఎస్ బ్యాచ్ లోని 174 మంది ప్రొబేషనరీల్లో మహిళా అధికారులు అత్యధికంగా 62 మం ది ఉండటంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు.

# భూదాన్ భూముల వ్యవహారంలో ఐఏఎస్, ఐపీఎస్‌లకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్, : భూదాన్ భూముల వ్యవహారంలో ఐఏఎస్, ఐపీఎస్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. అక్టోబర్ 17వ తేదీన సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ శుక్రవారం సస్పెండ్ చేసింది. నాగారం సర్వే నంబర్ 194, 195ల్లోని బ్యూరోక్రాట్స్ భూములను నిషేధిత జాబితాలో ఉంచాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది.

ఈ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో బ్యూరోక్రాట్స్ ఆపిల్ చేశారు. ఈ నేపథ్యంలో ఆధారాలను పరిశీలించిన తర్వాత డివిజన్ బెంచ్ తీర్పు వెల్లడించింది. అవి భూదాన్ భూములు కానప్పుడు నిషేధిత జాబితాలో ఎందుకు ఉండాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఐఏఎస్, ఐపీఎస్‌లకు సర్వే నంబర్ 194,195 లోనివి పట్టా భూములేనని జిల్లా కలెక్టర్ రిపోర్ట్ ఇచ్చారు.

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని సర్వే నంబర్లు 181,182, 194, 195లలో గల భూదాన్ భూములను ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతరులు అక్రమంగా పొందారంటూ ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమాలపై విచారణ జరపాలంటూ బిర్ల మల్లేశ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ వ్యవహారం గత కొద్ది కాలంగా హైకోర్టులో విచారణ జరుగుతోంది.

# విద్యాసంస్థల్లో ఆత్మహత్యల నివారణ.. మార్గదర్శకాల అమలుపై నివేదికివ్వండి రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం




విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యల ఘటనలు, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన అంశాలపై గతంలో తాము జారీ చేసిన మార్గదర్శకాల అమలుపై సవివ వర నివేదికను 8 వారాల్లోగా సమర్పించాలని సుప్రీంకోర్టు కేంద్రంతో పాటు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీ సులు జారీ చేసింది. విద్యాసంస్థల్లో విద్యార్థుల బలవన్మరణాలను నివారించే లక్ష్యంగా జూలై 25వ తేదీన అత్యున్నత న్యాయస్థానం పలు మార్గదర్శకాలను వెలువరించింది. వాటి అమలుపై అక్టోబర్ 27న జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం విచారణ చేపట్టింది. 90 రోజుల్లో అఫిడవిట్ సమర్పించాలని జూలైలో జరిపిన విచారణ సమయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయాన్ని కూడా ధర్మాసనం గుర్తు చేసింది. తదుపరి విచారణను 2026జనవరిలో చేపడతామని పేర్కొంది. గత విచారణ సమయంలో దేశవ్యాప్తంగా విద్యా సంస్థల్లో పెరుగుతున్న విద్యార్థుల ఆత్మ హత్యలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. విద్యార్థులను పట్టి పీడిస్తున్న మాన సిక ఆరోగ్య సంక్షోభం తీవ్రతను గుర్తించి, పరి ష్కరించాల్సిన అవసరముందని పేర్కొంది. విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లలో విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు సంబం ధించి దేశంలో ఏకీకృత, అమలు చేయదగిన చట్టపరమైన, నియంత్రణ విధానమేదీ లేక పోవడం శాసనపరమైన శూన్యతగా ధర్మా సనం అభివర్ణించింది. విశాఖపట్నంలో నేష నల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)కు శిక్షణ పొందుతున్న 17 ఏళ్ల విద్యార్థి తనువు చాలించడం పై సీబీఐతో దర్యాప్తు చేయించాలంటూ దాఖలైన పిటిషన్ ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు జూలై 25వ తేదీన 15 మార్గదర్శ కాలను వెలువరించింది. ప్రభుత్వం తగు విధానాలను అమల్లోకి తెచ్చే వరకు ఇవి అమల్లో ఉంటాయని తెలిపింది.

# కులాంతర వివాహాలే సామాజిక న్యాయానికి మార్గం

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ... అచ్చంపేటలో 111 చెంచు జంటలకు వివాహాలు

నాగర్‌కర్నూల్, : సమాజంలో కులాంతర వివా హాలను ప్రోత్సహించే సంస్కృతి బలపడాలని, దీని ద్వారానే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభిలషించారు. ఆదివాసీలకు అండగా నిలబడాల్సిన బాధ్యత అన్ని వర్గాలపై ఉన్నదని, వారి ఉన్నతి కోసం నిరంతరం శ్రమించాలని ఆయన పిలుపునిచ్చారు. వనవాసీ కల్యాణ్ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో చెంచు తెగకు చెందిన 111 జంటలకు సామూహిక వివాహాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి జిష్ణుదేవ్ వర్మతో పాటు హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, హైకోర్టు జడ్జి మాధవీ లత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. కులాలు, మతాలు లేని సమాజం ఏర్పడాలని ఆకాంక్షించారు. ఇందుకోసం కుటుంబంలోనే మార్పు మొదలు కావాలని సూచించారు. ఆదిమ జాతి చెంచులను అక్కున చేర్చుకుని వారికి అండగా నిలబడాలని ఆయన కోరారు. బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, చెంచుల జీవితాల్లో సమూలమైన మార్పు కోసం కృషి చేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలన్నింటినీ ప్రోత్సహించాలన్నారు. 111 జంటలను ఏకం చేసిన వనవాసీ కల్యాణ్ పరిషత్ సభ్యులను ఆయన అభినందించారు.

# సినీ టికెట్ ధరల పెంపుపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వాఖ్యలు..




కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా టికెట్ ధరలు పెంచితే మాత్రం అందులో కార్మికులకు 20 శాతం వాటా ఉండాలన్నారు. కార్మికులకు ఆరోగ్య బధ్రత చూసుకోవాల్సిన బాధ్యతనిర్మాతలదేనని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. యూసుఫ్ గూడా పోలీస్ గ్రౌండ్స్ లో సీఎం రేవంత్ రెడ్డి సినీ కార్మికులచే అక్టోబర్ 28న అభినందన సభ ఏర్పాటు చేశారు.తెలుగు సిని పరిశ్రమ 24 క్రాఫ్ట్ సంఘాల ఆధ్వర్యంలో సభనిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, వివేక్, పొన్నం, ఎఫ్ డి సి చైర్మన్ దిల్ రాజు, సినీ ప్రముఖులు హాజర య్యారు. దీనిలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' చిన్న సినిమాలను తక్కువ చేసిచూసే ప్రసక్తే లేదు. కార్మిక కుటుంబాలకు ఆరోగ్య భద్రత కల్పిస్తాం. కార్మికులకు రాజీవ్ ఆరోగ్య పథకం అమలు చేస్తాం. కార్మికుల్ని కుటుంబాలుగా చూసుకోవాలని నిర్మాతకు చెప్పా. సినిమా టికెట్లు పెంచితే వచ్చే ఆదాయంతో 20 శాతం కార్మికులకు ఇవ్వాలి. 20 శాతం కార్మికుల వెల్ఫేర్ ఫండ్ కు బదిలీ అవ్వాలి. ఆ రకంగా అయితే టికెట్ ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం.నా శక్తి మేర సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేస్తా. గత పదేళ్లుగా నంది అవార్డులు ఇవ్వలేదు.. ఇప్పుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ పేరుతో ఆ అవార్డులు ఇస్తున్నాం. మహా భారతం లో నాకు నచ్చిన క్యారెక్టర్ కర్ణుడు. ప్రాణం పోతుంది అని తెలిసిన స్నేహితుల వైపు ఉన్నాడు. అందుకే మిత్ర ధర్మాన్ని పాటించడం లో నేను కర్ణుడు లాంటి వాడిని. నిర్ణయం తీసుకున్నాక నేను ఆలోచించను. ఎన్ని అడ్డంకులు వచ్చిన కార్మికుల క్షేమం కోసం మిత్ర ధర్మం పాటిస్తాను. డిసెంబర్ 9 నాడు సినీ కార్మికుల కోసం దిశా నిర్దేశం చేసి ప్రణాళిక ఇస్తాము.కార్మికులు బాగుంటేనే దర్శక నిర్మాతలు బాగుంటారు అని చెప్పిన. కార్మికుల వెల్ఫేర్ కోసం 10 కోట్ల ఫండ్ కేటాయిస్తాము. టికెట్ ధరలు పెంచాలి అంటే అందులో కార్మికులకు వాటా ఇవ్వాలి. టికెట్ ధరలు పెంచితే హీరోలకు నిర్మాతలకు లాభం. మరి కార్మికులకు ఎం ఒరిగింది. కార్మికులకు అదనంగా ఒక్క రూపాయి రావట్లేదు. పెంచిన టికెట్ ధర లో 20 శాతం సినీ కార్మికులకు ఇస్తేనే ప్రభుత్వం జీవో ఇస్తాము. మీ శ్రమతో సంపాదించే ప్రతి దానిలో మీకు వాటా ఉండాలి. ఎంత పెద్ద నిర్మాత అయినా కార్మికులకు వెల్ఫేర్ ఫండ్ జమ చేస్తేనే రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇస్తది. నేను ఈ విధంగా చేయాలనీ ఆదేశలు ఇస్తున్న' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# పొదుపు ఖాతాలపై కన్నేసిన ఐటీ శాఖ.. ఈ లావాదేవీలు చేస్తే జాగ్రత్త !




డబ్బు లావాదేవీలకు ప్రధాన వనరు పొదుపు ఖాతా. ఇక్కడ నగదు లావాదేవీలు ఎలక్ట్రానిక్‌గా జరిగితే అది ఎక్కడి నుండి వచ్చింది? ఎక్కడికి వెళ్లిందో తెలుసుకోవడానికి ఒక మార్గాన్ని కనుగొనవచ్చు. నగదు లావాదేవీలు చేసినప్పుడు, ఆదాయం ఎక్కడి నుండి వచ్చిందో..ఆదాయపు పన్ను శాఖ కేవలం ధనవంతులకు మాత్రమే కాకుండా, సాధారణ ఆదాయం ఉన్నవారికి కూడా నోటీసులు జారీ చేస్తుంది. చాలా అసాధారణమైన లావాదేవీ జరిగితే, అది శాఖ దృష్టికి వస్తుంది. ఉదాహరణకు ఒక వ్యక్తి లావాదేవీ అతను ప్రకటించిన ఆదాయం కంటే ఎక్కువగా ఉంటే ఐటీ శాఖ దానిని గుర్తిస్తుంది. భారీ వ్యత్యాసం ఉన్న సందర్భాల్లో నోటీసు జారీ చేసి వివరణ అడుగుతుంది.డబ్బు లావాదేవీలకు ప్రధాన వనరు పొదుపు ఖాతా. ఇక్కడ నగదు లావాదేవీలు ఎలక్ట్రానిక్‌గా జరిగితే అది ఎక్కడి నుండి వచ్చింది? ఎక్కడికి వెళ్లిందో తెలుసుకోవడానికి ఒక మార్గాన్ని కనుగొనవచ్చు. నగదు లావాదేవీలు చేసినప్పుడు, ఆదాయం ఎక్కడి నుండి వచ్చిందో ఆధారాలు అందించాలి. ఐటీ గమనించగల కొన్ని ముఖ్యమైన పొదుపు ఖాతా లావాదేవీల వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

**సంవత్సరంలో పెద్ద మొత్తంలో నగదు డిపాజిట్లు :** మీరు ఒక సంవత్సరంలో మీ అన్ని పొదుపు ఖాతాలలో రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు జమ చేస్తే బ్యాంకులు దానిని ఆదాయపు పన్ను శాఖ దృష్టికి తీసుకువస్తాయి. ఆ నగదు అంతా ఎక్కడి నుండి వచ్చిందని అడుగుతూ మీకు ఐటీ నోటీసు రావచ్చు. ఆ డబ్బు ఎక్కడి నుండి వచ్చిందో మీరు రుజువు చూపించాల్సి ఉంటుంది.

**క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపులు :** మీ క్రెడిట్ కార్డ్ వినియోగం రూ.10 లక్షలు దాటితే బ్యాంకులు, క్రెడిట్ కార్డ్ కంపెనీలు ఐటీ దృష్టికి తీసుకువస్తాయి. అదేవిధంగా మీరు రూ.1 లక్ష కంటే ఎక్కువ చెల్లింపు నగదు ద్వారా చేస్తే, అది కూడా ఐటీ దృష్టికి వస్తుంది.

**పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు :** చాలా పెద్ద నగదు లావాదేవీలు నిర్వహించడం ఐటీ శాఖపై అనుమానాలను రేకెత్తిస్తుంది. అధిక నగదు ఉపసంహరణలు లేదా అధిక నగదు డిపాజిట్ల విషంలో ఐటీ శాఖ నోటీసులు పంపవచ్చు.

**ఆస్తి లావాదేవీ :** 30 లక్షల కంటే ఎక్కువ విలువైన ఏదైనా స్థిరాస్తిని కొనుగోలు చేసినా లేదా విక్రయించినా, ఆ సమాచారాన్ని సబ్-రిజిస్ట్రేషన్ విభాగం ఐటీ విభాగానికి పంపుతుంది. ఐటీ విభాగం దీనిని ధృవీకరిస్తుంది.

**ఒక నిష్క్రియాత్మక ఖాతా అకస్మాత్తుగా యాక్టివ్ అయితే..** చాలా కాలంగా నిష్క్రియంగా ఉన్న బ్యాంకు ఖాతా యాక్టివ్‌గా మారి, అతి త్వరలో మరిన్ని లావాదేవీలు ప్రారంభించినట్లయితే అది ఐటీతో అనుమానాలను రేకెత్తిస్తుంది. నోటీసు జారీ చేసి వివరణ కోరవచ్చు. అదేవిధంగా అధిక విలువ కలిగిన విదేశీ కరెన్సీ లావాదేవీలు, ఐటీఆర్‌లో ప్రకటించిన సమాచారంలో వ్యత్యాసాలు, బ్యాంకు నివేదించిన వడ్డీ ఆదాయం మొదలైన పరిస్థితులు కూడా ఐటీ శాఖ దృష్టిని ఆకర్షిస్తాయి.

# ఛీ.. ఛీ.. ఇలాంటి కూతురు ఎవరికీ ఉండొద్దు..

## కన్న తల్లిని చంపి.. కడియాల కోసం కాలు కోసి..



డబ్బులు, ఆస్తుల కోసం కొంతమంది మనుషులు ఎంతకైనా తెగిస్తున్నారు.. అయిన వారిని సైతం కడతేర్చడానికి వెనకడుగు వేయడం లేదు.. తల్లి, చెల్లి, అన్న, తమ్ముడు ఇలాంటి బంధాలు ఏమి చూడడం లేదు.. ఆస్థిని, డబ్బును దక్కించుకోవడం కోసం సొంత కుటుంబ సభ్యుల ప్రాణాలను అవలీలగా తీసేస్తున్నారు.. కానీ చేసిన తప్పును చాలా రోజులు దాచలేరు..డబ్బులు, ఆస్తుల కోసం కొంతమంది మనుషులు ఎంతకైనా తెగిస్తున్నారు.. అయిన వారిని సైతం కడతేర్చడానికి వెనకడుగు వేయడం లేదు.. తల్లి, చెల్లి, అన్న, తమ్ముడు ఇలాంటి బంధాలు ఏమి చూడడం లేదు.. ఆస్థిని, డబ్బును దక్కించుకోవడం కోసం సొంత కుటుంబ సభ్యుల ప్రాణాలను అవలీలగా తీసేస్తున్నారు.. కానీ చేసిన తప్పును చాలా రోజులు దాచలేరు కదా.. అందుకే చివరికి పోలీసులకు చిక్కి ఊచలు లెక్కిస్తున్నారు.. ఇలాగే 20 గుంటల భూమి కోసం కోసం నవమాసాలు మోసి కని పెంచిన కన్న తల్లిని చంపేసింది ఓ కూతురు.. అసలు కూతురు అనే పదానికే ఇమే అర్హురాలు కాదు.. వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మినాజీపేటలో జరిగిన ఈ దారుణ ఘటనలో మంకని బాలమణి (55) అనే మహిళ.. తన కూతురి చేతిలో హత్యకు గురైంది.. తల్లిని హత్య చేసి, తల్లి కాలును కత్తితో కోసి.. కాలికి ఉన్న వెండి కడియాలు కాజేసింది.మినాజీపేటకు చెందిన మంకని బాలమణి (55), చిన్న బాల నర్సయ్య దంపతులకు లావణ్య, నవనీత అనే ఇద్దరు కుమార్తెలు.. పెద్ద కూతురు లావణ్యకు ములుగు మండలం తునికి బొల్లారం గ్రామానికి చెందిన బిక్షపతితో ఎనిమిదేళ్ల క్రితం వివాహం కాగా.. చిన్న కూతురు నవనీతకు మినాజీపేటకే చెందిన మధుతో పెళ్లయింది. మధుకు రక్తసంబంధీకులు ఎవ్వరూ లేకపోవడంతో నవనీత దంపతులు, తల్లి బాలామణితో కలిసే ఉంటున్నారు. బాలమణి తమకున్న రెండెకరాల వ్యవసాయ భూమిలో కొంత భూమిని గతంలో పెద్ద కూతురు అయిన లావణ్య పేరుమీద రాసింది.. తునికి బొల్లారం సమీపంలోని భూమిని అమ్మి వచ్చిన డబ్బును చిన్నకూతురు నవనీతకు ఇచ్చింది. మరో 20 గుంటల భూమిని లావణ్యకి ఇవ్వాలని, అది పోగా మిగిలిన భూమిని నవనీతకు ఇవ్వాలని అనుకుంది.. ఇదే విషయాన్ని నవనీతకు చెప్పింది తల్లి.. కానీ, అక్కకు భూమి ఇవ్వడం ఇష్టంలేని నవనీత తల్లితో గొడవపడింది. మరోపక్క బాలమణి కొద్ది నెలల క్రితం తూప్రాన్ మండలం యావపురంలో ఉంటున్న తన అక్క కొడుకు రాయని గౌరయ్యకు రూ. 3లక్షలు అప్పుగా ఇచ్చింది. ఆ విషయంలో బాలమణి, గౌరయ్యకు గొడవలు ఉన్నాయి.. ఇలా అయితే తనకు భూమి రాదు అని తల్లిని చంపేందుకు పథకం వేసింది చిన్న కూతురు.. తల్లి బతికుంటే మిగత 20 గుంటల భూమి అక్కకు వెళ్లిపోతుందని భావించింది చిన్న కూతురు నవనీత..ఎలాగైనా తల్లి అడ్డు తొలగించుకునేందుకు నిర్ణయించుకుంది.తల్లిని హత్య చేసేందుకు భర్తతో పాటు, తన తల్లి దగ్గర 3 లక్షలు అప్పుగా తీసుకున్న గౌరయ్యతో చేయికలిపింది..తమకు సహకరిస్తే రూ.3 లక్షలు తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పి గౌరయ్యను ఒప్పించింది. ఇక, అక్టోబరు 10వతేదీ రాత్రి తండ్రి బాలనర్సయ్య ఇంటి బయట నిద్రిస్తుండగా..నవనీత, ఆమె భర్త మధు, గౌరయ్య ఇంట్లోకి ప్రవేశించారు. నిద్రలో ఉన్న బాలమణి కదలకుండా కాళ్లు, చేతులు పట్టుకొని ముక్కు, నోరు మూసి, గొంతు నులిమి చంపేశారు. అనంతరం బాలమణి మృతదేహాన్ని ప్లాస్టిక్ కవర్లో చుట్టి గౌరయ్య తెచ్చిన ఆటోలో ఎక్కించి అయ్యప్ప చెరువు వద్దకు తీసుకెళ్లారు. అక్కడ తొలుత బాలమణి కాళ్లకు ఉన్న వెండి కడియాలు తీసుకున్నారు. ఇక ఎడమ కాలికి ఉన్న కడియం రాకపోవడంతో కత్తితో ఆ కాలును రెండుగా కోసి మరీ కడియాన్ని తీసుకున్నారు..ఆతర్వాత మృతదేహాన్ని చెరువులో పారేశారు.అనంతరం.. తల్లి కనిపించడం లేదంటూ పోలీస్ స్టేషన్ లో నవనీత ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కాగా అక్టోబర్ 19 శనివారం నాడు చెరువులో కుళ్లిపోయిన స్థితిలో ఓ మృతదేహం లభించగా.. అది బాలమణి మృతదేహమేనని, ఆమె హత్యకు గురైందని పోలీసులు గుర్తించారు. నవనీత, లావణ్యను పోలీసులు విచారించగా..నవనీత చేసిన ఘోరాన్ని బయటపెట్టింది. దీంతో నవనీత, ఆమే భర్త మధు, వారికి సహకరించిన గౌరయ్యను పోలీసులు అరెస్టు చేశారు.

# భారత్‌లో బయటపడ్డ మరో బంగారు గని.. కుప్పలు తెప్పలుగా కనిపించిన నిల్వలు.. ఎక్కడో తెలుసా ?



దేశంలో మరో కొత్త బంగారు గని బయటపడింది. రాజస్థాన్‌లోని బాన్స్‌వాడ జిల్లాలో 3వ బంగారు గనిని గుర్తించారు భూగర్భ శాస్త్రవేత్తలు ఈ గనిలో 3 చ.కి.మీ విస్తీర్ణంలో బంగారు ఖనిజ నిల్వలు ఉన్నాయని చెబుతున్నారు. తాజాగా కనుగొనబడిన ఈ గనితో దేశంలో బంగారం ఉత్పత్తిలో రాజస్థాన్ వాటా మరో 25 శాతంకు పెరగనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.భారత్‌లోని బంగారు గనులు అనే ప్రస్థావన వస్తే ప్రతి ఒక్కరికి గుర్తొచ్చే మొదటి పేరు కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్. కానీ ఇప్పుడు ఈ పేరు వెనక్కి దొబ్బి మరో రాష్ట్రం పేరు తెరపైకి వస్తోంది. అవును, మన దేశంలోని ఒక రాష్ట్రంలో భారీగా బంగారు గనులు, నిల్వలు బయటపడుతున్నాయి. ఆ రాష్ట్రంలో ఇప్పటికే రెండు గనులు ఉండగా తాజాగా మరో బంగారు గని బయటపడింది. అదే రాజస్థాన్‌లోని బాన్స్‌వాడ జిల్లాలో ఇటీవల బయటపడిన 3వ బంగారు గని. బాన్స్‌వాడ జిల్లాలోని ఘటోల్ – కంకారియా గ్రామంలో 3వ బంగారు గని గుర్తించారు భూగర్భ శాస్త్రవేత్తలు.బాన్స్‌వాడ జిల్లాలోని ఘటోల్ – కంకారియా గ్రామంలో బయటపడిన ఈ గనిలో 3 చ.కి.మీ విస్తీర్ణంలో బంగారు ఖనిజ నిల్వలు ఉన్నాయని భూగర్భ శాస్త్రవేత్తలు గుర్తించారు. మైనింగ్ లైసెన్స్ జారీ అయిన వెంటనే ఖనిజం వెలికితీత ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేపటనున్నారు. భూవిజ్ఞాన శాస్త్రవేత్తల ప్రాథమిక అంచనాల ప్రకారం, 940.26 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న మొత్తం ప్రాంతంలో 113.52 మిలియన్ టన్నులు బంగారు ఖనిజం ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఈ ఖనిజంను ప్రాసెస్ చేస్తే మొత్తం 222.39 టన్నుల బంగారు లోహం లభించవచ్చుని.. కంకారియా–గారా ప్రాంతంలో 205 హెక్టార్లలో 1.24 మిలియన్ టన్నుల బంగారు ఖనిజం ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.ఈ గనిలో బంగారంతో పాటు, అనేక ఇతర సహ–ఖనిజాలు కూడా వెలికితీసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తాజాగా కనుగొనబడిన ఈ గనితో దేశంలో బంగారం ఉత్పత్తిలో రాజస్థాన్ వాటా మరో 25 శాతంకు పెరగనుందని నిపుణులు చెబుతున్నారు.

# పంచాయతీ సెక్రటరీ అరెస్టు

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఓగులాపూర్ గ్రామపంచాయతీ చెందిన మాజీ పంచాయతీ కార్యదర్శి అయినా. సయ్యద్ ముక్తార్ అహ్మద్ ప్రస్తుతం వీర్నపల్లి మండలం నకు బదిలీ అయినాడు. గతంలో ఓబులాపూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీగా విధులు నిర్వహించిన సమయంలో 2025 సంవత్సరంలో జనవరి నుండి మే నెల వరకు వరకు ఓగులాపూర్ గ్రామపంచాయతీ నందు విధులు నిర్వహిస్తున్న ఐదుగురు మల్టీపర్పస్ వర్కర్లకు జీతాలు ఇవ్వలేదని గతంలో కలెక్టర్ కి మల్టీపర్పస్ వర్కర్లు విజ్ఞప్తి చేసుకోవడం జరిగింది. అయితే ఆ విషయంపై పంచాయతీరాజ్ అధికారులు చేసిన విచారణలో సదరు పంచాయతీ సెక్రెటరీ మల్టీపర్పస్ వర్కర్లకు జీతాలు ఇవ్వకుండా ఆ డబ్బులు మొత్తం 1,42,000/- లను తానే ఐదు చెక్కుల ద్వారా డ్రా చేసుకొని తన వ్యక్తిగత అవసరాల కోసం వాడుకోవడం జరిగింది అని విచారణలో తెలిసింది. ఈవిషయం గురించి మండల పంచాయతీ అధికారి అయినా మాణిక్యరావు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేయడం జరిగింది. తగిన సాక్షాధారాలు సేకరించిన తర్వాత అక్టోబర్ 24న పంచాయతీ సెక్రెటరీ అయిన ముక్తార్ అహమ్మద్ ను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# మైనర్ల ఆస్తిపై వారికే పూర్తి హక్కు

## తల్లిదండ్రులు లేదా సంరక్షకులు జరిపే విక్రయాలు చెల్లవు సుప్రీంకోర్టు కీలక తీర్పు




తమ పేరిట ఉన్న ఆస్తులను తల్లిదండ్రులు లేదా సంరక్షకులు అమ్మినా లేదా బదిలీ చేసి నా మైనర్లు తమకు 18 ఏండ్లు నిండిన తర్వాత ఎటువంటి దావా లేకుండానే కోర్టులో సవాలు చేయవచ్చని సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. తమకు తెలియ కుండా జరిగిన ఆస్తి లావాదేవీల విష యంలో వయోజనులుగా మారిన మైనర్లు స్పష్టమైన చర్యలు తీసుకోవ చ్చని, వాటిని రద్దు చేయవచ్చని, లేదా తిరిగి విక్రయించవచ్చు లేదా బదిలీ చేయవచ్చని పేర్కొంది. ఈ మేరకు కర్ణా టకకు చెందిన కేఎస్ శివప్ప వర్సెస్ కే నీలమ్మ కేసులో జస్టిస్ మిత్తల్ తీర్పును వెలువరించారు. కర్ణాటకలోని శామ నూరు గ్రామంలో రుద్రప్ప అనే వ్యక్తి తన ముగ్గురు మైనర్ కుమారుల పేరిట ఆస్తి కొనుగోలు చేశారు. కోర్టు అనుమతి లేకుండానే రుద్రప్ప తన మైనర్ కుమా రుల పేరిట ఉన్న సదరు ప్లాట్లను ఇతరు లకు విక్రయించారు. యుక్తవయస్సుకు వచ్చిన రుద్రప్ప కుమారులు ఆ ప్లాట్లను శివప్పకు విక్రయించారు. అయితే అంత కుముందు తండ్రి వద్ద ఆ ప్లాట్లను కొను గోలు చేసిన వారు అవి తమవేనని పేర్కొనడంతో వివాదం మొదలైంది. తండ్రి జరిపిన విక్రయాలను రద్దు చేయ డానికి కుమారులు తొలుత దావా వేయాలని కింది కోర్టులు తీర్పు చెప్పాయి. ఈ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు స్పష్టతనిచ్చింది. ఈ కేసులో కుమారులు దావా వేయాల్సిన అవ సరం లేదని స్పష్టంచేసింది. మైనర్లు మేజర్లుగా మారిన తరువాత తమ సంర క్షకులు జరిపిన అమ్మకాన్ని తిరస్కరించ వచ్చని, తిరిగి తామే ఆ ఆస్తిని అమ్ముకో వచ్చు లేదా బదిలీ చేయవచ్చని తేల్చి చెప్పింది. తమ పేరిట ఉన్న ఆస్తులను తమ సంరక్షకులు లేదా తల్లిదండ్రులు జరిపే లావాదేవీల విషయం మైనర్లకు తెలియకపోవచ్చని పేర్కొంది. అందు వల్ల వారు దావా వేయాల్సిన అవసరం లేదని తెలిపింది.

# రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు

హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్రంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని ... ప్రమాదాలు జరుగకుండా రవాణా శాఖ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. రవాణా శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకి మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు జరిగిన చేవెళ్ల ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్నెస్ ఉన్నప్పటికీ ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడంతో ప్రమాదం జరిగిందని తెలిపారు. చేవెళ్ల ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నామని.. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మంత్రి పొన్నం ప్రభాకర్.

చేవెళ్ల ఘటనలో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని చెప్పుకొచ్చారు. వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవుతున్నాయో అధికారులు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. వాహనాల స్పీడ్ లాక్ బ్రేక్ చేస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలని ఆదేశించారు. ఈ విషయంలో రవాణా శాఖ అధికారులు ఎన్ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా ఉండాలని ఆజ్ఞాపించారు. చేవెళ్ల, తదితర ఘటనలు జరిగినప్పుడు అధికారులు తనిఖీలు చేయడమే కాదని నిరంతరం యాక్షన్ ప్లాన్ ఉండేలా కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. రవాణా శాఖపై ఉన్న గౌరవాన్ని ప్రజల్లో, ప్రభుత్వంలో పెంపొందించేలా ఉద్యోగులు పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. అధికారులు అందరూ జాగ్రత్తగా పని చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు మంత్రి పొన్నం ప్రభాకర్.

# ఆసిఫాబాద్ ఇన్చార్జి డీసీవో రూ.2 లక్షలు లంచం తీసుకోగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఎసిబి



**మంచిర్యాల జిల్లా :** కో–ఆపరేటివ్ ఆఫీసర్ లంచం డబ్బులు తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఆదిలాబాన్ఏసీబీ డీఎస్పీ మీడియాకు తెలిపిన వివరాల మేరకు..మంచిర్యాల జిల్లా కో–ఆపరేటివ్ ఆఫీసర్ రాథోడ్ బిక్కు కుమ్రం భీమ్ఎసిఫాబాద్ జిల్లా ఇన్చార్జి డీసీవోగా కూడా వ్యవహరిస్తున్నారు. ఆసిఫాబాద్ జిల్లాలోని బెజ్జూర్ పీఏసీఎస్ సెక్రటరీ జక్కుల వెంకటేశంగౌడ్ సొసైటీ నిధుల అక్రమాలపై 2020లో సస్పెండ్ కాగా.. పోస్టింగ్ ఇవ్వలేదు. 2024లో బెజ్జూర్పఏసీఎస్లో అక్రమాలు జరిగినట్టు తేలడంతో అదే ఏడాది నవంబర్లో ఇన్చార్జి సెక్రటరీ సంజీవ్తో పాటు వెంకటేశం గౌడ్ కూడా సస్పెండ్ అయ్యారు. కాగా ఆయనకు రావాల్సిన సగం జీతం ఆపడమే కాకుండా జీవో.44ను అమలు చేయలేదు. డబ్బుల చెల్లింపుతో పాటు సస్పెన్షన్ఎత్తివేతకు ఇన్ చార్జి డీసీవో రాథోడ్బక్కును వెంకటేశంగౌడ్ సంప్రదించారు. రూ.10 లక్షలు డిమాండ్ చేయగా రూ.5లక్షలకు ఒప్పుకున్నాడు. తొలి విడతలో రూ.2లక్షలు ఇచ్చేందుకు అంగీకరించాడు. అనంతరం బాధితుడు ఏసీబీకి కంప్లయింట్ చేశాడు. మంచిర్యాలలోని ఇక్బాల్ అహ్మద్ నగర్ లో రాథోడ్ బిక్కు ఇంట్లో వెంకటేశం గౌడ్ అక్టోబర్ 25న లంచం డబ్బులు రూ. 2లక్షలు అందజేశాడు. ఆదిలాబాద్సబీ డీఎస్పీ మధు సిబ్బందితో దాడి చేసి రెడ్యాండెడ్ గా పట్టుకున్నారు.

నిందితుడిని అదుపులోకి తీసుకుని అనంతరం కలెక్టరేట్లోని ఆఫీసుకు తీసుకెళ్లి విచారించారు. ఆయనను కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని ఏసీపీ తెలిపారు. మరోవైపు ఇచ్చోడలోని బిక్కు ఇంట్లో ఏసీబీ రైడ్స్ చేశారు. రాథోడ్ బిక్కు గతంలో ఆసిఫాబాద్ ఇన్చార్జి డీసీవోగా పనిచేస్తూ ప్రమోషన్పై మంచిర్యాల డీసీవోగా గత సెప్టెంబర్ లో బాధ్యతలు చేపట్టారు. గతంలో సస్పెండైన మరో సెక్రటరీ నుంచి కూడా రూ.9 లక్షలు తీసుకుని జాబ్ ఎక్కేందుకు ఆర్డర్ ఇచ్చినట్టు ఆయనపై ఆరోపణలు వచ్చాయి.

# వాళ్లు టెర్రరిస్టులు, మానవ బాంబులు కాక ఇంకేమవుతారు ?: సజ్జనార్

: కర్నూలు బస్సు ప్రమాదంపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాగి వాహనాలు నడిపేవారు ఉగ్రవాదులని.. వారి చర్యలు వలన జరిగే రోడ్డు ప్రమాదాలు ఉగ్రవాద చర్యలకు తక్కువ కాదని స్పష్టం చేశారు. ఈ మేర కు ఎక్స్ వేదికగా స్పందించారు. కర్నూలు బస్సు ప్రమాదం 20 మంది అమాయకుల ప్రాణాలను బలిగొందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో ఉన్న బైకర్ నిర్లక్ష్యంగా, బాధ్యతా రహితంగా ప్రవర్తించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ఇది రోడ్డు ప్రమాదం కాదని.. నిర్లక్ష్యపు నేరపూరిత చర్య అని పేర్కొన్నారు.

ఈ ఘోర బస్సు ప్రమాదం కొన్ని సెకన్లలోనే మొత్తం కుటుంబాలను నాశనం చేసిందని తెలిపారు. మద్యం మత్తులో డ్రైవ్ చేసేవాళ్లు మానవ బాంబులు అని ఘాటుగా స్పందించారు. బైకర్ బి. శివ శంకర్ మద్యం మత్తులో ఉండి ప్రమాదానికి కారణం అయ్యాడని చెప్పారు. ఒక్కరి నిర్లక్ష్యం.. 20 మందిని ప్రాణాలను బలితీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో వాహనాలతో రోడ్డుపైకి వచ్చి అమాయకుల ప్రాణాలను పొట్టనబెట్టుకునే వాళ్లు టెర్రరిస్టులు, మానవ బాంబులు కాక ఇంకేమవుతారు.. చెప్పండి!! అంటూ ఫైర్ అయ్యారు. వాళ్ళు చేసిన ఈ తప్పిదం వల్ల ఎన్నో కుటుంబాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నాయని పేర్కొన్నారు.

# డీసీపీ చైతన్యపై దాడి చేసింది మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ఉమర్: సీపీ సజ్జనార్




హైదరాబాద్: హైదరాబాద్ సిటీలో కలకలం రేపిన చాదర్ ఘాట్ కాల్పుల ఘటనపై సీపీ సజ్జనార్ క్లారిటీ ఇచ్చారు. అక్టోబర్ 25 న రాత్రి చాదర్ ఘాట్లో ఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం సీపీ మీడియాతో మాట్లాడారు. సెల్ ఫోన్ చోరీకి యత్నించిన దొంగలను పోలీసులు పట్టుకో బోయారని.. ఈ క్రమంలో దొంగలు పోలీసులపై తిరగబడ్డారని తెలిపారు.దొంగ కత్తితో పొడవడంతో డీసీపీ చైతన్య గన్ మెన్కు గాయాలు అయ్యానని.. దీంతో పరిస్థితి చేయిదాటకుండా డీసీపీ చైతన్య వెంటనే అప్రమత్తమై తుపాకీతో రెండు రౌండ్ల కాల్పులు జరిపాడని వివరించారు. ఇద్దరు దొంగల్లో ఒకరు పారిపోగా.. మరో దొంగ కాల్పుల్లో గాయపడ్డాడని తెలిపారు. గాయపడిన దొంగను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించామని.. డీసీపీ చైతన్య సేఫ్గా ఉన్నారని వెల్లడించారు.

పట్టుబడిన దొంగను కాలాపత్తర్కు చెందిన రౌడీషీటర్ ఉమర్గా గుర్తించామని ఆయన తెలిపారు. ఉమర్ పై గతంలో కూడా చాలా కేసులు ఉన్నాయని.. హైదరాబాద్ పోలీసుల మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ లిస్టులో ఉమర్ ఉన్నాడన్నారు. పరారీలో ఉన్న మరో నేరస్తుడి కోసం గాలిస్తున్నామని చెప్పారు.కాగా, హైదరాబాద్ చాదర్ ఘట్లోని విక్టోరియా గ్రౌండ్లో కాల్పులు కలకలం సృష్టించాయి. తనపై కత్తితో దాడికి యత్నించిన సెల్ ఫోన్ దొంగలపై సౌత్ ఈస్ట్ డీసీపీ చైతన్య కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఒకరికి గాయాలవ్వగా నాంపల్లి ఆస్పత్రికి తరలించారు.

**అసలేం జరిగిందంటే..?** సెల్ ఫోన్ స్నాచింగ్ చేస్తున్న దొంగలను పట్టుకోవడానికి ప్రయత్నించారు డీసీపీ చైతన్య. ఈ క్రమంలో డీసీపీ చైతన్య మీద కత్తితో దాడికి యత్నంచారు దొంగలు. దీంతో స్వయంగా డీసీపీ చైతన్య దొంగలపై కాల్పులు జరిపారు. ఇద్దరి మధ్య జరిగిన తోపులాటలో డీసీపీ చైతన్య గన్ మెన్ కింద పడిపోయారు. దీంతో గన్ మెన్ వెపన్ తీసుకొని దొంగపై రెండు రౌండ్ల కాల్పులు జరిపారు డీసీపీ.ఈ ఘటనలో ఇద్దరు దొంగల్లో ఒకరికి గాయాలవ్వగా వెంటనే.. నాంపల్లి ఆస్పత్రికి తరలించారు. దొంగకు ఛాతికి, మెడకు గాయాలైనట్టు తెలుస్తోంది. డీసీపీ చైతన్య గన్ మెన్ కాలికి స్వల్పంగా గాయాలయ్యాయి. డీసీపీతో పాటు మిగతా పోలీస్ సిబ్బంది క్షేమంగా ఉన్నారు. దొంగ పాత నేరస్థుడేనని..అతనిపై కేసులున్నట్లు పోలీసులు తెలిపారు.

# నిజామాబాద్ లో నా ఓటమి వెనుక కుట్ర ఉందో లేదో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆలోచించాలి: కవిత

- **బీఆర్ఎస్ కు దూరమయ్యాక కవిత కొత్త ప్రయాణం**
- **నిజామాబాద్ లో 'జాగృతి జనం బాట' కార్యక్రమం**
- **ప్రారంభం కుట్ర చేసి తనను పార్టీ నుంచి బయటకు పంపారని ఆరోపణ**
- **నా దారి నేను వెతుక్కుంటున్నానంటూ భావోద్వేగ వ్యాఖ్యలు**
- **అమరవీరుల  కుటుంబాలకు ఇంకా న్యాయం జరగలేదని వ్యాఖ్య**



అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతానని స్పష్టీకరణ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు.. బీఆర్ఎస్ పార్టీకి దూరమైన తర్వాత ప్రజల్లోకి వచ్చిన ఆమె, నేడు నిజామాబాద్ కేంద్రంగా 'జాగృతి జనం బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ, తనన కుట్రపూరితంగా పార్టీ నుంచి బయటకు పంపారని, ఇప్పుడు తన దారి తాను వెతుక్కుంటున్నానని సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ 25న నిజామాబాద్లో జరిగిన కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. "గత 20 ఏళ్లుగా కేసీఆర్ నాయకత్వంలో, బీఆర్ఎస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేశాను. 27 వీళ్ల వయసులోనే తెలంగాణ ఉద్యమంలోకి అడుగుపెట్టాను. ఎన్నో అవమానాలు ఎదురైనా ఓవిడతో భరించాడు," అని గుర్తుచేసుకున్నారు. నిజామాబాద్ లో తన ఓటమి వెనుక పెద్ద కుట్ర జరిగిందని ఆరోపించిన కవిత, "విం జరిగిందో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆలోచించాలి. జరిగిన కుట్ర గురించి పిల్లల్ని అడిగినా చెబుతారు" అని వ్యాఖ్యానించారు. ఆతపై తన ప్రయాణం ప్రజలతోనే ఇది స్పష్టం చేసిన కవిత, తన భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. "తెలంగాణ వచ్చి పదేళ్లు గడిచినా అమరవీరుల కుటుంబాలకు సరైన గౌరవం, న్యాయం దక్కులేదు. వారి కోసం పోరాడాల్సిన అవసరం ఉంది. ఈ 'అసం నాట'లో భాగంగా మేధావులు, విద్యార్థులు, రైతులు సహా నమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడతాను. అందరి భాగస్వామ్యంతో ఆత్మగౌరవంతో కూడిన కూడిన అభివృద్ధి సాధించడమే నాల లక్ష్యం" అని తెలిపారు. జాగృతి సంస్థ ద్వారా విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత వంటి రంగాల్లో సేవలు కొనసాగిస్తానని ఆమె ప్రకటించారు.

ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రజలకు కవిత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ జిల్లా నా మెట్టినిల్లు, ఎంపీగా, ఎమ్మెప్పగా నాకు పట్టం కట్టి నా రాజకీయ జీవితానికి శ్రీకారం చుట్టిన గడ్డ ఇది. అందుకే ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడానికి ఇక్కడి నుంచే జాగృతి జనం బాట'ను ప్రారంభించడం సముచితంగా భావించాను. నాకు ఘన స్వాగతం పలికిన జిల్లా ప్రజలకు, యువతకు నిండు హృదయంతో ధన్యవాదాలు" అని ఆమె పేర్కొన్నారు. కవిత తాజా వ్యాఖ్యలు, కొత్త కార్యక్రమం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# బీసీ రిజర్వేషన్ల సాధనకు సమర శంఖానాదం - బీసీ ల మహాధర్నా సక్సెస్

### బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు టి.చిరంజీవులు




తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే వరకు ఉద్యమం కొనసాగిస్తామని ప్రముఖ బిసి ఉద్యమ నేతలు అక్టోబర్ 24 నాడు ప్రకటించారు. బీసీల 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని వారు అన్నారు. శుక్రవారం నాడు 42 శాతం బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య మాజీ ఐఎఎస్ అధికారి టి చిరంజీవులు, బీసిపిఎఫ్ అధ్యక్షులు బాలగోని బాలరాజు గౌడ్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విషారదన్ మహారాజ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ మహా ధర్నా నిర్వహించారు సభకు మాజీ ఐఎఎస్ చిరంజీవులు అధ్యక్షత వహించగా తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎంపీలు వి హనుమంతరావు బుర్ర నర్సయ్య, మధుయాష్కి గౌడ్, మాజీమంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే ఈరపత్రి అనిల్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బిపి మండల్ మనవడు సూరజ్ మండల్ మరో జాతీయ నేత హరిచంద్ర మండల్ మాజీ ఐపీఎస్ అధికారి పూర్ణచందర్రావు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ రాజకీయాలలో బడుగులు ప్రవేశించకుండా ప్రజలకు రాజకీయాలను అత్యంత ఖరీదైన ప్రక్రియలుగా మార్చేసారని ఆవేదన వ్యక్తం చేశారు అగ్రకులాలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని సంపాదన కేంద్రకృతం చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలకు రిజర్వేషన్లు కల్పించడంలో చిత్తశు ద్ధితోటి వ్యవహరించడం లేదని జస్టిస్ ఈశ్వరయ్య ఆరోపించారు మాజీ ఎంపీ వి హనుమంతరావు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు సాధించేందుకు రాహుల్ గాంధీ చొరవ తీసుకోవాలని బడ్జెట్లో బీసీల వాటా ఇచ్చేందుకు ముఖ్యమంత్రిని కోరుతాన వీహెచ్ హామీ ఇచ్చారు మాజీ ఎంపీ బుర్ర నరసయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము కామారెడ్డి డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు .సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు శత్రువులు ఎవరో స్పష్టంగా తెలుసుకొని శత్రువుల పై యుద్ధం చేయాలని, బీసీలు చేసే ప్రతి పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణంగా అండగా నిలుస్తుందని అని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సాధించాలని ఆయన సూచించారు మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరపత్రి అనిల్ మాట్లాడుతూ వ్యతిరేకంగా కోర్ట్ లు బీసీలకు

తీర్పులు వ్యతిరేకంగా ఇవ్వడం బాధాకరమని అన్నారు. మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పార్టీ 9వ షెడ్యూల్ విషయంలో మొదటి నుంచి కట్టుబడి ఉందని ప్రకటించారు. జాతీయ బిసి నేత హరిచంద్ర మండల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులు బీసీలకు దక్కడం లేదని దానికి అగ్రకులాల పాలననే ముఖ్య కారణం అని అన్నారు.పోరాటాలు చేసి బీసీలు తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.సూరజ్ మండల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని సూచించారు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ తెలంగాణాలో పోరాటాలు సర్వ సాధారణమని బీసీలు పోరాటాలు చేసి బీసీ సమాజాన్ని మేలుకొలిపి రిజర్వేషన్లు సాధించాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ బీసీల పోరాటానికి పూర్తిగా మద్దతు ఇస్తుందని ప్రకటించారు సిపిఐ పార్టీ ప్రత్యక్షంగా పాల్గొంటుందని చెప్పారు డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంటులో బీసీల కోసం కొట్లాడం లేదని విమర్శించారు జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు తమిళనాడులో పెరియార్ ఆదర్శంగా తెలంగాణలో ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీలు సమన్వయంతో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ మధుయాష్కీ కి మాట్లాడుతూ. ఒక నెత్తురు చుక్క రాలకుండా బీసీ రిజర్వేషన్లు సాధించుకుందామని పిలుపునిచ్చారు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్ మహరాజ్ మహారాజ్ రాష్ట్రంలో రెండు కోట్ల మంది బీసీల ఆకాంక్షలు బీసీ రిజర్వేషన్లు నెరవేర్చేందుకు వ్యూహంతో కూడిన రాష్ట్ర వ్యాప్త పోరాటాలు చేస్తామని, విద్యా ఉద్యోగాల్లో స్థానిక సంస్థల్లో సల్పరెడ్డి శాతం రిజర్వేషన్లు సాధిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ ఫ్రెండ్ నేతలు బలి వెంకన్న గౌడ్ దుర్గయ్య గౌడ్ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు చామకూర రాజు కె.వి గౌడ్ చెన్నా శ్రీకాంత్, వేణు, కొండల గౌడ్, మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు కార్యవర్గ సభ్యులు మంగలి పల్లి శంకర్ లతోపాటు పలువురు ఏఐఓబిసి స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ బీసీ లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పున్నం దేవరాజ్ గౌడ్ బీసీ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు

# మునిసిపాలిటీలకు భారీగా నిధుల విడుదల...



తక్షణమే పనులు ప్రారంభించాలని రేవంత్ ఆదేశం రూ. 2,780 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 138 పురపాలక సంఘాల్లో 2,432 పనులకు ఆమోదం వెంటనే టెండర్లు పిలవాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం తెలంగాణలోని పురపాలక సంఘాల నిధులు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా మంజూరు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ. 2,780 కోట్లను విడుదల చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో మొత్తం 2,432 పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ క్రమంలో, మంజూరైన పనులకు సంబంధించి తక్షణమే టెండర్ల ప్రక్రియను ప్రారంభించి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలు, సమీప గ్రామాలను విలీనం చేసుకున్న పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టమైన సూచనలు చేశారు 'తెలంగాణ రైజింగ్ విజన్ 2027'లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ పాటు రాష్ట్రంలోని ఇతర పట్టణాలను కూడా 'గ్రోత్ హబ్'లుగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ నిధుల కేటాయింపు జరిగిందని ఉన్నతాధికారులు తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు మరింత ఊపందుకోనున్నాయి.

# ఫీజు బకాయిల కోసం కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేయకూడదు : హైకోర్టు




నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కామర్స్ అండ్ సైన్స్‌ను జస్టిస్ సూరేపల్లి నందా ఆదేశించారు. ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నందున దానిని నిలిపివేయడం "చట్టవిరుద్ధం" అని తీర్పు ఇచ్చారు. ట్యూషన్ ఫీజులో కొంత భాగాన్ని చెల్లించిన తర్వాత బికామ్ (2021-24) పూర్తి చేసిన హర్ష్ ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి విచారించారు, మిగిలిన మొత్తం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కింద చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం చెల్లించనందున కళాశాల అతని టిసిని జారీ చేయడానికి నిరాకరించింది. విద్యార్థుల సర్టిఫికెట్లను నిలుపుకోవడాన్ని నిషేధించే యుజిసి మార్గదర్శకాలు మరియు టిఎస్‌సిహెచ్ఇ సర్క్యులర్‌లను ప్రస్తావిస్తూ, అటువంటి పత్రాలు విద్యార్థి ఆస్తి అని మరియు ఏ సాకుతోనూ నిలిపివేయలేమని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. బలవంతపు వ్యూహాల ద్వారా కాకుండా చట్టబద్ధంగా బకాయిలను తిరిగి పొందడంలో కళాశాల పరిష్కారం ఉందని కోర్టు పేర్కొంది.

హైకోర్టు పరిశీలన కింద TG VRA శోషణ నియమాలు : తెలంగాణ హైకోర్టుకు చేసిన సవరణను సవాలు చేస్తూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఇద్దరు న్యాయమూర్తుల ప్యానెల్ అంగీకరించింది

**చట్టపరమైన కథనాలు** :గ్రామ రెవెన్యూ సహాయకులు (లాస్ట్ గ్రేడ్ సర్వీస్/జనరల్ సబార్డినేట్ సర్వీస్/మినిస్టీరియల్ సర్వీస్‌కు బదిలీ ద్వారా నియామకం) నియమాలు. 2023, ఇది ఆఫీస్ సబార్డినేట్, రికార్డ్ అసిస్టెంట్ మరియు జూనియర్ అసిస్టెంట్ లేదా సమానమైన పోస్టుల కేటగిరీలలోకి బదిలీ ద్వారా గ్రామ రెవెన్యూ సహాయకులను (VRA) శోషించడానికి వీలు కల్పిస్తుంది. చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ మరియు జస్టిస్ G.M మోహియుద్దీన్ ప్యానెల్ M రామకృష్ణ రెడ్డి మరియు 22 మంది (జూనియర్ అసిస్టెంట్లు/ఆఫీస్ సబార్డినేట్‌లు) దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించింది. శోషించబడిన VRA లను ఇంటర్-సీనియారిటీలో జూనియర్ అసిస్టెంట్లుగా తప్పుగా చేర్చారని, ఇది క్రమం తప్పకుండా నియమించబడిన ఎడిషన్ ఉద్యోగులను దెబ్బతీస్తుందని మరియు ప్రొబేషన్, ప్రో-మోషన్లు మరియు తొలగింపు వరకు సీనియారిటీపై నిషేధం విధించాలని వారు కోరారు. ప్రతివాదుల నుండి మూడు వారాల్లోగా సమాధానం కోరిన కోర్టు, కేసును నవంబర్ 13కి పోస్ట్ చేసింది మరియు ఏదైనా ప్రొబేషన్/ప్రమోషన్ రిట్ ఫలితానికి లోబడి ఉంటుందని ఆదేశించింది-

**ఇమ్మ్యూగ్నేటెడ్ నిబంధన కింద..** హైకోర్టు డిస్కమ్ ఇంజనీర్ల పదోన్నతులను ఎత్తి చూపింది జస్టిస్ నగేష్ భీమపాక సీనియారిటీ జాబితాను పక్కన పెట్టి, తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (TGNPD-CL) లో సబ్-ఇంజనీర్ల బ్యాచ్‌ను అసిస్టెంట్ ఇంజనీర్లు (ఎలక్ట్రికల్)గా నియమించాలని ఆదేశించారు. వారికి మంజూరు చేసిన సర్వీస్ నిబంధనల సడలింపు చట్టవిరుద్ధమని మరియు సర్వీస్ నిబంధనలకు విరుద్ధమని న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు, తాత్కాలిక నియామకాలు క్రమబద్ధీకరణ వరకు సీనియారిటీ లేదా సర్వీస్ ప్రయోజనాలను కలిగి ఉండవని పేర్కొన్నారు. జి. శ్రీనివాస్ మరియు మరో ఇద్దరు అసిస్టెంట్ ఇంజనీర్లు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై ఈ ఉత్తర్వు వచ్చింది, కొంతమంది సబ్-ఇంజనీర్లకు చట్టవిరుద్ధమైన సడలింపులు విస్తరించడం వల్ల తమ సీనియారిటీకి భంగం కలిగిందని వారు ఆరోపించారు. 2002లో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ఇంజనీర్లుగా నియమితులైన పిటిషనర్లు, 1999-2000లో నియమించబడిన సబ్-ఇంజనీర్ల శిక్షణ కాలాన్ని పదోన్నతి కోసం వారి నాలుగు సంవత్సరాల అరత సేవలో భాగంగా NPDCL తప్పుగా లెక్కించిందని, ఇది APSEB సర్వీస్ నిబంధనలను ఉల్లంఘించిందని అన్నారు. జస్టిస్ భీమపాక1994 బోర్డు ప్రొసీడింగ్‌లు శిక్షణ కాలాలను

మినహాయించి కనీసం నాలుగు సంవత్సరాల రెగ్యులర్ సర్వీస్ మరియు ఇంజనీరింగ్ డిగ్రీ ఉన్న సబ్-ఇంజనీర్లకు మాత్రమే బదిలీ ద్వారా పదోన్నతి కల్పించడానికి అనుమతించాయని జస్టిస్ భీమపాక పేర్కొన్నారు.

**ఎటువంటి ఛార్జీలు లేవు: డ్రగ్ పెడ్లింగ్ ఆరోపణకు బెయిల్ :** సంగారెడ్డి జిల్లాలోని చిరాగ్‌పల్లి సమీపంలో 140 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల కేసులో నిందితుడైన డ్రైవర్‌కు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. సుహాస్ రావు ధాయగూడే ధడ పట్టి దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి విచారిస్తున్నారు. ప్రాసిక్యూషన్ ప్రకారం, నిందితులు మల్కన్‌గిరి (ఒడిశా) నుండి బాల్కి (కర్ణాటక)కి అక్రమంగా రవాణా చేస్తున్నారు. మొదటి ఇద్దరు నిందితులను సెప్టెంబర్ 2024లో పట్టుకున్నారు మరియు వారు ఇతరుల ఆదేశాల మేరకు వ్యవహరిస్తున్నట్లు అంగీకరించారు. పిటిషనర్‌ను డిసెంబర్ 2024లో ప్రిజన్ ట్రాన్సిట్ వారెంట్ ద్వారా అరెస్టు చేశారు. అతనిపై తప్పుడు ఆరోపణలు ఉన్నాయని మరియు చార్జిషీట్ లేకుండా చట్టబద్ధమైన వ్యవధి దాటి కస్టడీలో ఉన్నారని న్యాయవాది వాదించగా, ఒక సహ నిందితుడికి బెయిల్ మంజూరు చేయబడింది. చార్జిషీట్ దాఖలు చేయడంలో జాప్యం, సహ నిందితులతో సమానత్వం మరియు సుదీర్ఘ జైలు శిక్షను గమనించి, కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

# స్వదేశీ వస్తువులనే కొనండి : ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 26న మరోమారు 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రసంగించారు. 'మన్ కీ బాత్' 127వ ఎపిసోడ్. ఈ ఎపిసోడ్లో తొలుత ప్రధాని మోదీ దేశ ప్రజలకు ఛత్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అవకాశం దొరికినవారంతా ఛత్ పండుగలో పాల్గొనాలని కోరారు. ఈ పండుగ భారతదేశంలోని ఐక్యతకు చిహ్నమన్నారు. పండుగ సమయంలో దేశ ప్రజలంతా స్వదేశీ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఛత్ ఉత్సవం సంస్కృతి, ప్రకృతి, సమాజం మధ్య ఉన్న లోతైన ఐక్యతను తెలియజేస్తుందని ప్రధాని మోదీ 'మన్ కీ బాత్'లో పేర్కొన్నారు. ఈ పండుగ సమాజంలోని ప్రతి వర్గాన్ని ఏకం చేస్తుందని, ఇది భారతదేశ సామాజిక ఐక్యతకు అందమైన ఉదాహరణ అని ప్రధాని అభివర్ణించారు. కాగా ఆపరేషన్ సిందూర్ సమయంలో సాయుధ దళాలు సాధించిన విజయానికి ప్రధానమంత్రి మోదీ తన ప్రసంగంలో ప్రశంసలు కురిపించారు. భారతదేశం సాధించిన విజయం దేశ ప్రజల్లో సంతోషాన్ని నింపిందన్నారు. ఇదేవిధంగా నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలలో ప్రభుత్వం సాధించిన విజయాన్ని కూడా ఆయన ప్రశంసించారు. దేశ ప్రజలంతా మొక్కలు నాటాలని కోరుతూ చెట్లు, మొక్కలు ఏ ప్రదేశంలో ఉన్నా, అవి ప్రతి జీవి శ్రేయస్సుకు ఉపయోగపడతాయన్నారు. మన గ్రంథాలలో ఇదే విషయాన్ని వివరించారన్నారు. అక్టోబర్ 31న జరగనున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ప్రధాని గుర్తు చేసుకున్నారు. భారత మాజీ ఉప ప్రధానమంత్రి పటేల్ ఆధునిక కాలంలో దేశంలోని ప్రముఖులలో ఒకరని మోదీ పేర్కొన్నారు. సర్దార్ పటేల్ పరిశుభ్రత, సుపరిపాలనకు ప్రాధాన్యత ఇచ్చారని, భారతదేశాన్ని ఏకం చేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారని ప్రధాని అన్నారు. అక్టోబర్ 31న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐక్యతా పరుగు కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని ప్రధాని కోరారు. బంకిం చంద్ర ఛటర్జీ స్వరపరిచిన భారత జాతీయ గీతం 'వందేమాతరం'ను గుర్తుచేసుకున్న ప్రధాని మోదీ 2025, నవంబర్ 7న భారతదేశం 'వందేమాతరం' 150వ వేడుకల్లోకి అడుగుపెడుతుందని అన్నారు. ఈ పాటను రచించిన బంకిం చంద్ర ఛటర్జీని ఆయన ప్రశంసించారు.

# స్పామ్ కాల్స్ తో తలనొప్పా ? తక్షణం రిపోర్ట్ చేయండి ఇలా !




నేటి బిజీబిజీ జీవితాల్లో ప్రతి నిమిషం విలువైందే. ఎక్కడో అత్యంత ముఖ్యమైన పనిలో ఉన్నప్పుడు గుర్తు తెలియని నంబర్ నుంచి ఫోన్కాల్ వస్తుం ది. ఒకసారి ఆన్సర్ చేయకపోతే మరో సారి వరుసగా మోగుతూనే ఉంటుంది. తీరా ఫోన్ ఆన్సర్ చేస్తే.. అవతలి వ్యక్తి హలో అంటూ మొదలు పెట్టి.. మనకు సంబంధం లేని ఏవేవో వాణిజ్య ప్రకటనలు, భూముల కొనుగోళ్లు, ప్రాసె సింగ్ ఫీజు, డాక్యుమెంట్లు అవసరం లేకుండా ప్రీ అప్రూవ్డ్ లోన్లు.. అంటూ దండకం అందుకుంటారు. ఇలాంటి స్పామ్ ఫోన్కాల్స్ తలనొప్పి కలిగిస్తున్నాయి. అయితే ఇలాంటి అనవసరమైన ఫోన్కాల్స్ బారి నుంచి బయటపడటంతోపాటు అనుమానాస్పద, మోసపూరిత యూఆర్ఎల్ (యూనిఫాం రిసోర్స్ లోకేటర్)పై సైబర్ క్రైం పోర్టల్లో ఫిర్యాదు చేసేందుకు రిపార్ట్ అండ్ చెక్ సస్పెక్ట్ అనే ఆప్షన్ అందుబాటులో ఉందని నిపుణులు చెపుతున్నారు.

**ఇలా చేయండి...** మీకు అనుమానాస్పద నంబర్ల నుంచి ఎవరైనా ఫోన్ కాల్స్ చేసి విసిగిస్తున్నా, మీ వ్యక్తిగత వివరాలు సేకరించేందుకు ప్రయత్నిస్తున్నా.. అలాంటి ఫోన్కాల్ను కట్ చేసి వదిలేయకుండా ఆ నంబర్ల వివరాలను పోలీసుల దృష్టికి తెచ్చి చర్యలు తీసుకోవచ్చని సైబర్ నిపుణులు చెపుతున్నారు. అందుకు మీరు చేయాల్సింది.. సైబర్ క్రైం పోర్టల్లోకి వెళ్లి రిపోర్ట్ అండ్ చెక్ సస్పెక్ట్ ఆప్షన్పై క్లిక్ చేయాలి. రిపోర్ట్ సబ్జెక్టు లోకి వెళ్లాలి.మీరు ఏ అంశానికి సంబంధించి ఫిర్యాదు చేయాలో కూడా అక్కడ ఆప్షన్స్ ఉంటాయి. అందులో ఫోన్ నంబర్, వెబ్సైట్ యూఆర్ఎల్, సోషల్ మీడియా యూఆర్ఎల్ నమోదు చేయాలి. మీకు ఏవిధంగా ఇబ్బంది కలిగిస్తున్నారన్న దానికి సంబంధించిన స్క్రీన్షాట్ లేదా వాయిస్ రికార్డింగ్లు అప్లోడ్ చేసి సబ్మిట్ చేయాలి. సైబర్ క్రైం పోలీసులు ఈ ఫిర్యాదులను సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటారు.

# మున్సిపల్ శాఖలో ఒకే రోజు 50 జీవోలు

## మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు ఫండ్స్




హైదరాబాద్ : మున్సిపల్ శాఖలో ఒకే రోజు 50 జీవోలు జారీ చేశారు. రాష్ట్రవ్యా ప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి నిధుల కేటాయింపునకు పరిపాలన అనుమతులు ఇస్తూ మున్సిపల్ శాఖ సెక్రటరీ టీకే శ్రీదేవి అక్టోబర్ 25న ఒక్క రోజే 50 జీవోలు విడుదల చేశారు. యూఐడీఎఫ్ (అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్) స్కీమ్ కింద 2024- 25 ఆర్థిక సంవత్సరంలో ఈ నిధులు ఖర్చు చేయనున్నా రు. ఈ నిధుల్లో ఎన్హెచ్బీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్) షేర్ అధికంగా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వ వాటా నామమాత్రంగా ఉంది. ఆయా మున్సి పాలిటీలు, కార్పొరేషన్లలో మంజూరు చేసిన పనులు, వాటికయ్యే ఖర్చు, ఇందులో ఎనె చ్ బీ వాటా, రాష్ట్ర వాటాను జీవోలలో పేర్కొ న్నారు. జహీరాబాద్, వనపర్తి, వికారాబాద్, తాండూరు, సూర్యాపేట, సిరిసిల్ల, సిద్దిపేట, షాద్నగర్, సంగారెడ్డి, సదాశివపేట్, పెద్దపల్లి, పాల్వంచ, నల్గొండ, నాగారం, మిర్యాలగూడ, మెట్పల్లి, మెదక్, మందమర్రి, మహబూబా బాద్, కోరుట్ల, కోదాడ, కామారెడ్డి, కాగజ్న గర్, జనగామ, జల్పల్లి, జగిత్యాల, గజ్వేల్, గద్వాల, దుండిగల్, దమ్మాయిగూడ, బోధన్, బెల్లంపల్లి, భువనగిరి, ఆర్మూర్, బడంగ్ పేట, అదిలాబాద్ మున్సిపాలిటీలు నిధులకు పరిపా లన అనుమతులిచ్చిన జాబితాలో ఉన్నాయి.

అలాగే, రామగుండం, ఫిర్జాదిగూడ, నిజామా బాద్, నిజాంపేట, మీర్పేట, మహబూబ్నగర్, కొత్తగూడెం, ఖమ్మం, కరీంనగర్, జవహర్ నగర్, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ల జాబితాలో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రూ.1,733 కోట్లతో 8 వాటర్ సప్లై ప్రాజెక్టులు, 9 అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుల నిర్మాణానికి పరిపాలన అను మతులు ఇస్తూ జీవో 745ను టీకే శ్రీదేవి మరో జీవో జారీ చేశారు. వీటిలో ఎనెచ్ బి వాటా రూ: 1.230.93,కోట్లు కాగా రూ: 502.07 కోట్లు రాష్ట్ర వాటా నిధులు ఉన్నాయి.

# సివిల్స్ ఇంటర్వ్యూలో ఫెయిలై.. సైబర్ నేరగాడిగా మారి...

- **సెలెక్ట్ కాకపోవడంతో డిప్రెషన్లోకి....**
- **ఆన్లైన్ బెట్టింగ్కు అలవాటు పడి నేరాల బాట**
- **విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసం... ఇంజినీరింగ్లో పీహెచ్ఎ చేసిన సీతయ్య**
- **ఇప్పటికే నగరంలో అనేక కేసులు**
- **తాజాగా అరెస్టు చేసి తీసుకెళ్లిన మహారాష్ట్ర పోలీసులు**




అతడి పేరు కిలారు సీతయ్య ఉన్నత విద్యనభ్యసించాడు. పీహెచ్ఎ పూర్తి చేసి డాక్టరేట్ పొందాడు. సివిల్ సర్వీసెస్ పరీక్ష రాసి తొలి ప్రయత్నంలోనే ఇంటర్వ్యూ వరకు వెళ్లాడు. అనేక కోచింగ్ సెంటర్లకు విజిటింగ్ ఫ్యాకల్టీగా పనిచేశాడు. ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి సైబర్ నేరగాడిగా మారాడు. హైదరాబాద్, సైబరాబాద్లో అనేక కేసులు నమోదై ఉన్న ఇతగాడు తాజాగా మహారాష్ట్రకు చెందిన ప్రొఫెసర్లకు టోకరా వేశాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పుణే సైబర్ క్రైమ్ పోలీసులు మంగళవారం సీతయ్యను యాప్రాల్లో అరెస్టు చేసి తీసుకెళ్లారు.

**సివిల్స్ కు ఎంపిక కాకపోవడంతో డిప్రెషన్** ఆంధ్రప్రదేశ్లోని నందిగామకు చెందిన డాక్టర్ సీతయ్య విద్యాభ్యాసం ఏపీ, తెలంగాణల్లో కొనసాగింది. ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూకేషన్స్ విభాగంలో మాస్టర్స్ చేయడానికి లండన్ వెళ్లిన ఇతగాడు అక్కడి ఓ ప్రముఖ యూనివర్సిటీ నుంచి పీహెచ ్ఎ పూర్తి చేశాడు. బాచుపల్లిలో ఉంటూ కొన్నాళ్లు హైదరాబాద్ శివార్లలోని ఓ యూనివర్సిటీలో ప్రొఫెసర్గా పనిచేశాడు.

వివాహమైన తర్వాత అఖిల భారత సర్వీస్ అధికారిగా మారాలని భావించి సివిల్ సర్వీసెస్ పరీక్ష రాశాడు. మొదటి ప్రయత్నంలో ఇంటర్వ్యూ వరకు వెళ్లాడు. అయితే సెలెక్ట్ కాకపోవడంతో డిప్రెషన్లోకి వెళ్లాడు. సీతయ్య ప్రవర్తన మారిపోవడం, ఉద్యోగం కూడా మానేయడంతో భార్య విడాకులు తీసుకుంది. సొంతంగా సివిల్స్ కోచింగ్ సెంటర్ పెట్టాలని భావించినా, అది సాధ్యం కాక కొన్ని సెంటర్లకు విజిటింగ్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్నాడు.

**బెట్టింగ్ వ్యసనంతో నేరగాడిగా మారి...** డిప్రెషన్లో ఉన్న సీతయ్య దాని నుంచి బయటపడటానికి ఆన్లైన్ గేమింగ్ ఆడటం ప్రారంభించాడు. కొన్నాళ్లకు అది వ్యసనంగా మారి భారీస్థాయిలో బెట్టింగ్స్ పెట్టాడు. ఈ జల్సాలకు అవసరమైన డబ్బు కోసం సైబర్ నేరగాడిగా మారాడు. మల్టీ నేషనల్ కంపెనీల్లో ఉద్యోగాల కోసం వివిధ జాబ్ పోర్టల్స్ దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరించిన సీతయ్య..వారిని సంప్రదించి దొడ్డిదారిలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఎర వేశాడు. తన వల్లో పడిన వారి నుంచి భారీ మొత్తం వసూలు చేసి వారికి నకిలీ ఆఫర్ లెటర్లు పంపించాడు. కొందరిని ఫోన్ ద్వారా ఇంటర్వ్యూలు కూడా చేశాడు. 2023 నుంచి ఈ పంథాలో మోసాలు చేస్తున్న ఇతడిపై హైదరాబాద్, సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లతోపాటు గచ్చిబౌలి ఠాణాలోనూ అనేక కేసులు నమోదయ్యాయి. జైలుకు వెళ్ళివచ్చినా సీతయ్య పంథా మారలేదు.

**ఐఐటీ బాంబే ప్రొఫెసర్గా పుణేలో టోకరా** పుణేలోని సావిత్రిబాయి పూలే యూనివర్సిటీ వీసీకి ఈ ఏడాది జూలైలో ఫోన్ చేసిన ఇతగాడు తాను ఐఐటీ బాంబే ప్రొఫెసర్ అంటూ పరిచయం చేసుకున్నాడు. అంతరిక్ష రంగంలో ఆర్టిఫిషియల్ ఆధారిత ప్రయోగాలు చేపట్టే ప్రాజెక్టులకు తాము ఫండ్స్ ఇస్తున్నామని నమ్మించాడు. సదరు ప్రొఫెసర్ ఈ విషయాన్ని వర్సిటీ సీఈఓ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయనతో సంప్రదింపులు జరిపాడు. రూ.28 కోట్ల ఫండ్స్ ఇప్పిస్తానంటూ నమ్మించి దఫదఫాలుగా రూ.2.46 కోట్లు కాజేశాడు.జూలై 25–ఆగస్టు ఏడు మధ్య ఈ లావాదేవీలు జరగ్గా, తాము మోసపోయామని గుర్తించిన వర్సిటీ అధికారులు ఈ నెల మొదటివారంలో పుణే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సీతయ్య ఆచూకీ యాప్రాల్లో గుర్తించిన అధికారులు వచ్చి అరెస్టు చేసి తీసుకెళ్లారు. పుణే కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం ఆదివారం వరకు పోలీసు కస్టడీకి అప్పగించింది. మహారాష్ట్రలో ఉన్న మరో రెండు వర్సిటీలకు టోకరా వేయాలని సీతయ్య ప్రయత్నించినట్టు పోలీసులు గుర్తించారు.

# ఒకే గ్రామంలో ముగ్గురి ఆత్మహత్య

- ఒకరి తర్వాత ఒకరు ఉరేసుకున్న చిన్ననాటి స్నేహితులు
- రంగారెడ్డి జిల్లా కోహెడ గ్రామంలో కలకలం



వైష్ణవి



శ్రీజ



రాకేశ్

:వారంతా ఒకే గ్రామానికి చెందిన వారు. చిన్నప్పుడు ఒకే పాఠశాలలో, ఒకే తరగతిలో చదువుకు న్నారు. కానీ ఏమైందో ఏమో ఉన్నట్టుండి ఒకరి తర్వాత ఒకరు ఉరేసుకొని ఆత్మహత్యలకు పాల్పడ్డారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం హయత్నగర్ పోలీస్టేషన్ పరిధిలోని కొహెడ గ్రామంలో జరిగిన ఈ ఘటనలు స్థానికంగా కలకలం సృష్టించాయి. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గ్యార శివరాజు కుమార్తె వైష్ణవి (18) కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. అక్టోబర్ 21నకడుపు నొప్పి ఎక్కువ కావడంతో సాయంత్రం డాక్టర్ వద్దకు తీసుకెళ్తామని కుటుంబ సభ్యులు చెప్పారు.

అనంతరం స్నానం చేసి వస్తానంటూ వెళ్లిన వైష్ణవి.. బెడ్రూంలో గడియ పెట్టుకొని చీరతో ఫ్యాన్కు ఉరేసుకుంది. ఎంత సేపటికీ ఆమె బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు తలుపు బద్దలుకొట్టి చూడగా వైష్ణవి ఫ్యాన్కు వేలాడుతూ కనిపించింది. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అప్పటికే ఈ ఘటన జరిగిన మర్నాడే సతాలి వెంకటేశ్ కుమారుడు రాకేశ్ (21) అక్టోబర్ 22న రాత్రి తన సోదరుడి దుకాణంలో పడుకుంటానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లి అర్ధరాత్రి తర్వాత ఫ్యాన్కు ఉరేసుకొని తనువు చాలించాడు. అక్టోబర్ 23న ఉదయం తల్లి యాదమ్మ షాప్ ఊడ్చేందుకు షట్టర్ తెరిచి చూసి కేకలు పెట్టడంతో చుట్టుపక్కల వారు వచ్చి కిందకు దించి చూడగా అప్పటికే రాకేశ్ మృతిచెందాడు. రాకేశ్ మరణవార్త తెలుసుకొని అతని మృతదేహాన్ని చూసి ఇంటికొచ్చిన బుద్ద నర్సింహ రెండో కుమార్తె శ్రీజ (18) ఇంట్లోకి వెళ్లి లోపలి నుంచి తాళం వేసుకుంది.

ఆమె సోదరి గమనించి కజిన్కు విషయం చెప్పడంతో అతను వచ్చి చుట్టుపక్కల వారి సాయంతో తలుపులు తెరిచాడు. అప్పటికే శ్రీజ లుంగీతో ఫ్యాన్కు ఉరేసుకుంది. స్థానికుల సమాచారంతో అక్కడకు చేరుకున్న 108 అంబులెన్స్ వైద్య సిబ్బంది శ్రీజను పరీక్షించి ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. వరుస ఆత్మహత్య ఘటనలపై కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# వెండితెరపై గుమ్మడి నర్సయ్య బయోపిక్

- **ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే నర్సయ్య బయోపిక్ చిత్రీకరణ**
- **ఆయన పాత్రలో నటిస్తున్న కన్నడ స్టార్ శివరాజ్ కుమార్**
- **ఇటీవల విడుదలైన మూవీ ట్రైలర్ కు మంచి స్పందన**
- **చిత్ర విశేషాలు మీడియా తో పంచుకున్న డైరెక్టర్ పరమేశ్వర్ హివ్రాలే**



ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ఇప్పటికీ సాధారణ జీవితం గడిపే గుమ్మడి నర్సయ్య గురించి తెలుసుకునేందుకు జెన్ జెడ్ తరం కూడా ఆసక్తి చూపిస్తోంది. ఆయన జీవిత చరిత్ర ఆధారంగా తెలుగు, తమిళ్, మళయాళం, కన్నడ, హిందీ భాషల్లో సినిమా తెరకెక్కనుంది. కన్నడ స్టార్‌హీరో శివరాజ్కుమార్ గుమ్మడి పాత్రలో కనిపించబోతున్నారు. ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే తన జీవితంలో ఆచరించిన ఆదర్శాలను ఈ తరానికి మరింత స్పష్టంగా పరిచయం చేయబోతున్న దర్శకుడు పరమేశ్వర్ హివ్రాలే ఈ చిత్రం గురించి మీడియా కు చెప్పిన విశేషాలు.

**మూడేళ్ల పాటు రీసెర్చ్...** మాది కామారెడ్డి. సినిమా రంగంలో పదేళ్లుగా ఉన్నాను. చిన్నప్పుడే కమ్యూనిస్టు యోధులు తరిమెల నాగిరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్యల జీవిత చరిత్ర చదివాను. ఆ తర్వాత అలాంటి ఆదర్శాలతో జీవించే రియల్టైం పొలిటీషియన్ కోసం ఆరా తీసే క్రమంలో ఇల్లెందు వచ్చి గుమ్మడి నర్సయ్యను కలిశాను. 2019 నుంచి మూడేళ్లపాటు ఆయనతో ట్రావెల్ చేసిన వారు, ఆయన చేతిలో ఓడిపోయిన వారు ఇలా అనేక మందిని కలిసి పూర్తి స్థాయిలో సినిమా స్క్రిప్టు రెడీ చేసుకున్నాను. ఐదు సార్లు ఒకే చోటనుంచి ఎన్నిక కావడమనేది సామాన్యమైన విషయం కాదు. ఎంతో నిజాయితీ ఉంటేనే ఇలా జరుగుతుంది. రెండున్నర గంటల పాటు ప్రేక్షకులను తెరపై జరిగే సన్నివేశాలతో లీనమయ్యే చేయగలిగితే సినిమా హిట్టే. గుమ్మడి జీవిత చరిత్రలో ఐదు గంటల పాటు కూర్చోబెట్టగలిగేంత విషయం ఉంది.

**రెండేళ్లపాటు...** గుమ్మడి జీవిత కథతో సినిమా తీసేందుకు రెండేళ్లకు పైగా సమయం పట్టింది. హీరోలకు కథ నచ్చితే నిర్మాతలు దొరకలేదు. నిర్మాతలు దొరికితే కథకు తగ్గ హీరోలు దొరకలేదు. ఇద్దరు లభిస్తే.. కథలో మార్పులు చేర్పులు సూచించేవారు. ఇలాంటి సినిమాలు తమిళ్, మలయాళంలో ఆడుతాయి కానీ మన దగ్గర నడవవు. చివరకు పాల్వంచకు చెందిన ఎన్.సురేశ్ రెడ్డి ప్రవళిక ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై నిర్మించేందుకు ముందుకు వచ్చారు.

**కేవలం 20 రోజుల్లో...** ఏడాదిన్నర క్రితం స్క్రిప్టును కన్నడ స్టార్‌హీరో డాక్టర్ శివరాజ్ కుమార్ కు పంపించాను. బెంగళూరు రావాలని సెప్టెంబరులో ఆయన మేనేజర్ నుంచి కాల్ వచ్చింది. అప్పటి నుంచి కేవలం ఇరవై రోజుల్లోనే శివరాజ్ కుమార్ గుమ్మడి పాత్రను చేసేందుకు అంగీకరించడంతో పాటు ఒక రోజు షూట్లో పాల్గొనడంతో టీజర్ రిలీజ్ చేశాం. డిసెంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతాం. జిల్లాతో పాటు వరంగల్, కరీంనగర్ జిల్లాలోని పలు లొకేషన్లలో షూటింగ్ జరిపేలా ప్లాన్ చేస్తున్నాం. గుమ్మడి పాత్రలో కనిపించేందుకు శివరాజ్ కుమార్ ఉత్సాహంతో ఉన్నారు.

**వారిద్దరు ఇంకా కలుసుకోలేదు...** రియల్ హీరో గుమ్మడి నర్సయ్య రీల్ హీరో శివరాజ్ కుమార్ ఇంకా నేరుగా కలుసుకోలేదు. కేవలం ఫోన్లోనే ఇద్దరూ మాట్లాడుకున్నారు. షూటింగ్ కు ముందు ఒకసారి ఇద్దరు కలిసే అవకాశముంది. గుమ్మడి నర్సయ్య ట్రైలర్ రిలీజైన వెంటనే రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటకలోనూ మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగా గుమ్మడి గౌరవం పెంచేలా భావి తరాలకు స్ఫూర్తిని ఇచ్చేలా ఈ చిత్రం ఉండబోతోంది.

# గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు ఎప్పుడు?

- **ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రి హరీశ్ రావు**
- **ప్రవాస తెలంగాణ వాసులకు ఇచ్చిన హామీల అమలేదీ?**
- **జోర్డాన్ నుంచి హైదరాబాద్ చేరుకున్న తెలంగాణ కార్మికులు**



హైదరాబాద్: ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్రావు అన్నారు. బతుకుదెరువు కోసం అప్పులు చేసి జోర్డాన్, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన కార్మికులు ఏజెంట్ల చేతుల్లో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, ఉపాధి కోసం జోర్డాన్ వెళ్లి అక్కడే చిక్కుకు పోయిన 12 మంది వలస కార్మికులు హరీశ్రావు చొరవతో అక్టోబర్ 26న తెల్లవారు జామున హైదరాబాద్ కు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో వారు హరీశ్ రావును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జోర్డాన్లో అనేక కష్టాలు ఎదుర్కొన్న తమను ఆదుకుని, స్వదేశానికి చేర్చేందుకు చొరవ తీసుకున్నందుకు వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ 'గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన తెలంగాణ కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రవాస తెలంగాణ వాసుల కోసం ప్రత్యేక పాలసీ తెస్తామని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ప్రభుత్వం ఒక్క హామీనీ నెరవేర్చలేదు. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలతో పాటు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి విదేశాల్లో చిక్కుకుపోయిన తెలంగాణ వాసులను తీసుకువచ్చేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకోవాలి'అని డిమాండ్ చేశారు.

జోర్డాన్లో చిక్కుకున్న 12 మంది తెలంగాణ వలస కార్మికులపై విధించిన జరిమానా కూడా చెల్లించి వారిని స్వదేశానికి తీసుకువచ్చాం అని హరీశ్ రావు వెల్లడించారు. హరీశ్ రావు తో భేటీ తర్వాత వారు జగిత్యాల, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, సిద్దిపేట జిల్లాలోని తమ సొంత ఊళ్లకు బయలుదేరి వెళ్లారు.

# తెలంగాణ రాష్ట్ర గనుల భూగర్భ శాఖలో బదిలీల పర్వం

- **గత 22 నెలల్లో భారీగా ఉన్నతాధికారుల మార్పు**
- **రాజకీయ ఒత్తిళ్లు సహా పలు కారణాలతో ఎవరూ కుదురుకోక ముందే వేటు**
- **ఫలితంగా ఆ శాఖ విధాన నిర్ణయాల్లో జాప్యంతో ఖజానాకు ఆదాయంపై ప్రతికూల ప్రభావం**




తెలంగాణ రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖలో తరచూ బదిలీల పర్వం కొనసాగుతోంది. గత 22 నెలల్లో గనుల శాఖతోపాటు అనుబంధ డైరెక్టరేట్, ఖనిజాభివృద్ధి సంస్థలో భారీగా ఉన్నతాధికారులపై బదిలీ వేటు పడింది. పూర్తి అదనపు బాధ్యతల పేరిట ఇన్చార్జి అధికారుల పాలనే కొనసాగుతోంది. రాజకీయ ఒత్తిళ్లు, ఆదాయ లక్ష్యాలను చేరుకోకపోవడం, వివా దాస్పద పనితీరు, బాధ్యతలపై పట్టు లేకపోవడం తదితర కారణా లతో తరచూ అధికారుల మార్పిడి జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ పరిణామం ఆ శాఖలో విధాన నిర్ణయాల్లో జాప్యానికి కారణం కావడంతోపాటు ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయంపైనా ప్రతికూల ప్రభావం చూపుతోంది.

**రాజకీయ ఒత్తిళ్లే అసలు కారణం ?** పాలనాపరమైన మార్పుల్లో భాగంగా జరగాల్సిన అధికారుల బదిలీల వెనుక రాజకీయ కారణాలే బలంగా ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 5 వేల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం ఈ శాఖకు లక్ష్యం నిర్దేశించగా అందులో సుమారు రూ. 1,200 కోట్ల మేర ఆదాయం తగ్గింది. గ్రానైట్, లైమ్ స్టోన్ లీజుల అక్రమాలను అరికట్టి జరిమానా రూపంలో ఖజానాకు భారీ ఆదాయం సమకూర్చాలనే లక్ష్యం నెరవేరకపోవడం కొంద రు అధికారుల బదిలీకి దారితీసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో గ్రానైట్ వ్యవహారాలు, ఉమ్మడి నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో ఇసుక వెలికితీత, విక్రయాలు, రవాణాలో అక్రమాలు అధికారుల బదిలీల్లో కీలకంగా మారాయని తెలిసింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన అధికార పార్టీ నేతలు ఇసుక క్వారీల లీజ్ల కోసం చేసిన ఒత్తిళ్ల వల్ల టీజీఎండీసీ నుంచి ఒకరిద్దరు అధికారులు నిష్క్రమించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి.

**ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి డైరెక్టర్ దాకా..!** 2024 జనవరిలో గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్ బదిలీతో మహేశ్ దత్ ఎక్కా బదిలీపై వచ్చారు. కేవలం కొన్ని నెలల వ్యవధిలోనే ఎక్కా స్థానంలో గనుల శాఖ కార్యదర్శిగా సురేంద్ర మోహన్ బాధ్యతలు చేపట్టారు. సురేంద్ర మోహన్ బదిలీతో ప్రస్తుతం పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న ఎన్.శ్రీధర్ ఈ ఏడాది జనవరి నుంచి గనులు, భూగర్భ వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) నిర్వర్తిస్తున్నారు. గనుల శాఖ డైరెక్టర్ స్థానంలో గత 22 నెలల్లో ఆరుగురు అధికారులు మారారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గనుల శాఖ డైరెక్టర్గా ఉన్న పి. కాత్యాయనీదేవి స్థానంలో 2024 జనవరిలో బీవీఆర్ సుశీలుమార్ను నియమించారు. అదే ఏడాది సెప్టెంబర్లో కె.సురేంద్ర మోహన్, డిసెంబర్లో కె.శశాంక డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టారు. ఆరు నెలలు తిరగక ముందే శశాంక స్థానంలో ప్రస్తుతం టూరిజం కార్పొరేషన్ వీసీ, ఎండీగా ఉన్న క్రాంతి వల్లూరును ఇన్చార్జిగా నియమించారు. తాజాగా ఈ నెల 20న వల్లూరు క్రాంతిని గనుల శాఖ డైరెక్టర్ పదవి నుంచి తప్పిస్తూ ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రాకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. మరోవైపు గత ఏడాది ఆగస్టులో రిటైరైన బీవీఆర్ సుశీల్ కుమార్ గతేడాది అక్టోబర్ టీజీఎండీసీ వీసీ, ఎండీగా రెండేళ్లపాటు ఉండేలా ప్రత్యేక నియామకంపై వచ్చారు. కానీ స్వల్ప వ్యవధిలోనే ఆయన్ను గనుల శాఖ డైరెక్టర్గా బదిలీ చేశారు. తాజాగా రాష్ట్ర గనులు,

భూగర్భ వనరుల శాఖ ప్రత్యేక అధికారిగా (ఓఎస్డీ)గా నియమిస్తూ ఈ ఏడాది మేలో నియమితులయ్యారు. రిటైరైన అధికారికి ఏడాదిలోపే మూడుసార్లు స్థానచలనం కలగడం చర్చనీయాంశమైంది. గత కొంత కాలంగా అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తున్న చాలా మందికి పెనాలిటీలు వేశారు ఐనా వాటిని రికవరీ చెయ్యడం లేదు ఈవిషయం లో ఎవరి వాదన వారు వినిపిస్తున్నారు ఇది మాపరిది లోకి రాదు అని చెపుతున్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం చెల్లంపల్లి గ్రామంలో అక్రమంగా మైనింగ్ చేస్తున్నారు అని పిర్యాదు లు అందిన అధికారులు ఎవరు స్పందించడం లేదు,గతం లో చెల్లంపల్లి సర్వే నెంబర్ 82లో 2017లో రెండు కోట్ల ముప్పై ఒక్క లక్ష రూపాయలు పెనాలిటీ వేశారు నేటికీ అది రికవరీ కాలేదు, రికవరీ చెయ్యాలి అని స్థానిక మండల రెవిన్యూ ఆదిమరులకు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు లిఖిత పూర్వక కంప్లైంట్ చేసిన పట్టించు కోవడం లేదు, సంబంధించిన పెనాలిటీ రికవరీ చెయ్యలేదు అని రంగారెడ్డి జిల్లా ఏ డి మైన్స్ ఆర్ టి ఐ నుంచి సమాధానం ఇస్తున్నారు కానీ రికవరీ బాధ్యత మధికాదు అని సమాధానం చెపుతున్నారు, ఇప్పటి కయినా ఉన్నత అధికారులు పెనాల్టీ రేకవరీ చెయ్యాలని స్థానిక నాయకులు ప్రజలు కోరుకుంటున్నాను.

# ఇలాంటి కేసులు వాదించేముందు ఒకసారి ఆలోచించాలి: జస్టిస్ విజయసేన రెడ్డి

- **అక్రమ నిర్మాణాలపై కేసు విచారణ సందర్భంగా న్యాయవాదులకు జస్టిస్ బి. విజయసేన రెడ్డి సూచన**
- **అక్రమ నిర్మాణాలు భవిష్యత్లో పెనుముప్పుగా మారతాయి.. భవిష్యత్ తరాలు క్షమించవు..**
- **పార్కింగ్, అనుమతి లేని నిర్మాణాలతో ఇరుగుపొరుగు మధ్య సఖ్యత లేదని వ్యాఖ్య**




హైదరాబాద్: రాష్ట్రంలో ఇష్టారాజ్యం గా అక్రమ నిర్మాణాలతో భవిష్యత్లో ముప్పు వాటిల్లుతుందని, అలాంటి కేసులు వాదించే ముందు న్యాయవాదులు ఒకసారి ఆలోచిం చాలని హైకోర్టు సూచించింది. అక్రమ నిర్మాణాలు, పార్కింగ్ లేమితో ఇరుగు పొరుగు మధ్య సఖ్యతే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. జీ ప్లస్ 2 నిర్మాణానికి అనుమతి తీసుకుని మరో రెండు అంతస్తులు ఎలా నిర్మిస్తారని అక్రమ నిర్మాణదారును ప్రశ్నించింది. పిటిషనర్, అక్రమ నిర్మాణదారు అన్నదమ్ములని న్యాయవాది చెప్పడంపై విస్మయం వ్యక్తం చేసింది. ఇద్దరి మధ్య ఆస్తి వివాదాలుంటే ఇలా ఫిర్యాదు చేశారా అని ప్రశ్నించింది.కాలానుగుణంగా విప్లవాలు వస్తుంటాయని, ఇప్పుడు అక్రమ నిర్మాణాల వసూళ్ల విప్లవం సాగుతోందని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తదుపరి విచారణకు అన్నదమ్ములిద్దరూ హాజరుకావాలని ఆదేశిస్తూ.. విచారణ వాయిదా వేసింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలం పర్వతపురంలో 175 గజాల్లో అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టారని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదంటూ బి.సంజీవకుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై జస్టిస్ బి.విజయ్సేన్రెడ్డి గురువారం విచారణ చేపట్టారు. ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు చేపడుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇది భవిష్యత్లో పెను ముప్పుగా మారనుందని, తరాలు ఇప్పటివారిని క్షమించవని అభిప్రాయపడ్డారు. మున్సిపల్ అధికారులతోపాటు అక్రమ నిర్మాణదారుల తరపున వాదించే న్యాయవాదులు ఇది తెలుసుకోవాలని సూచించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, అధికారులు వస్తూ పోతూ ఉంటారని, ఇలాంటి కేసులతో అక్రమ నిర్మాణాలు పెరిగిపోతాయన్నారు. కొందరు భూములను భార్యల పేర కొనుగోలు చేస్తున్నారని, అక్కడ గంజాయి లాంటివి పండిస్తుండటంతో మహిళలు కూడా నిందితుల జాబితాలో చేరుతున్నారన్నారు.

# రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్టీని అధికారంలోకి తీసుకొస్తాం

- **బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్రావు**
- **పార్టీ బలోపేతంపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్తో చర్చలు**
- **తెలంగాణలోనూ త్వరలో డబుల్ ఇంజిన్ సర్కార్: మాధవ్**



హైదరాబాద్: రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ పార్టీని బలోపేతం చేయడంతోపాటు అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్రావు అన్నా రు. తెలుగు రాష్ట్రాల్లో పార్టీని బలో పేతం చేయడంపై రాంచందర్రావు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్లు అక్టోబర్ 25న ఇక్కడి బీజేపీ కార్యాలయంలో చర్చలు జరిపారు. ఏపీ బీజేపీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి హైదరాబాద్ కు వచ్చిన మాధవ్, రాంచందర్రావుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కేంద్ర పథకాలు అమలవుతున్న తీరు, వాటిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లడంపై సమాలోచనలు జరిపారు. సమావేశం తర్వాత రాంచందర్రావు మీడియాతో మాట్లాడుతూ, పార్టీని మరింత విస్తరిస్తామని తెలిపారు. మాధవ్ మాట్లాడుతూ.. గతంలో బీజేపీ యువమోర్చా, పార్టీ ఉపాధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా, జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సందర్భాల్లో పలుమార్లు హైదరాబాద్ కేంద్రంగా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు.

తెలంగాణలోనూ త్వరలోనే డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటు అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ కార్యాలయానికి రావడం స్వగృహానికి వచ్చినట్లుగా ఉందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఏపీలోనూ విస్తృత పరిచయాలు ఉన్న రాంచందర్రావు ఇక్కడ అధ్యక్షుడు కావడం ఆనందంగా ఉందన్నారు.

# 4 నుంచి తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్



హైదరాబాద్: తెలంగాణ ఇండియా ఇం టర్నేషనల్ చాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నవంబర్ 4 నుంచి 9 వరకు జరగనుంది. హైదరా బాద్ గచ్చిబౌలి స్టేడియం ఆతిథ్య ఇచ్చే ఈ టోర్నీ పోస్టర్ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అక్టోబర్ 24న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, శాట్జ్ చైర్మన్ శివసేన రెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, శాట్జ్ వీసీ ఎండీ సోనీ బాలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# 44.4 చదరపు గజాల లోపున్నా ఇందిరమ్మ ఇళ్లకు అర్హులే

## జీ+1 విధానానికి అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు




హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా 400 చదరపు అడుగుల (44.4 చదరపు గజాలు)లోపు స్థలం ఉన్న లబ్ధిదారులకు ప్రభుత్వం ఊరట కలిగించింది. వీరు జీ+1 విధానంలో ఇళ్లు నిర్మించుకోవడానికి అవకాశం ఇచ్చింది. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ తోపాటు ప్రధాన నగరాలు, పట్టణాల్లోని లబ్ధిదారులను దృష్టిలో ఉంచుకుని హౌసింగ్ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన జీవోను oc23 న హౌసింగ్ శాఖ కార్యదర్శి గౌతమ్ విడుదల చేశారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మించుకునే ఇళ్లు 400–600 చ. అ. మధ్యలోనే ఉండాలనే నిబంధన ఉంది. ఆ పరిధిలో నిర్మాణం చేసుకుంటేనే ప్రభుత్వం లబ్ధిదారులకు రూ.5 లక్షల చొప్పున అందిస్తోంది. మొదటి విడతలో మొత్తం 4.50 లక్షల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో 3.31 లక్షల మందికి అనుమతులిచ్చారు. పునాది దశలో 96 వేల ఇళ్లు, గోడలు పూర్తయి 36వేలు, శ్లాబ్ దశలో 26వేలు ఉన్నాయి. మరో 371 ఇళ్ల నిర్మాణం పూర్తికావచ్చింది. ప్రధాన పట్టణాల్లో నివసించే పలువురు లబ్ధిదారులకు 400 చ.అ.లోపు స్థలాలున్నట్లు హౌసింగ్ శాఖ దృష్టికి వచ్చింది. తమను కూడా ఈ పథకంలో చేర్చాలని పలు విజ్ఞప్తులు వస్తున్నాయి. దీంతో వీరికి కూడా అవకాశం కల్పిస్తూ మార్గదర్శకాలతో కూడిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది.

- 400 చ.అ. లోపు స్థలంలో కార్పెట్ ఏరియా 323 చ. అ. లకు తక్కువ కాకుండా జీ+1 విధానంలో ఇంటిని నిర్మించాలి.
- ఈ ఇంటి నిర్మాణంలో అతి పెద్ద గది 96 చ. అ. లకు, రెండో పెద్ద గది 70 చ.అ.లకు మించకూడదు. గది ఎత్తు కనీసం 2.6 మీటర్లు ఉండాలి. వంటగది 35.5చ. అ. ఉండాలి. తప్పనిసరిగా మరుగుదొడ్డి, బాత్రూం ఉండాలి.
- జీ+1 విధానంలో ఇంటిని ఆర్సీసీ ఫ్రేంలో నిర్మించాలి. ఈ డిజైనుకు హౌసింగ్ శాఖ డిప్యూటీ ఈఈ నుంచి అనుమతి తీసుకోవాలి.
- గ్రౌండ్ ఫ్లోర్కు రూ. లక్ష, రూఫ్ లెవల్కు రూ. లక్ష, మొదటి అంతస్తుకు రూ.2 లక్షలు, మొత్తం ఇంటి నిర్మాణం తర్వాత లక్ష చొప్పున ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షలను ప్రభుత్వం అందించనుంది.

**పట్టణ ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని సడలింపు: మంత్రి పొంగులేటి** పట్టణ ప్రాంతాల్లోని ఇరుకు స్థలాల్లో నివసించే వారికి పక్కా ఇళ్లు నిర్మించుకునే విధంగా నిబంధనల్లో సడలింపు చేశామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గ్రౌండ్ ఫ్లోర్లో 323 చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ+1 తర హాలో ఇంటిని నిర్మించుకునేందుకు అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. సచివాలయంలోని తన కార్యాలయంలో అక్టోబర్ 23న మంత్రి ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష నిర్వహించారు. "పట్టణ ప్రాంతాల్లో అనేక మందికి 60 చదరపు గజాల స్థలం కూడా అందుబాటులో లేదు. ఈ నేపథ్యంలో తక్కువ స్థలంలోనే జీ+1 విధానంలో ఇంటిని నిర్మించుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# నాలుగేళ్లుగా కాగితాల్లోనే గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్

- **కోహెడకు తరలించి నిర్మాణం చేపట్టకుండా వదిలేసిన గత బీఆర్ఎస్ సర్కారు**
- **షెడ్లు కూలిపోవడంతో బాటసింగారంలోనే నిర్వహణ**
- **ప్రైవేట్ సంస్థకు ఏటా రూ.8.40 కోట్ల అద్దె**
- **కోహెడలో నిర్మాణం చేపట్టాలని డిమాండ్.. కొత్త సర్కారు డీపీఆర్**



గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్ గత నాలుగేళ్లుగా కాగితాలకే పరిమితమైంది. 1986 నుంచి కొత్తపేటలోని 22 ఎకరాల్లో కొనసాగిన ఫ్రూట్ మార్కెట్ ను గత బీఆర్ఎస్ సర్కారు ఆ ప్రాంతంలో గవర్నమెట్ హాస్పిటల్ నిర్మాణం చేయాలని నిర్ణయిం చింది. దీంతో ఫ్రూట్ మార్కెట్ను ఖాళీ చేయించి 2021 లో కోహెడకు తరలించింది. 199.13 ఎకరా ల్లో రూ.348 కోట్లతో నిర్మాణం చేపడతామని చెప్పి ఆసుపత్రి నిర్మాణాన్ని విస్మరించింది. కోహెడలో తా త్కాలికంగా రూ.5 కోట్లు ఖర్చు చేసి షెడ్లను నిర్మించా రు. నిర్మించిన మూన్నాళ్లకే వర్షాలు, గాలివానలకు ఆ షెడ్లు కూలిపోయాయి. దీంతో కోహెడ్ మార్కెట్ ను బాటసింగారం హెచ్ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. గత నాలుగేళ్లుగా ఇక్కడే ఫ్రూట్ మార్కెట్ కొనసాగుతోంది. హైదరాబాద్ శివారు కోహెడలో పండ్ల మార్కెట్ను జాతీయ, అంతర్జాతీయ ప్రమా ణాలతో తీర్చిదిద్దుతామని అప్పటి ప్రభుత్వం ప్రక టించింది. 9 నెలల్లో కోహెడ మార్కెట్ నిర్మా ణానికి ప్రణాళిక రూపొందించి, గ్లోబల్ గ్రీన్ మార్కెట్ గా తీర్చిదిద్దుతామని ప్రకటించింది. 6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో గోదాములు, లాజిస్టిక్ పార్క్, ప్రాసెసింగ్ ప్లాంట్, వేస్ట్ మేనేజ్మెంట్, రీసైక్లిం గ్, సోలార్ సిస్టం, కోల్డ్ స్టోరేజ్, లేబర్, మార్కెట్ సిబ్బంది నివాస సముదాయాలు నిర్మిస్తామని నాటి పాలకులు చెప్పారు. మామిడి ఎగుమతుల కోసం వేపర్ హీట్ ట్రీట్మెంట్ ఇర్రాడియేషన్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అలా ప్రకటనలు చేసి ఫ్రూట్ మార్కెట్ ను గడ్డి అన్నారం నుంచి తరలిం చిన నాటి బీఆర్ఎస్ సర్కారు.. మార్కెట్ను నిర్మించకుండా గాలికి వదిలేసింది.

**రూ.35కోట్లు కిరాయికే !** కోహెడ మార్కెట్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్లు వాసలకు కూలిపోవడంతో గత 2021 నుంచి బాట సింగారంలో తాత్కాలికంగా ఫ్రూట్ మార్కెట్ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఇక్కడే గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ తాత్కాలిక షెడ్లలో కొనసాగుతోంది. ఈ లీజు స్థలంలో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేసుకోవ దానికి సదరు ప్రైవేటు సంస్థకు నెలకు రూ.70 లక్షల చొప్పున ఏడాదికి రూ.8.40 కోట్లు చెల్లిస్తున్నారు. గత నాలుగేళ్లలో కిరాయి రూపంలో సంస్థకు దాదాపు రూ.35 కోట్లు చెల్లించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కోహెడ మార్కెట్లో తాత్కాలిక షెడ్ల కోసం రూ.5 కోట్లు ఖర్చు చేసి వృధా చేసిన మార్కెటింగ్ శాఖ.. మళ్లీ బాట సింగారంలో తాత్కాలికంగా నిర్వహిం చేందుకు కోట్ల రూపాయలు వెచ్చించడం విమర్శలకుతావిస్తోంది.

**కోహెడలో నిర్మాణం చేపట్టాలనే డిమాండ్** కోట్ల రూపాయలు వృధాగా ప్రైవేటు సంస్థకు ధారాద త్తం చేయడంపై విమర్శలు వస్తున్నాయి. అది కూడా గత ప్రభుత్వ హయంలో కీలకంగా ఉన్న ఓ మంత్రి సన్నిహితునికి హెచ్ఎండీఏ స్థలాన్ని కట్టబెట్టడమే కాకుండా సదరు స్థలాన్ని ఫ్రూట్ మార్కెట్ కోసం కోట్ల రూపాయలు కిరాయి రూపంలో చెల్లించడంపై విమ ర్శలు వస్తున్న నేపథ్యంలో కొత్త సర్కారు కోహెడలో ఫ్రూట్ మార్కెట్ నిర్మాణం చేపట్టాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఇక్కడ కోట్ల రూపాయలు కిరాయి చెల్లించే బదులు కోహెడలో కొత్త మార్కెట్ నిర్మించే వరకు తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని వ్యాపారులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో కోహెడ మార్కెట్ కోసం కొత్త సర్కారు ప్రతిపాదనలు చేసింది. అంతర్జా తీయ స్థాయిలో దేశంలోనే అతి పెద్ద పండ్ల మార్కెట్ నిర్మాణానికి రంగం సిద్ధం చేస్తోంది.

# అంగన్వాడీ సరుకుల సరఫరాలో నిర్లక్ష్యం సహించం

## అలసత్వం వహించే కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవు: మంత్రి సీతక్క



హైదరాబాద్: అంగన్వాడీ సెంటర్లకు సరుకుల సరఫరాలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హె చ్చరించారు. పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనె, బాలమృతం, మురుకులు, బియ్యం వంటి వస్తువుల సరఫరా కొన్ని జిల్లాల్లో 50 శాతానికి కూడా చేర కపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభు త్వంలో జరిగినట్లుగా సరఫరాదారులు వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అలసత్వం ప్రదర్శిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులిచ్చి, బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికారులను ఆదేశిం చారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని ఆమె స్పష్టం చేశారు.

మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల పురోగతిపై సీతక్క జిల్లా అధికారులతో అక్టోబర్ 24న సెక్రటేరియెట్లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడీ సెంటర్లలో విద్యుత్ కనెక్షన్, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్మాణ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఉదయం 9 గంటల్లోపు అంగన్వా డీ సెంటర్లు తప్పనిసరిగా ప్రారంభం కావాలని చెప్పారు. సెంటర్లు ఆలస్యంగా తెరుచు కుంటే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. టేక్ హోమ్ రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత కోసం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 90 శాతం లబ్దిదారులు ఎస్ఆర్ఎస్ విధానంలో సరుకులు అందుకుంటుండగా, దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి పేర్కొన్నారు.

**చిన్నారుల హాజరును పెంచాలి..** అక్టోబర్ నెల ఆఖరి వరకు గర్భిణుల హాజరు 80 శాతం, బాలింతల హాజరు 85 శాతం ఉండటంపై మంత్రి సీతక్క సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడీలో చిన్నారుల హాజరు ప్రస్తుతం 68 శాతం ఉండగా, దాన్ని 90 శాతానికి పెంచాలన్నారు. జిల్లా అధికారులు ప్రతి నెలా పురోగతి నివేదికలను సమర్పించాలన్నారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ నిలవాలని పిలుపునిచ్చిన సీతక్క. ప్రతి జిల్లాలో ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించి ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే, శక్తి సదనాలు, స్టే హోమ్స్, వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను అధికారులు క్రమం తప్పకుండా సందర్శించి పర్యవేక్షించాలని సూచించారు.

# జగిత్యాల కలెక్టరేట్ వద్ద వృద్ధ దంపతుల నిరసన

- ప్రభుత్వ రోడ్డును కబ్జా చేసి ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపణ
- ఆఫీసర్లకు చెప్పినా సమస్యను పరిష్కరించడంలేదని ఆవేదన



ప్రభుత్వ రోడ్డును కబ్జా చేయడంతో పాటు తమను ఇంట్లోకి వెళ్లనివ్వ కుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ వృద్ధ దంపతులు జగిత్యాల కలెక్టరేట్ వద్ద అక్టోబర్ 25న వంటావార్పు చేపట్టి నిరసన తెలిపారు. జిల్లాలో ని వెల్గటూర్ మండలం జగదేవపేట గ్రామానికి చెందిన నూకల నర్సవ్వ, మల్లయ్య దంపతులు, మాట్లాడుతూ.. 1981లో ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాలను ఇచ్చిందని పేర్కొ న్నారు. ఆ స్థలాలకు అనుకుని తమకు పట్టా భూమిలో ఇల్లు ఉందని తెలిపారు.

ప్రభుత్వ రోడ్డు స్థలాన్ని ఇద్దరు వ్యక్తులు కబ్జా చేశారని చెప్పారు. మూడు ఇండ్లు కట్టేందుకు బెస్ మెంట్ పోశారని, దీనిపై 2024 ఏప్రిల్లో అప్పటి కలెక్ట ర్ యాస్మిన్ బాషాకి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని, బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా తహసీల్దార్ ఇరువర్గాలను బైండోవర్ చేసినట్లు తెలిపారు. కాగా.. రోడ్డుపైన బెస్ మెంట్ రాళ్లను తొలగించ లేదని, ఇంకా అవి అట్లనే ఉన్నాయ ని వృద్ధ దంపతులు చెప్పారు. ప్రభుత్వ రోడ్డుపై బండరాళ్లు, మోరం పోసి రాకపోకలు అడ్డుకుం టున్నారని, అలాగే ప్రభుత్వ స్థలానికి బదులుగా తమ పట్టాభూమి ఇవ్వాలని కబ్జాదారులు ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యపై కలెక్టర్ స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని వృద్ధ దంపతులు కోరారు.

# డాక్టర్ డ్రగ్స్ దందా.. హైదరాబాద్‌లో కలకలం

హైదరాబాద్, : వైద్యుడంటే దేవుడని అంటారు. కానీ డాక్టర్ వృత్తికే కలంకం తెచ్చేలా ప్రవర్తించాడో వ్యక్తి. డాక్టర్ అయ్యుండి పాడు పని చేస్తూ పోలీసులకు చిక్కాడు. ముషీరాబాద్‌లో ఓ వైద్యుడి ఇంట్లో డ్రగ్స్ పట్టుబడటం తీవ్ర కలకలం రేపుతోంది. దాదాపు మూడు లక్షల విలువైన డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డాక్టర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. కాగా.. ముగ్గురు యువకులతో కలిసి జాన్ పాల్ అనే డాక్టర్ ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పించి అమ్మకాలు సాగిస్తున్నారు. ముషీరాబాద్‌లో ఓ ఇంట్లో ఉంటూ డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్నాడు. పక్కా సమాచారంతో డాక్టర్ ఇంట్లో సోదాలు జరిపిన ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ బృందానికి భారీగా డ్రగ్స్ లభించింది. వైద్యుడి ఇంట్లో డ్రగ్స్‌ను చూసి ఎక్సైజ్ పోలీసులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

**అసలు విషయం ఇదీ..** కాగా.. ఈజీగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ముగ్గురు స్నేహితులు కలసి డ్రగ్స్ దందా చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన ప్రమోద్, సందీప్, శరత్ అనే యువకులు.. బెంగుళూరు, ఢిల్లీ నుంచి డ్రగ్స్‌ను తీసుకొచ్చి.. డాక్టర్ జాన్‌పాల్ నివాసంలో పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇందుకు డాక్టర్ సహకరించాడు. డాక్టర్ స్వయంగా డ్రగ్స్ వాడటంతో పాటు వాటిని అమ్మకాలు జరుపుతున్నట్లు ఎస్టీఎఫ్ టీం లీడర్ ప్రదీప్ రావు తెలిపారు. డ్రగ్స్ దందాపై సమాచారం అందిన వెంటనే ఎస్టీఎఫ్ ఎస్సై బాలరాజు, కానిస్టేబుల్ విజయ్ కృష్ణ, సిబ్బంది కలిసి డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో సోదాలు నిర్వహించారని.... ఈ సోదాల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడినట్లు ప్రదీప్ తెలిపారు.

# జల్సాలకు అలవాటై... దొంగతనాలు..

- దొంగ నుంచి 9.5 తులాల బంగారం, రెండు బైకులు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి



జల్సాలకు అలవాటై ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తూ బంగారం, బైకులను ఎత్తుకెళ్తున్న నిందితుడిని నార్కట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. నల్గొండ డీఎస్పీ శివరాంరెడ్డి నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్లో అక్టోబర్ 25న మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. మునుగోడు మండలం పులిపలుపుల గ్రామానికి చెందిన బొలుగూరి శివ ఆటో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఈ నెల18న నార్కట్పల్లి మండల పరిధిలోని దాసరిగూడ గ్రామానికి చెందిన ఉప్పల సునీత ఒంటరిగా తన పొలం దగ్గరికి వెళుతుండగా బైక్ పై వచ్చిన శివ ఆమెకు మాయమాటలు చెప్పి మెడలో బంగారాన్ని లాక్కునే ప్రయత్నం చేశాడు. ఆమె ప్రతిఘటించి బం గారాన్ని గట్టిగా పట్టుకొని కేకలు వేసింది. అటుగా వెళుతున్న పోలగాని సైదులు, ఉప్పల మోహన్ రెడ్డి గుర్తించి వెంటనే నిందితుడిని పట్టుకున్నారు. ఎస్సై క్రాంతి కుమార్ బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దర్యాప్తులో నిందితుడు జల్సాలకు అలవాటై దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. నల్గొండ రూరల్ మండలంలోని మీరుగూడెంలో, చర్లపల్లి, మునుగోడు మండలంలోని కల్వలపల్లి, నార్కట్ పల్లి మండలం లోని చెరువుగట్టు జాతరలో, పోతినేనిపల్లి గ్రామంలో దొంగతనాలకు పాల్పడ్డాడు. నిందితుడి నుంచి 9.5 తులాల బంగారం, రెండు బైక్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారుగా రూ.15 లక్షలకు పైగా ఉంటుందని డీఎస్పీ తెలిపారు. కేసును దర్యాప్తు చేసిన సీఐ నాగరాజు, ఎస్ఐ క్రాంతి కుమార్. ఏఎస్ఐ ఆంజనేయులు, సత్యనారాయణ, గిరిబాబు, జవహర్, రమేశ్, జానీ పాషా, కృష్ణ, సురేశ్ గౌడ్ లను ఎస్పీ శరత్ చంద్ర అభినందించారు.

# అయోమయంలో బీఆర్ఎస్ నేతలు : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## హరీశ్ కొత్త పార్టీ.. కవిత వేరు కుంపటి

బీఆర్ఎస్‌లో కీలకంగా ఉన్న హరీశ్‌రావు కొత్త పార్టీ కోసం చూస్తున్నారని, కవిత ఇప్పటికే వేరే కుంపటి పెట్టుకుందని, దాంతో బీఆర్ఎస్ నేతలు అయోమయంలో ఉన్నారని, నిరాశలో కూరుకుపోయి మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పచ్చ కామెర్లోడికి లోకమంతా పచ్చగా కనిపించిందిన్నట్టు.. వారి ప్రభుత్వంలో కాళేశ్వరం, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం, ధరణి, గొర్రెల పంపిణీ సహా అన్ని పథకాల్లో స్కాంలు చేయడంతో ఇప్పుడు ప్రజాప్రభుత్వం చేపట్టిన పనుల్లోనూ వారికి స్కాములే కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఆర్ అండ్ బీ పరిధిలోని పలు రోడ్లను హైబ్రిడ్ యాన్యునిటీ మోడ్ (హ్యామ్)లో అభివృద్ధి చేసి, రహదారులను అద్దంలా మారుస్తామనేసరికి వారి గుండెలు అదురుతున్నాయన్నారు. హ్యామ్ రోడ్లలో రూ.8వేల కోట్ల మేర స్కామ్ జరగబోతోందని, అది హ్యామ్ కాదు పెద్ద స్కామ్ అంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. దానిపై ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి స్పందించారు. హ్యామ్ రోడ్లపై ప్రశాంత్‌రెడ్డి వ్యాఖ్యలు చూస్తుంటే అజ్ఞానంగా ఉన్నాయని, అందుకు విచారిస్తున్నట్టు తెలిపారు.

# 12 వేల ప్రత్యేక రైళ్లు ఎక్కడ..?

## బిహార్ కు వెళ్లే రైళ్ల ఏర్పాట్లపై కేంద్రాన్ని నిలదీసిన రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: పండుగల సీజన్ లో రైళ్ల ఏర్పాట్లపై కేంద్రాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిలదీశారు. ఛత్పండుగ వేళ బిహార్ కు వెళ్లే రైళ్లన్ని నిండిపోయా యని, టికెట్లు దొరకడం అసాధ్యంగా మారిందని తెలిపారు. సురక్షిత ప్రయాణం అనేది హక్కు అని ఫేవర్ కాదని పేర్కొన్నారు. ఈమేరకు అక్టోబర్ 25న ఎక్స్ లో ఆయన పోస్ట్ పెట్టారు. "బిహార్ కు వెళ్లే రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. టిక్కెట్లు దొరకడం అసా ధ్యంగా మారింది. ప్రయాణం అమానవీయంగా మారింది. చాలా రైళ్లు 200 శాతం సామర్థ్యంతో నడుపుతున్నారు. జనం డోర్లు పట్టుకుని వేలాడు తున్నారు. చివరకు రూఫ్ టాప్ పై కూడా ప్రయా ణిస్తున్నారు" అని చెప్పారు. కేంద్రం, బిహార్ లో అధికారంలో ఉన్న డబుల్ ఇంజన్ గవర్నమెంట్ పనితీరుపై కూడా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వి మర్శలు గుప్పించారు. "మీరు చెప్పిన 12,000ప్ర త్యేక రైళ్లు ఎక్కడ? ప్రతి ఏడాది పరిస్థితులు ఎందుకు దారుణంగా మారుతున్నాయి. బిహార్ ప్రజలు ప్రతి సంవత్సరం ఇటువంటి దయనీయ పరిస్థితుల్లో ఎందుకు బలవంతంగా తిరిగి వస్తున్నారు. రాష్ట్రం లో ఉపాధి, గౌరవప్రదమైన జీవితం అందుబాటులో ఉంటే వారు వేల కిలోమీటర్లు ప్రయాణించాల్సిన అవసరం ఉండేది కాదు. వీరు నిస్సహాయ ప్రయా ణికులు మాత్రమే కాదు. ఎన్డీయే మోసపూరిత విధానాలకు నిదర్శనం. సురక్షితమైన ప్రయాణం ఒక హక్కు. ఫేవర్ కాదు" అని పేర్కొన్నారు.

# బతికుండగానే మార్చురీకి..!

- **పేషెంట్ను తరలించిన వైద్యులు, సిబ్బంది**
- **స్వీపర్ గుర్తించడంతో విషయం వెలుగులోకి..**
- **మానుకోట ప్రభుత్వ ఆసుపత్రిలో అమానవీయ ఘటన**



మహబూబాబాద్: బతికుండగానే చనిపోయాడంటూ ఓ రోగిని రాత్రంతా మార్చురీ గదిలో శవాల మధ్యలో స్ట్రక్చర్ పై భద్రపరిచి గదికి తాళం వేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా మానుకోట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చోటుచేసుకుంది. చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామానికి చెందిన వెల్లి రాజు అనే బాధిత రోగి కిడ్నీ సంబంధిత సమస్యతో బాధ పడుతుండగా మానుకోట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించు కుందామని వెళ్లాడు. అతనికి ఆధార్ కార్డు లేకపోవడంతో సిబ్బంది అడ్మిట్ చేసుకోలేదు. దీంతో బాధిత రోగి ఆరోగ్యం నీరసించి స్పృహ కోల్పోయాడు. దీంతో మృతి చెందాడని భావించిన ఆసుపత్రి సిబ్బంది గుర్తు తెలియని శవంగా భావించిన వైద్యులు, సిబ్బంది నిన్న రాత్రి మార్చురీ గదిలో స్టక్చర్ పై భద్రపరిచి ఆ గదికి తాళం వేశారు. తెల్ల వారుజామున గదిని శుభ్రం చేద్దామని వెళ్లిన స్వీపర్ కు బాధిత రోగి ఏడుస్తూ కనపడడంతో ఒక్కసారిగా భయభ్రాం తులకు గురై వెంటనే ఉన్నతాధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. తీరిగ్గా తేరుకున్నా ఆసుపత్రి వైద్యులు బాధిత రోగిని మార్చురీ నుంచి బయటకు తీసుకువచ్చి రికార్డులో నమోదు చేసి ఏఎంసీ లో అడ్మిట్ చేశారు. నిత్యం పర్యవేక్షణ లేక పోవడంతోనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని పేద గిరిజన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా అడ్మిట్ రికార్డ్, డెత్ రికార్డు ఇవ్వడానికి ఆసుపత్రి యాజమాన్యం నిరాకరిస్తుంది.

# జంగల్ రాజ్తో అలర్ట్ గా ఉండండి

- తెలివిగా ఓటేయండి.. అభివృద్ధినే ఎంచుకోండి
- బిహార్ ప్రజలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సూచన
- రాహుల్ గాంధీ ఎన్ని ర్యాలీలు చేసినా చొరబాటుదారులను ఏరేస్తం
- ఆర్జేడీ పాలనలో హత్యలు, దోపిడీలు.. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో నేరాలు తగ్గుముఖం
- బిహార్ ను మోదీ, నితీశ్ మాత్రమే అభివృద్ధి చేయగలరని వెల్లడి






పాట్నా: బిహార్ ప్రజలు జంగల్ రాజ్ (ఆటవిక పాలన) పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా సూచించారు. రాష్ట్రంలో అభివృద్ధి కావాలా? లేక ఆటవిక పాలన కావాలా? అనేది ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయని చెప్పారు. అక్టోబర్ 25న బిహార్లోని ఖగారియా జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు తెలివిగా ఓటే యాలని, అభివృద్ధినే ఎంచు కోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "మీకు మళ్లీ జంగల్జ్ కావాలా? లాలూ రబ్రీ సర్కారు గనుక వస్తే.. దాంతోపాటే జంగల్ రాజ్ వస్తుంది. ఒకవేళ ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడితే దేశమంతటా అభివృద్ధి చెందిన బిహార్ గా గుర్తింపు పొందు తుంది" అని పేర్కొన్నారు. బిహారు నక్సలిజం నుంచి విముక్తి చేసేందుకు తాము పనిచేశామని చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థను ప్రధాని నరేంద్ర మోదీ.. 11వ స్థానం నుంచి నాలుగో స్థానానికి తీసుకెళ్లారని, 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుం దని తెలిపారు. విదేశీ కుట్రలనుంచి దేశాన్ని భద్రంగా కాపాడే కెపాసిటీ ఒక్క మోదీకే ఉందన్నారు.

**చొరబాటుదారులకు రాహుల్ సపోర్ట్** : లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రాష్ట్రంలో చొరబాటుదారులకు సపోర్ట్ చేస్తున్నారని అమిత్ షా ఆరోపించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ను ఇండియా బ్లాక్ వ్యతిరే కించిందని మండిపడ్డారు. "చొరబాటుదారులను కాపాడేందుకు రాహుల్ గాంధీ ఎన్ని యాత్రలైనా చేసుకోనివ్వండి. ఏం చేసినా.. వారిని ఆయన రక్షిం చలేరు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తిస్తం. ఓటరు జాబితా నుంచి పేరును తొలగించి వారి స్వదేశానికి పంపిస్తం" అని పేర్కొన్నారు. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కేవలం తన కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించారని, వారివి వార సత్వ రాజకీయాలని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నీతీశ్ కుమార్ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని చెప్పారు. ఆర్జేడీ పాలనలో హత్యలు, దోపిడీలు యథేచ్ఛగా జరిగాయని, కానీ.. ఎన్డీయే హయాంలో నేరాల సంఖ్య పూర్తిగా తగ్గాయని తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రజలు జంగల్ రాజ్ తిరిగి రావాల కోరుకోవడం లేదని అమిత్ షా అన్నారు.

# తెలంగాణ లో ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు

- **అదే నెల 3 నుంచి ప్రాక్టికల్స్** • **నవంబర్1 నుంచి ఫీజు స్వీకరణ**
- **వచ్చే ఏడాది నుంచి పరీక్షల్లో భారీగా సంస్కరణలు**
- **వివరాలు వెల్లడించిన ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ**






వచ్చే ఏడాది ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతా యని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. మార్చి 18 వరకూ పరీక్షలు కొనసాగుతాయని చెప్పారు. ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవు తాయని వెల్లడించారు. నవంబర్ 1 నుంచి ఎగ్జామ్ ఫీజు చెల్లింపుల ప్రక్రియ షురూ అవుతుందని పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి పరీక్షల విధానంలో భారీ సంస్కరణలు తీసుకొస్తున్నట్టు తెలిపారు. అక్టోబర్ 25న హైదరాబాద్ నాంపల్లిలోని ఇంటర్ బోర్డు ఆఫీసులో ఎగ్జామినేషన్ కంట్రోలర్ జయప్రదబాయితో కలిసి మీడియాతో మాట్లాడారు. వచ్చే విద్యాసంవత్సరంలో ఇంటర్లో ని అన్ని సబ్జెక్టుల సిలబస్లోలో మార్పులు చేస్తున్నట్టు చెప్పారు. మ్యాథ్స్, ఫిజిక్స్, బాటనీ, జువాలజీ తదితర సబ్జెక్టులను 2013–14లో మార్చినట్టు వెల్లడించారు. 2019లో హ్యూమానిటీస్, 2021లో ఫస్ట్ లాంగ్వేజీ, 2018లో సెకండ్ లాంగ్వేజీ, 2020లో తెలుగు సబ్జెక్టు సిలబస్లో మార్పులు చేసినట్టు తెలిపారు. ఎస్సీఈఆర్టీ నిబంధనలకు తగ్గట్టుగా మళ్లీ వచ్చే విద్యాసంవత్సరంలో అన్ని సబ్జెక్టుల సిలబస్లో మార్పులు చేస్తున్నామని వివరించారు. సబ్జె క్ట్ ఎక్స్పర్ట్ ద్వారా 40 రోజుల్లోనే ఈ ప్రక్రియను పూర్తిచేస్తామన్నారు.

**ఏప్రిల్ నెలాఖరులోగా పుస్తకాలు సిద్ధం** : వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించిన కొత్త పాఠ్యపుస్తకాలను వచ్చే ఏడాది ఏప్రిల్ నెలాఖరులోగా మార్కెట్లో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు కృష్ణ ఆదిత్య తెలిపారు. పుస్తకాల్లో క్యూఆర్ కోడ్, డిజిటల్ కంటెంట్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి అన్నిసబ్జెక్టుల్లో ఇంటర్నల్ మార్కుల విధానం అమలు చే స్తున్నామని వివరించారు. ప్రతి సబ్జెక్టులో 80శాతం థియరీ, 20 శాతం మార్కులు ఉంటాయన్నారు. అకౌంటెన్సీలో కొత్త కోర్సును తీసుకొస్తున్నామని, ఎంఈసీ గ్రూపు విద్యార్థులకు ప్రత్యేకంగా పేపర్ తయారు చేస్తామని వెల్లడించారు. వచ్చే ఏడాది నుంచి ఫస్టియర్ లోనూ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహి స్తామన్నారు. సీసీ కెమెరాలు ఉన్న ప్రైవేట్ కాలేజీల కుమాత్రమే ప్రాక్టికల్స్ సెంటర్లకు అవకాశం ఇస్తామ ని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మిక్స్డ్ ఆక్యుపెన్సీ సమస్యతో ఇంకా 14 ప్రైవేటు కాలేజీలకు ఇంటర్ బోర్డు గుర్తింపు ఇవ్వలేదని చెప్పారు. వాటిలో 3 వేల మంది విద్యార్థులున్నారని, వారం పదిరోజుల్లోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

# తల్లికి వాగ్దానం.. 150 డిగ్రీలు చదివిన కొడుకు

- **ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, లా వంటి అంశాల్లో మాస్టర్ డిగ్రీలు**
- **1981 నుంచి చదువును ఆపని చెన్నై ప్రొఫెసర్**




ఫైనల్ ఎగ్జామ్స్ అయిపోగానే విద్యార్థులు రిలీఫ్ అయిపోతారు. ఎడ్యుకేషన్ అంతా పూర్తయిపోయిందని అనుకుంటారు. ఏదో ఒక ఉద్యోగం సంపాదించి సెటిల్ అయిపోదామనుకుంటారు. ఓ రెండు, మూడు డిగ్రీలకు మించి పూర్తి చేయరు. అయితే, చెన్నైకి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ వి.ఎన్. పార్థిబన్ 150కి పైగా డిగ్రీలకు సంపాదించారు. తొలిసారి డిగ్రీ చేసినప్పుడు ఆయన అరకొర మార్కులు తెచ్చుకుని జస్ట్ పాస్ మాత్రమే అయ్యారు. అది చూసి ఆయన తల్లి చాలా బాధప డింది.

ఆ క్షణంలో ఆగ్రహానికి గురైన ఆమె పాసవ్వడం కాదు.. మంచి మార్కులు తెచ్చుకోవాలని కాస్త గట్టిగా చెప్పింది. దీంతో ఆయన టాప్ ర్యాంక్ వచ్చేలా మార్కులు తెచ్చుకుంటానని తల్లికి వాగ్దానం చేశారు. ఇక అప్పటి నుంచి మొదలైన ఆసక్తిని ఇప్పు టికి కంటిన్యూ చేస్తునే ఉన్నారు. ఆయన 1981నుంచి ఇప్పటి వరకు చదువుని ఆపలేదు. ఒక పరీక్ష లో మంచి మార్కులు తెచ్చుకోవాలన్న కోరిక కాస్త.. తరగని జ్ఞాన దాహంగా మారిపోయింది. అప్పటి నుంచి ఆయన ఏకంగా 150కి పైగా డిగ్రీలు, డిప్లొ మాలు పూర్తి చేశారు. ఆయన ఎకనామిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్, లా వంటి అంశాల్లో చాలా మాస్టర్ డిగ్రీలు పొందారు. అన్నింటికంటే ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. ఆయన ఏకంగా 12 ఎంఫిల్ డిగ్రీలను కలిగి ఉన్నారు. ప్రస్తుతం ఆయన నాలుగో పీహెచ్ డీని పూర్తి చేస్తున్నారు. మరి ఇన్ని డిగ్రీలు పూర్తి చేయడం కోసం ఆయన తన జీతంలో దాదాపు 90% విద్యకే ఖర్చు చేశారు. ఆయన 1982లో తన బోధనా వృత్తిని ప్రారంభించారు. ప్రస్తుతం చెన్నైలోని ఆర్కేఎం వివేకానంద కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నా రు. తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు ఆయన చదువుతూనే ఉంటారు. దశాబ్దాలుగా ఇదే అలవా టును కొనసాగిస్తున్నారు.

# కాంగ్రెస్ పాలనలో ఉద్యోగ అవకాశాలు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్, : ఉద్యోగాలు రావాలంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని ఉద్యమాలు చేశామని, ఇప్పుడు నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి పాటుపడుతున్నామని చెప్పారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో తెలంగాణ పరిశ్రమలు, డీట్, సింగరేణి కాలరీస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్‌మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో 75వేల ఉద్యోగాలు కల్పించామన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉపాధి కల్పించేందుకు రాష్ట్రంతోపాటు దేశంలో పేరొందిన 275 కంపెనీలను జాబ్ మేళాకు ఆహ్వానించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉన్నాయని గుర్తించి మెగా జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జాబ్ మేళా కొనసాగు తుందన్నారు. గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్రంలోని ప్రముఖ కంపెనీలు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

# కశ్మీరు విలీనం కాకుండా.. పటేల్కు నెహ్రూ మోకాలడ్డు!

- **ఈ తప్పిదానికి దశాబ్దాలు బాధలు పడ్డాం: మోదీ**
- **పటేల్ 150వ జయంతి సందర్భంగా నివాళి**




ఏక్తా నగర్ (గుజరాత్): దేశ విభజన పాపం కాంగ్రెస్దేనని ప్రధాని మోదీ ధ్వజ మెత్తారు. కశ్మీరును భారత్లో విలీనం చేయకుండా నాటి ఉపప్ర ధాని, హోంమంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ను ప్రథమ ప్రధాని నెహ్రూ అడ్డుకున్నారని ఆక్షేపించారు. పటేల్ 150వ జయంతినాడు 'జాతీయ ఏకతాదినం' సందర్భంగా అక్టోబర్ 31న గుజరాత్ లోని ఏక్తె విగ్రహం వద్ద మోదీ ఆయనకు నివాళులు అర్పించి మాట్లాడారు. కాంగ్రెస్ చేసిన తప్పిదానికి దశాబ్దాలపాటు దేశం మూల్యం చెల్లించాల్సి వచ్చిందన్నారు. "దేశాన్ని మాత్రమే గాక వందేమాతరం గీతాన్ని సైతం ఆ పార్టీ చీల్చింది. మతప్రాతిపదికన అందులోని ఓ భాగాన్ని తొలగిం చింది. బ్రిటిషర్లు వందేమాత్రం నినాదాన్ని అణచివేసేందుకు తీవ్రంగా ప్రయత్నించి విఫలమయ్యారు. కానీ ఆ పాటను తొక్కిపెట్టడంలో కాంగ్రెస్ విజయం సాధించింది' అన్నారు. జాతీయ ఏకతాదినం సంద ర్భంగా ప్రతి చొరబాటుదారునూ తరిమివేయాలని ప్రజలు ప్రతినబూనా లని పిలుపిచ్చారు. మావోయిజాన్ని కూకటివేళ్లతో పెకలించేదాకా తన ప్రభుత్వం విశ్రమించదన్నారు. సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్ర పతి, పలువురు ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పించారు.

# హైదరాబాద్లో డ్రగ్స్ పార్టీపై డీసీపీ రియాక్షన్..

హైదరాబాద్, : నగరంలోని గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలో ఎస్ఎం లగ్జరి గెస్ట్ రూమ్, కో లివింగ్ గెస్ట్ రూమ్లో జరుగుతున్న డ్రగ్స్ పార్టీని ఎస్వోటీ పోలీసులు భగ్నం చేశారు. భారీగా డ్రగ్స్ను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై మాదాపూర్ అదనపు డీసీపీ ఉదయ్ రెడ్డి (%ఈపుఆ ఏఖిబిగి ఫ్త్రలిఖిఖిగి%) మీడియాతో మాట్లాడుతూ.. మాదాపూర్ ఎస్ఓటీ గచ్చిబౌలి పోలీసులు ఎస్ఎం కో లివింగ్ హాస్టల్లో రైడ్ నిర్వహించారని తెలిపారు. కో లివింగ్ హాస్టల్లో తేజ కృష్ణ, లోకేష్ రెడ్డి వద్ద డ్రగ్స్ లభించాయని చెప్పారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు మరో నలుగురు.. హోటల్ నైట్ ఐలో దొరికారన్నారు. వారిని అదుపులోకి తీసుకున్నామని.. వారి వద్ద కూడా డ్రగ్స్ లభించినట్లు తెలిపారు. మొత్తం ఈ కేసులో 13 మందిని అరెస్ట్ చేశామని.. మరో ఆరుగురు పరారీలో ఉన్నట్లు చెప్పారు.

అరెస్ట్ అయిన వారిలో ఆరుగురు ఫెడ్లర్లు, ఐదు మంది కన్స్యూమర్లు ఉన్నారన్నారు. బెంగళూరులో ఉంటున్న ఇద్దరు నైజీరియన్ల నుంచి తేజ కృష్ణ డ్రగ్స్ కొనుగోలు చేశారని డీసీపీ వెల్లడించారు. ప్రస్తుతం ఇద్దరు నైజీరియన్లు పరారీలో ఉన్నారని... వారిని త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకు వచ్చి తేజ లోకల్గా ఉన్న యువత, స్టూడెంట్లకు అమ్ముతారన్నారు. ఇప్పటివరకు అన్ని లావాదేవీలు కలెక్ట్ చేశామని.. నిందితులు రిమాండ్ చేసినట్లు చెప్పారు.

పట్టుబడ్డ తేజ కృష్ణ ఆర్కిటెక్ట్ అని.. కడపకు చెందిన వ్యక్తిగా తెలిపారు. మొత్తం ఈ కేసులో 19 మంది ఉన్నారు..వారి 9 మంది ఫెడ్లర్లు ఉన్నారన్నారు. పరారీలో ఉన్నవారిలో నలుగురు ఫెడ్లర్లు ఉన్నారని చెప్పారు. తేజ కృష్ణపై గతంలో మూడు ఎన్డీపీఎస్ కేసులు ఉన్నాయని డీసీపీ ఉదయ్ రెడ్డి వెల్లడించారు.

# మానవ ఎముకల్లోనూ మైక్రో ప్లాస్టిక్స్!

## బోన్ మ్యారోలో తొలిసారి గుర్తించిన బ్రెజిల్ సైంటిస్టులు



తినే తిండి తాగే నీరు పీల్చే గాలి ద్వారా ఇప్పటికే మనిషి శరీరంలోని అనేక అవయవాల్లోకి ప్రవేశించి తిష్ట వేస్తున్న ప్లాస్టిక్ భూతం.. తాజాగా ఎముకల్లోనూ బయటపడింది. తొలి సారిగా మనిషి ఎముక మజ్జ (బోన్ మ్యారో) లోనూ మైక్రోప్లాస్టిక్స్ ఆనవాళ్లు ఉన్నట్టుగా బ్రెజిల్ సైంటిస్టులు గుర్తించారు. సుమారు 5మిల్లీమీటర్ల కంటే తక్కువ సైజులో ఉండే మైక్రో. నానో ప్లాస్టిక్ కణాలు రక్త ప్రవాహం ద్వారా ఎముక మజ్జలోకి చే రుతున్నాయని, తద్వారా బోన్ మ్యారోపనితీరుకు ఆటంకం కలిగిస్తున్నాయని కనుగొన్నారు. దీంతో ఎముకలు పటుత్వం కోల్పోవడం, విరిగినప్పుడు తిరిగి పెరగకపోవడం, కీళ్ల వ్యాధుల తోపాటు రక్త హీనతకు దారి తీస్తోందని వారు హెచ్చరించారు. బ్రెజిల్ లోని 'స్టేట్ యూనివర్శిటీ ఆఫ్ కాంపినాస్' మెడికల్ సైంటిస్ట్ రోడ్రిగో బ్యూనో డీ ఒలివిరానే తృత్వంలోని బృందం ఈ మేరకు 'ఆస్టియోపోరో సిస్ ఇంటర్నేషనల్' జర్నల్ లో ప్రచురితమైన 62 ఆర్టికల్స్ ను అధ్యయనం చేసి ఇటీవల నివేదికను సమర్పించింది.

**గట్టి ఎముకలు చిత్తవుతున్నయ్..** ఎముక మజ్జలోకి చేరే మైక్రోప్లాస్టిక్స్ ఎముకలను బలహీన పరుస్తుందని ఈ రీసెర్చ్ లో తేలింది. మె క్రోప్లాస్టిక్స్ ఎముకలు, మృదులాస్థి, వెన్నుపూసల మధ్య ఉండే డిస్క్ లలో సైతం పేరుకుపోవడంతో పాటు ఎముక మజ్జలోని మూలకణాల పనితీరుకు ఆటంకం కలిగిస్తాయని తేల్చారు. ఈ మైక్రోప్లాస్టి క్స్ ముఖ్యంగా ఎముక కణజాలాన్ని విచ్ఛిన్నం చేసే ఆస్టియోక్లాస్ట్ ల ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయని,దీనివల్ల ఎముకలు బలహీనపడి, సులభంగా విరి గిపోయే ప్రమాదం (బోలు ఎముకల వ్యాధి లేదా ఆస్టియోపోరోసిస్) పెరుగుతుందని వెల్లడైంది. జంతువులపై జరిపిన ఈ రీసెర్చ్ లో మైక్రోప్లాస్టి క్స్ వల్ల ఎముకలు పటుత్వాన్ని కోల్పోవడం. వాపు రావడం, పెరుగుదల లోపించడం, ఎముకలకు పగుళ్లు రావడం, కీళ్ల వ్యాధులు, రక్త హీనత వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలు వస్తాయని ఈ పరి శోధనలో సైంటిస్టులు గుర్తించారు.

**త్వరగా దరిచేరుతున్న వృద్ధాప్యం..** ఎముకల్లో చేరే మైక్రోప్లాస్టిక్స్ ఎముకలను బల హీనపర్చడం వల్ల వృద్ధాప్య లక్షణాలు కూడా త్వరగా వస్తాయని ఈ రీసెర్చ్ లో వెల్లడైంది. ఈ మైక్రోప్లాస్టిక్స్ ఎముక కణాల జీవశక్తిని దెబ్బతీసి, వాటి వృద్ధాప్య ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు తేలింది. దీనివల్ల కణాల ఉత్పత్తి తగ్గిపోయి వాటి పునరుత్పత్తి సామర్థ్యాన్ని తొందరగా కోల్పోతాయి. అలాగే, మైక్రోప్లాస్టిక్స్ ఆస్టియోక్లాస్ట్ ల ఉత్ప తిని ప్రేరేపిస్తాయి. దీనివల్ల ఎముకల విచ్ఛిన్నం. ఎముకల నిర్మాణం కంటే వేగంగా జరుగుతుం ది. ఫలితంగా ఎముకలు బలహీనపడి, బోలు ఎముకల వ్యాధి (ఆస్టియోపోరోసిస్) వంటి సమ స్యలు చిన్న వయసులోనే వచ్చే ప్రమాదం ఉంది. సాధా రణంగా వయసు పెరిగే కొద్దీ హార్మోన్లలో మార్పుల వల్ల ఎము కలు బలహీనపడతాయి. కానీ ఇప్పుడు మైక్రోప్లాస్టిక్స్ వల్ల కలిగే అదనపు కణఒత్తిడి కారణంగా ఎముకలు బలహీనమయ్యే ప్రక్రి య మరింత స్పీడ్ జరుగుతుందని సైంటి స్టులు కనుగొన్నారు.

**ప్లాస్టిక్ వాడకం తగ్గించడమే మార్గం..** ప్రపంచవ్యాప్తంగా ఆస్టియోపోరోసిస్ సంబంధిత ఫ్రాక్చర్లు 2050 నాటికి రెట్టింపు అవుతాయని అంచనా. ఇలాంటి పరిస్థితుల్లో ఈ మైక్రోప్లాస్టిక్స్ ఎముకల వ్యాధులకు ఎలా కారణమవుతాయో బాగా అర్థం చేసుకోవడానికి మరిన్ని పరిశోధనలు అవసరమని నిపుణులు: అభిప్రాయపడుతున్నారు. అలాగే, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా మైక్రోప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించవచ్చని,

ప్లాస్టిక్కు బదులుగా ఎకో ఫ్రెండ్లీ వస్తువులే వాడితే సమస్యను కొంతమేర తగ్గించవచ్చని చెబుతున్నారు. ప్రభుత్వాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై సంపూర్ణ నిషేధం విధించి, వ్యర్థాల నిర్వహణను పటిష్టం చేయాలని అంటున్నారు. పరిశ్రమలు ప్లాస్టిక్ కు బదులు ఎకో ఫ్రెండ్లీ, ప్యాకేజింగ్ ను ఎంచుకుని, తమ ఉత్పత్తుల ద్వారా మైక్రోప్లాస్టిక్స్ విడుదల కాకుండా చూడాలని, ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజల కృషితోనే ప్లాస్టిక్ కు చెక్ పెట్టొచ్చని సూచిస్తున్నారు.

**వారానికి 5 గ్రాముల మైక్రోప్లాస్టిక్స్ శరీరంలోకి..** మనం రోజూ ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులు, దుస్తులు, ఫర్నిచర్, కారు టైర్లు, ఇతర వస్తువుల నుంచి సూక్ష్మ ప్లాస్టిక్ కణాలు విడిపోయి గాలిలో కలుస్తాయి. ఇవి మనం తాగే నీటిలో, తినే ఆహారంలో కలిసిపోయి, మనం శ్వాస తీసుకు న్నప్పుడు, తింటున్నప్పుడు తాగుతున్నప్పుడు శరీరంలోకి ప్రవేశిస్తాయి. ప్రతి మనిషి శరీరం లోకి వారానికి దాదాపు 5 గ్రాముల మైక్రోప్లాస్టిక్ కణాలు ప్రవేశిస్తున్నాయని అంచనా. ఐదు మిల్లీ మీటర్ల కన్నా తక్కువ సైజులో ఉండే ఈ మైక్రో భూతం పేగుల ద్వారా రక్తంలోకి, రక్త ప్రవాహం ద్వారా శరీరంలోకి చేరుతోంది. ఇప్పటికే ఊపి రితిత్తులు, కిడ్నీలు, లివర్, మెదడు వంటి కీలక భాగాల్లోకి సైతం మైక్రోప్లాస్టిక్స్ చేరుతున్నట్టు పరి శోధనల్లో తేలింది. ఇటీవలే ఓ రీసెర్చ్ లో తల్లిపాల లో సైతం మైక్రోప్లాస్టిక్స్ ఆనవాళ్లను గుర్తించారు.

తాజాగా ఎముక మజ్జలోనూ వీటి ఆనవాళ్లను గుర్తించడం మరింత ఆందోళనకరంగా మారింది.

# గురుకుల పాఠశాలలో బాలిక బలన్మరణం, ట్రాక్టర్లో మృతదేహం తరలింపు వివాదం



తెలంగాణా హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలంలోని వంగర (పీవీ రంగారావు) బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని ఆత్మహత్య కలకలం రేపింది. దీపావళి సెలవులకు ఇంటికి వెళ్లి, తిరిగి పాఠశాలకు వెళ్లిన బిడ్డ అనూహ్యంగా కన్నుమూయడం ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. స్కూలు ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ తననువేధిస్తున్నారని తల్లిదండ్రులతో ఫోన్ ద్వారా మొరపెట్టుకుంది. తనను ఇంటికి తీసుకెళ్లాలని కన్నీటితో వేడుకున్న కొంతసేపటికే ఆమె వసతి గృహంలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. బాధిత బాలికను హుజురాబాద్ మండలం, రంగాపూర్కు చెందిన పదవ తరగతి విద్యార్థిని వనం శ్రీవర్ష (14)నిగా గుర్తించారు. అక్టోబర్ 23న దీపావళి సెలవుల తర్వాత శ్రీవర్ష పాఠశాలకు తిరిగి వచ్చింది. అయితే ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ వేదింపులే కారణంగా తమ కుమార్తె శ్రీవర్ష ఆత్మహత్యకు పాల్పడిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో వస్తువులు దొంగతనంచేసిందని ఆమెపై తప్పుడు ఆరోపణలతో వేధించారని కుటుంబం మరికొంతమంది కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. చదువుల్లో రాణిస్తూ, అత్యుత్తమ విద్యార్థినిగా ఇటీవల జిల్లా కలెక్టర్ నుండి అవార్డు కూడా అందుకుందని ఆమె సహచరులు, ఇతర మిత్రులు గుర్తు చేసుకున్నారు. అయితే ఆమెకు ఆరోగ్య సమస్యలున్నాయి పాఠశాల అధికారులు సిబ్బంది ఈ ఆరోపణలను ఖండించారు.

# ఆయువు తీస్తున్న 'వాయువు'!

- **2023లో భారత్లో వాయు కాలుష్యంతో 20 లక్షల మంది మృతి**
- **2000 సంవత్సరం నుంచి వాయు కాలుష్య మరణాలు 43 శాతం పెరుగుదల**
- **సంపన్న దేశాలతో పోలిస్తే భారత్లో మరణాల రేటు 10 రెట్లు అధికం**
- **మతిమరుపు సమస్యలకూ కారణమవుతున్న కాలుష్యం**
- **స్టేట్ ఆఫ్ గ్లోబల్ ఎయిర్-2025 అధ్యయన నివేదిక వెల్లడి**



హైదరాబాద్: దేశంలో 2000 సంవత్సరం నుంచి ఇటీవలి కాలం వరకు వాయు కాలుష్యం వల్ల సంభవిస్తున్న మరణాలు 43 శాతం పెరిగాయని తాజా అధ్యయనం వెల్లడించింది. దేశవ్యాప్తంగా 2023లో సంభవించిన దాదాపు 20 లక్షల మరణాలు వాయు కాలుష్యంతో ముడిపడినవేనని తేల్చింది. ఈ మేరకు అమెరికాలోని బోస్టన్ హెల్త్ ఎఫెక్ట్స్ ఇన్ స్టిట్యూట్ (హెచ్ఐ), ఇన్స్టిట్యూట్ ఫర్ హెల్త్ మెట్రిక్స్ ఆం డ్ ఇవాల్యుయేషన్ (ఐహెచ్ఎంఈ) స్టేట్ ఆఫ్ గ్లోబల్ ఎయి 5-2025 పేరుతో నివేదిక విడుదల చేసింది. భారత్లో వాయు కాలుష్య సంబంధ మరణాల రేటు అధిక ఆదాయ దేశాల కంటే దాదాపు 10 రెట్లు ఎక్కువగా ఉందని నివేదిక తెలిపింది. భారత్లో ప్రతి లక్ష మందికి 186 మరణాలు సంభవిస్తుంటే సంపన్న దేశాల్లో ప్రతి లక్ష మందికి 17 మరణాలే సమోదవుతున్నాయని పేర్కొంది. 2023లో సంభవించిన వాయుకాలుష్య సంబంధ మరణాల్లో దాదాపు 89 శాతం గుండె జబ్బులు, ఊపిరితిత్తుల కేన్సర్, డయాబెటీస్ వంటి కారణంగా సంభవించాయి. 2021లో దక్షిణాసియాలో మొత్తం 28 లక్షల మంది వాయు కాలుష్యం బారినపడి మరణిస్తే వారిలో 21 లక్షల మంది భారత్లోనే మరణించారని నివేదిక పేర్కొంది. వాయు కాలుష్యం ఊపిరితిత్తులను దెబ్బతీయడంతోపాటు మెదడు పనితీరును సైతం క్షీణింపజేస్తోం దని ఈ అధ్యయనం తేల్చింది.

**మతిమరుపు కూడా...** వాయుకాలుష్యం కేవలం శ్వాసకోశ, గుండె జబ్బులకే కాకుండా అల్జీమర్స్ వంటి మతిమరుపు సంబంధ మరణాలకు సైతం కారణమవుతున్నట్లు తాజా నివేదికలో వెల్లడైంది. ఒక్క 2023లోనే 6.26 లక్షల మందిలో మతిమరుపుతో ముడిపడిన మరణాలకు వాయు కాలుష్యం కారణమని తేలింది. ఈ అధ్యయనం ద్వారా మతిమరుపు వ్యాధి రావ డంలో వాయుకాలుష్యం సైతం కీలకపాత్ర పోషిస్తోందనే విషయం తొలిసారి తేలింది. ప్రపంచవ్యాప్తంగా వృద్ధులపై అతిసూక్ష్మ రూపాల్లోని (పర్టిక్యులేట్ మ్యాటర్-పీఎం 2.5) కాలుష్యం దీర్ఘకాలిక ప్రభావంతో ఊపిరితిత్తులు, గుండెతో పాటు మెదడుపైనా అధిక ప్రభావం చూపుతున్నట్లు స్పష్టమైంది. సూక్ష్మ రూపాల్లోని కాలుష్య కారకాలు ఊపిరితి త్తుల నుంచి రక్తప్రవాహంలోకి ఎలా ప్రయాణించి మెద దును చేరి దాన్ని ఎలా దెబ్బతీస్తాయో తాజా అధ్యయనం వివరించింది. దీనిప్రకారం కాలుష్య కారకాల్లోని సూక్ష్మ కణాలు తొలుత మెదడు వాపునకు దారితీసి ఆ తర్వాతక్రమంగా మెదడు కణజాలాన్ని దెబ్బతీసి న్యూరాన్లను వేగం గా క్షీణింపజేస్తాయి. ఈ ప్రక్రియ అల్జీమర్స్, వ్యాస్కులర్ డిమెన్షియా ప్రమాదాన్ని పెంచుతుంది. ఈ పరిస్థితులు జ్ఞాపకశక్తి, తార్కికతను క్రమంగా కోల్పోయేలా చేస్తాయి. అలాగే వాయుకాలుష్యం వల్ల తలెత్తే మతిమరుపు సమస్య మహిళల్లో ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా 2021 నాటికి 6 కోట్ల మంది మతిమరుపుతో జీవిస్తున్నారని.. ఏటా కోటి కొత్త కేసులు బయటపడుతున్నాయని నివేదిక పేర్కొంది.

**కాలుష్యం తగ్గుదలతో జీవితకాలం పెరుగుదల...** వాయు కాలుష్యాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించుకోవడంతోపాటు ఆరోగ్యకరమైన జీవితకాలం పెంచుకోవచ్చని.. ఇది వాతావరణ మార్పు లను మందగించేలా చేయడంలోనూ దోహదపడుతుందని నివేదిక తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు, విధాన రూపకర్తలకు ఈ అధ్యయన ఆధారాలు మేల్కొలిపేలా ఉప యోగపడతాయని నిపుణులు చెబుతున్నారు.

# తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్!

- కేంద్రానికి ప్రస్తుత సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సిఫార్సు
- నవంబర్ 24న బాధ్యతలు చేపట్టే చాన్స్
- సుమారు 14 నెలల పాటు సీజేఐగా విధులు
- హర్యానా నుంచి ఈ పదవి చేపట్టిన తొలి వ్యక్తిగా ఘనత




భారత దేశ తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కాను న్నారు. ఆయనను ప్రధాన న్యాయ మూర్తిగా నియమించాలని ప్రస్తుత సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ కేంద్ర న్యాయశాఖకు అక్టోబర్ 27న సిఫార్సు చేశారు. దీంతో తదుపరి సీజేఐ నియామక ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. ప్రస్తుత సీజేఐ పద వీకాలం నవంబర్ 23న ముగుస్తుంది. అనంతరం గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ అదే నెల 24న బాధ్యతలు చేపట్టనున్నట్టు తెలుస్తోంది.

ఆయన 2027 ఫిబ్రవరి 9న పదవీ విరమణ చేయనుండగా సుమారు 14 నెలల పాటు సీజేఐగా విధులు నిర్వహిస్తారు. కాగా, హర్యానాలోని హిసార్కు చెందిన సూర్యకాంత్ రోహక్లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి 1984లో డిగ్రీ పూర్తిచేశారు. అదే ఏడాది హిసార్ జిల్లా కోర్టులో లా ప్రాక్టీస్ ప్రారంభిం చి, అనంతరం 1985లో పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేసేం దుకు చండీగఢ్ వచ్చారు. రాజ్యాంగం, సేవలు, సివిల్ చట్టాల్లో విశేష అనుభవం ఉన్న ఆయన 2019 మే నెలలో సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా నియమితుల య్యారు. ప్రస్తుతం కోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్నారు. అయితే హర్యానా నుంచి సీజేఐ అయిన తొలి వ్యక్తిగా సూర్యకాంత్ ఘనత సాధించనున్నారు.

# ధన్-ధాన్య' ద్వారా మూడు జిల్లాల అభివృద్ధి

## మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

నారాయణపేట : కేంద్ర ప్రభుత్వం దేశంలో వెనుకబడిన వంద జిల్లాల్లో ధన్-ధాన్య కృషి యోజన పథకం ఇటీవలే ప్రవేశపెట్టగా, అందులో నారాయణపేట, నాగర్కర్నూల్, జోగుళాంబ గద్వాల జిల్లాలను ఎంపిక చే సిందని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రే య అన్నారు. ఈ జిల్లాలు వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు కె.ర తంగ పాండురెడ్డి షష్టిపూర్తి కార్యక్రమానికి హాజరైన ఆయన స్థానిక అ తిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

దేశ ప్రజల కు దీపావళి కానుకగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించి పేదవారి జీవితా ల్లో వెలుగులు నింపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజ ర్వేషన్ తీసుకురావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. పార్లమెంట్లో చట్టం చే స్తేనే రిజర్వేషన్లు అమ ల వుతాయన్నారు. ఈ చ ట్టం చేయడానికి దేశం లోని అన్ని పార్టీలు మద్ధతు తెలుపాలని కోరారు.

అనంతరం పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగూరావు నామాజీ మాట్లాడుతూ దత్తాత్రే య ఎల్లవేళలా నారాయణపేట జిల్లా ప్ర జలకు, నాయకులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని గుర్తు చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.సత్యయాదవ్, సీనియర్ నాయకులు కొండయ్య తదితరు లు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆర్థిక స్వావలంబన కోసం 'ఎస్ఏహెచ్ఐజీలు'

- **మంత్రి సీతక్క ఆదేశాలతో 'సెర్ప్' కసరత్తు**
- **ఇప్పటికే 50 వేల మంది దివ్యాంగుల గుర్తింపు**
- **వారితో 4800 సంఘాల ఏర్పాటు**
- **దివ్యాంగుల ఆర్థిక స్వావలంబన, గౌరవం పెంపొందించడమే లక్ష్యం**
- **త్వరలో సీఎంచేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభం**

మహిళా స్వయం సహాయక సంఘాల వి జయాన్ని ఆదర్శంగా తీసుకుని, దివ్యాంగుల ఆ ర్థిక స్వావలంబన కోసం తెలంగాణ ప్రభుత్వం మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దివ్యాంగుల కోసం ప్రత్యేక స్వయం సహాయ క సంఘాలను (ఎస్ హెచ్ జీ ఏర్పాటు చేసే ది శగా చర్యలు ప్రారంభించింది. పంచాయతీ రా జ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆదేశా ల మేరకు, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఈ కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టింది. దివ్యాంగులలో ఉన్న ఒంటరితనాన్ని తొలగించి, వారిని సమాజంలో భాగస్వాములు గా నిలబెట్టి, ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ స్వయం సహాయక సం ఘాలు రూపుదిద్దుకుంటున్నాయి.

**4,800 సంఘాలు.. 50 వేల మంది సభ్యులు...** ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 50 వేల మందికి పైగా దివ్యాంగులను గుర్తించారు. వారిచే 4800 సంఘాలను ఏర్పాటు చేసి సభ్యులుగా చేర్పించాలని అధికారులు భావిస్తు న్నారు. గ్రామాల్లో మహిళా సమాఖ్యల ద్వారా దివ్యాంగుల సమాచారాన్ని సేకరిస్తున్నారు. వీలైనంత మేర అర్హులను గుర్తించిన తర్వాత, దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలను అధికారికంగా ప్రకటించనున్నారు.

**మహిళా నాయకత్వానికి ప్రాధాన్యత :** దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల్లో మహిళలతో పాటు పురుషులు కూడా సభ్యులు గా చేరవచ్చు. అయితే, మహిళా సాధికారతను ప్రోత్సహిస్తూ, సంఘాల్లో అధ్యక్షులుగా మహి కలే ఉండేలా నిబంధనలు రూపొందించారు. దీని ద్వారా మహిళా దివ్యాంగుల నాయకత్వం బలోపేతం అవుతుంది.

**ఆర్థిక స్వావలంబన దిశగా కీలక అడుగులు :** ఈ సంఘాల ద్వారా సభ్యులు చిన్నతరహా వ్యాపారాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు పొందే అవకాశాలు కల్పిస్తారు. అలాగే, బ్యాంకు లింకేజీ సౌకర్యం ద్వారా రుణ సదుపాయాలు, ఆదాయ వృద్ధికి తోడ్పడే ఆర్థిక సహకారం కూడా అందిస్తారు. త్వరలో మహిళా సంఘాల తరహాలోనే దివ్యాం గుల సంఘాల ఖాతాల్లో రివాల్వింగ్ ఫండ్ జమ చేయడానికి సెర్ప్ కసరత్తు మొదలు పెట్టింది.

**సీఎం చేతుల మీదుగా ప్రారంభం:** మంత్రి సీతక్క ఆదేశాలతో క్షేత్ర స్థాయి అధ్యయనం పూర్తి చేసిన సెర్ప్, త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల ఏర్పాటు కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారం భించేందుకు సన్నాహాలు చేస్తోంది.

**రాష్ట్రంలో ఐఎంఎస్ సక్సెస్ :** తెలంగాణాలో మహిళా స్వయం సహాయక సంఘాల సక్సెస్ కు ఆదర్శంగా నిలిచిన ఇంది రా మహిళా శక్తి (ఐఎంఎస్) కార్యక్రమం ద్వా రా ఇప్పటికే

రాష్ట్ర మహిళలు ఎన్నో రంగాల్లో రాణిస్తున్నారు. ప్రతి ఏడాది రూ.25 వేల కోట్లకు పైగా బ్యాంకు రుణాలు పొందుతున్న ఈ సం ఘాలు, సకాలంలో వడ్డీలు చెల్లిస్తూ ఆర్థిక క్రమ శిక్షణకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

ప్రమాద బీమా, లోన్ బీమా వంటి పథకాలతో పాటు మ హిళలకు ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తోంది. దీంతో మహిళలు ఇప్పుడు సోలా ర్ పవర్ ప్లాంట్లు, ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బంకుల నిర్వహణ వంటి వినూత్న వ్యాపారాల్లో ముందంజ వేస్తున్నారు.

**దయ కాదు, సమానత్వమే మాలక్ష్యం :మంత్రి సీతక్క** తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల ఎస్ హెచ్ జీల ద్వారా దివ్యాంగులు కూడా ఇతరుల మాదిరిగా ఆర్థికంగా ఎదిగి సమాజంలో గౌరవ ప్రదమైన స్థానం సంపాదిస్తారని మంత్రి సీతక్క విశ్వాసంవ్యక్తం చేశారు. దివ్యాంగులు తమ సొంత ప్రతిభ, కృషి, పట్టుదలతో జీవితాన్ని నిర్మించుకునే దిశగా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటవుతున్న దివ్యాంగుల స్వ యం సహాయక సంఘాలు నైపుణ్యాభివృద్ధి కార్య క్రమాలు, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు వేది కవుతాయని సీతక్క ఆశాభావం వ్యక్తం చేశారు. దివ్యాంగుల్లో ఆర్థిక స్వావలంబనతో పాటు సామాజి గౌరవం పెంపొందించడమే తమ లక్ష్యమని, ఈ దిశగా ప్రభుత్వం సమగ్ర ప్రణాళికను అమలు చేస్తోందని తెలిపారు.

# శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయ్...

- **రాష్ట ప్రజలకు రక్షణ లేకుండాపోతున్నది:బండి సంజయ్**
- **పోలీసులపైనే హత్యాయత్నం చేస్తున్నరు**
- **రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్**



రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణి స్తున్నాయని, ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఎంఐఎంకు చెందిన రౌడీషీటర్లు.. పోలీసులపై హత్యా యత్నం చేసే స్థాయికి పెట్రేగి పోతున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చేష్టలుడిగి చూస్తున్నదన్నారు. జూబ్లీహిల్స్ లో ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం కాళ్లు పట్టుకునే స్థాయికి కాంగ్రెస్ దిగ జారిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోకి రావాలంటే యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపా దం మోపాలని డిమాండ్ చేశారు. సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు దేశవ్యాప్తంగా కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యం లో కరీంనగర్ లోని 'మేరా యువ భారత్' ఆఫీస్లో అక్టోబర్ 27న బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.

**యూపీ సర్కార్ను స్ఫూర్తిగా తీసుకోవాలి..** మొన్న నిజామాబాద్ లో మజ్లిస్ రౌడీషీటర్ కానిస్టే బుల్ ను చంపేశాడు. నిన్న హైదరాబాద్ నడిబొడ్డున డీసీపీ చైతన్య, కానిస్టేబుల్ పై ఎంఐఎం రౌడీషీటర్ హత్యాయత్నం చేసినా దిక్కులేదు. గో రక్షకులపై కాల్పులు జరిపి చంపేందుకు యత్నిస్తున్నారు. యూపీ ప్రభుత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని రౌడీషీటర్ల పై ఉక్కుపాదం మోపాలి. రాష్ట్ర మంత్రులు.. మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకుని ఇబ్బందిపెడ్తున్నరు. వెంటనే ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి విచారణ జరిపి నివేదిక తెప్పించుకోవాలి. అలాంటి మంత్రులను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి"అని బండి సంజయ్ డిమాండ్ చేశారు. పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదని, తెలంగాణను పాకిస్తాన్ లో కలపాలని లేదా ముస్లిం దేశంగా మా ర్చాలని ఆనాడు నిజాం రాజు కుట్రలు చేసిండని గుర్తు చేశారు. సమావేశంలో మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి, రెడ్డబోయిన గోపి పాల్గొన్నారు.

# 9 రాష్ట్రాలు, 3 యూటీల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం

- **2026 ఫిబ్రవరి 7వరకు కొనసాగనున్నడ్రైవ్**
- **51 కోట్ల ఓటర్లను కవర్ చేయనున్న ఈసీ**
- **ప్రకటించిన సీఈసీ జ్ఞానేష్ కుమార్**
- **బిహార్లో ఎస్ఐఆర్ సక్సెస్ అయిందని వెల్లడి**



రెండో దశలో భాగంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ నిర్వహించనున్నట్టు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. ఢిల్లీలో అక్టోబర్ 27న జరిగిన మీడియా సమావేశంలో ఆయన దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ మంగళవారం ప్రారంభమై వచ్చే ఏడాది ఫిబ్రవరి 7వరకు కొనసాగనుంది. ఈ డ్రైవ్లో భాగంగా కొత్త ఓటర్లను లిస్టులో చేర్చడం, తప్పులను సరిదిద్దడం వంటివి చేయనున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టే 9 రాష్ట్రాలు, 3 యూటీల్లో ఓటర్ల జాబితాను ఈసీ స్థంబింప జేసింది. ఎస్బీఆర్ నిర్వహించే వాటిలో పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, తమిళనాడు,కేరళ, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, గోవా, గుజరాత్, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్, లక్షద్వీప్ ఉన్నాయి. నవంబర్ 4న గణన ప్రక్రియ ప్రారంభమవుతుందని, దాదాపు 51 కోట్ల మంది ఓటర్లను కవర్ చేస్తుందని ఈసీ తెలిపింది.

**బిహార్లో తొలి దశ సక్సెస్:** ఈసీ బీహార్లో మొదటి దశ ఎస్బఆర్ విజయవంతంగా పూర్తి అయిందని జ్ఞానేష్ కుమార్ తెలిపారు. ఆ రాష్ట్రంలో 7.42 కోట్ల ఓటర్లతో తుది జాబితాను ప్రకటించామన్నారు. దీంతో ప్రక్రియ ముగిసిందని దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృత జ్ఞతలు తెలిపారు. బీహార్లో ఓటర్ల భాగస్వామ్యం ఆదర్శపా యంగా ఉందని ఇది ఇతర రాష్ట్రాలకు మార్గ నిర్దేశం చేస్తుందని కొనియాడారు. దేశంలో చివరిసారిగా ఓటర్ల జాబితా సవరణ 21 ఏళ్ల క్రితం నిర్వహించినట్టు గుర్తు చేశారు. గతంలో 1951-2004 మధ్య ఎనిమిది సార్లు ఎస్ఆర్ జరగగా 2002-2004 మధ్య చివరి ఎస్ఐఆర్ చేపట్టారు. అర్హత కలిగిన ఓటర్లను చేర్చి, అర్హులు కాని వారిని ఓటరు జాబితా నుండి తొలగించడమే ఎస్ఐఆర్ లక్ష్మమని నొక్కిచెప్పారు. ఎన్నికలకు ముందు ఎస్ఐఆర్ నిర్వహించడం ఎంతో కీలకమని స్పష్టం చేశారు. మే 2026 నాటికి ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలపై దృష్టి సారించామని తెలిపారు. ఎస్బీఆర్ టైంలో ఆధార్ కార్డును రుజువుగా అందించొచ్చని, కానీ అది పౌరసత్వానికి రుజువు కాదని చెప్పారు.

**బహిరంగ ఓటు చోరీ: కాంగ్రెస్** : ఈసీ నిర్వహించే ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ఈసీ ఓటు చోరీ ఆటను అమలు చేస్తోందని ఆరోపించింది. ఈసీ ప్రస్తుతం 12 రాష్ట్రాలు, యూటీల్లో ఓటు చోరీ ఆట అడబోతు న్నది. బీహార్లో ఎస్బఆర్ చేపట్టి 69 లక్షల ఓట్లను తొలగించారు. ఇప్పుడు 12 రాష్ట్రాల్లో కోట్ల మంది ఓట్లను తొలగిస్తారు. ఇది మోడీ, ఎన్నికల కమిషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న బహిరంగ ఓటు చోరీ' అని పేర్కొంది. ఎస్ఐఆర్ అంశంపై సుప్రీ ర్టులో విచారణ జరుగుతుండగానే దీనిని చేపట్టడానికి ఈసీ ఎందుకు ఆసక్తి చూపుతోందని రాజ్యసభ ఎంపీ ప్రమోద్ తివారీ ప్రశ్నించారు.

**అసోంలో నో ఎస్ఐఆర్...** అసోంలో ప్రస్తుతానికి ఎస్ఐఆర్ ప్రక్రియ ఉండబోదని జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. అసోంలో పౌరసత్వానికి సంబంధించిన రూల్స్ భిన్నంగా ఉన్నాయని, కాబట్టి అక్కడ ఎస్ఐఆర్ చర్చించాలని కెన్ తెలిపింది. ఆ రాష్ట్రంలో ఎన్నారీ అమల్లో ఉందని అందుకే

ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్టు పేర్కొంది. తదుపరి దశలో ఎస్ఐఆర్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్లో ఎస్ఐఆర్‌కు ఎటువంటి అడ్డంకులూ లేదని తెలిపారు. ఆర్టికల్ 324 ప్రకారం ఈసీ తన విధులను నిర్వ హిస్తుందన్నారు. ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలు పదేపదే ఆందోళనలు లేవనెత్తుతు న్నాయని, అవి చట్టబద్ధమైనవేనని చెప్పారు.

**వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న తుది జాబితా...** పోలింగ్ అధికారులకు శిక్షణ మంగళవారం నుంచి ప్రారంభం కామద, బూత్ లెవల్ ఆఫీసర్స్ (బీఎల్ )లు ప్రతి ఇంటిని మూడుసార్లు విజిట్ చేస్తారని జ్ఞానేష్ కుమార్ తెలిపారు. ప్రక్రియలో భాగంగా ప్రింటింగ్ అండ్ ట్రెయినింగ్ అక్టోబర్ 28న ప్రారంభమై నవంబర్ 3వరకు జరుగుతుంది. నవంబర్ 4 నుంచి బీఎల్ లు ఇంటిని సందర్శిస్తారు. ఇది డిసెయిర్ 4వరకు కొనసాగుతుంది. అనంతరం డిసెంబర్ 9వ ముసాయిదా ఓటర్ల జాబి తాను ప్రచు రిస్తారు. వచ్చే ఏడాది జనవరి 8 వరకు దీనిపై అభ్యంతరాలు స్వీకరిస్తారు. ఈ క్రమంలో నోటీసులు అందుకున్న వారి వివ రాలను, ఫిర్యాదులపై జవవరి 31 వరకు విచారిస్తారు. ఫిబ్రవరి 7వ తేదీన ఓటర్ల తుది ముసాయిదాను ఈసీ వెల్లడించనుంది.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు




సంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. అక్టోబర్ 26న సంగారెడ్డి లోని కేకే భవన్ లో, జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో కనీస సౌకర్యాలు లేకుండా, ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులలో వరుస ఘటనలు జరుగుతున్న జిల్లా అధికారులు స్పందించటం లేదని విమర్శించారు. రాష్ట్ర టాస్క్ ఫోర్స్ అధికారుల నివేదిక బయట పెట్టాలని అన్నారు. ఇప్పటికే జిల్లా లో 17 ప్రైవేట్ ఆసుపత్రులకు పెయిన్ వేసినట్టు వార్తలు వస్తున్నాయి. 25 మంది నకిలీ వైద్యులను ఐఎంఏ గుర్తిస్తే జిల్లా ఆరోగ్య అధికారులు ఎం చేస్తున్నారని అన్నారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. రాష్ట్ర అధికారులు తనిఖీ లు చేస్తుంటే జిల్లా అధికారులు ఎం చేస్తున్నారని ప్రశ్నించారు.

మందులు, టెస్ట్ లకు అంతు లేకుండా ఉన్నదని అన్నారు. ల్యాబ్, స్కానింగ్ సెంటర్ లను కూడా పర్యవేక్షణ చేయాలనీ అన్నారు. కనీసం స్కానింగ్ మెషిన్ కూడా తనిఖీ చేయటం లేదంటే ఆరోగ్య శాఖను వెంటనే మంత్రి ప్రక్షాళన చేయాలని అన్నారు. లేనిచో ఆందోళన చేస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు మాణిక్యం, రమేష్ గౌడ్, తదితరులు

# యూపీలోని అయోధ్య మోడల్లో మామునూర్ ఎయిర్పోర్ట్

- ఎయిర్ పోర్ట్ అథారిటీ ప్లాన్
- విమానయాన శాఖ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం
- భూసేకరణ స్పీడప్ చేసేందుకు ఇటీవలే రూ.295 కోట్లు ఇచ్చిన రాష్ట్ర సర్కార్
- త్వరలోనే పనులు మొదలుపెట్టేలా ఏఏఐ అడుగులు




ఓరుగల్లులోని మామునూర్ ఎయిర్పోర్టును ఉత్తరప్ర దేశ్ రాష్ట్రంలోని అయోధ్య విమానాశ్రయం తరహాలో జెట్ స్పీడుతో నిర్మించేందుకు అడుగులు పడుతున్నా యి. భూసేకర ణకు అవసరమైన రూ.295 కోట్లు రేవం తిరెడ్డి ప్రభుత్వం ముందస్తుగా ఇవ్వడంతో పనులు వేగ వంతమయ్యాయి. రాష్ట్ర సర్కారు భూములను కేంద్రా నికి అప్పగిస్తే ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) వెంటనే రంగంలోకి దిగనుంది. యూపీలోని అయోధ్య ఎయిర్పోర్ట్ తరహాలో మామునూర్ ఎయి ర్పోర్టును తక్కువ సమయంలోనే నిర్మించి ఓరుగల్లువా సులకు బహుమతిగా అందించనున్నట్లు రాష్ట్ర సర్కారు, జిల్లా అధికారులకు సమాచారమిచ్చింది.

**50 శాతం భూసేకరణ కంప్లీట్..** మామునూర్ ఎయిర్పోర్ట్ భూసేకరణ కోసం పరిహారం పెంపు, రూ.295 కోట్ల నిధులు విడుదల తో ఈ ప్రక్రియ స్పీడప్ అయింది. వరంగల్ కలెక్టర్ సత్యశారద ఈ ప్రాజెక్ట్ పై స్పెషల్ ఫోకస్ పెట్టడం తో 50 శాతం భూసేకరణ పూర్తయింది. రైతుల భూములకు సంబంధించి రూ.138 కోట్ల వరకు చెల్లింపులు జరిగాయి. మిగతా వాటికి చెక్కులు జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఫండ్స్ అందుబాటులోఉండడంతో మిగతా భూ సేకరణ పూర్తి చేసి కేంద్రానికి అప్పగించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

**20 నెలల్లోనే అయోధ్య ఎయిర్పోర్ట్..** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ఫైజాబాద్ జిల్లాలో చేపట్టిన 'మహర్షి వాల్మీకి ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్(అ యోధ్య ధామ్)'ను ఏఏఐ అధికారులు కేవలం 20 నెలల్లోనే పూర్తి చేశారు. 821 ఎకరాల భూముల్లో రూ.1,625 కోట్లతో పనులు చేపట్టగా.. ఇంటర్నేష నల్ ఎయిర్ పోర్టుగా మూడు దశల్లో అభివృద్ధి చేసే క్రమంలో విమాన సేవలు అందించే మొదటి దశ పనులు కంప్లీట్ చేశారు. 2020 ఫిబ్రవరిలో పనులు మొదలుపెట్టి 20 నెలల్లో పూర్తి చేయగా.. ప్రధాని మోడీ 2023 డిసెంబర్ 30న దీనిని ప్రారంభించారు. 2024 జనవరి 10 నుంచి అయోధ్య విమానాశ్రయం నుంచిప్రయాణ సేవలు అందుబాటులోకి వచ్చాయి. రన్వే పొడవు 7,381 అడుగులు (2,250 మీటర్లు) ఉండగా, టెర్మినల్ 65 వేల చదరపు అడుగుల విస్తీ ర్ణంలో ఉంది. మొదటి దశలో టెర్మినల్లో 09 చెక్ ఇన్ కౌంటర్లు, 3 కన్వేయర్ బెల్ట్ లు ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొ చ్చారు. టెర్మినల్ బయట 4 పార్కింగ్ స్థలాలు, సర్వీస్, యుటి లిటీ ప్రాంతా లున్నాయి. ఇక్కడి నుంచి ప్రజాబాద్, అయోధ్యలను కలిపేందుకు నేషనల్ హైవే 27 మార్గంలో 4 లేన్ల అప్రోచ్రోడ్, ఫైర్ స్టేషన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏ టీసీ) టవర్, టెక్నికల్ బ్లాక్, ఫ్యుయల్ బంక్, 3 మిడిల్ క్లాస్ హోటల్స్, మరో 4 స్టార్ హోటళ్లు అందుబాటులో ఉండేలా ఎయిర్పోర్ట్ నిర్మించారు. అయోధ్య ఎయి ర్పోర్టులో మొదటి దశలో ఏ-321 రకం విమానాల నిర్వహణకు కావాల్సిన నిర్మాణం పూర్తయింది.రెండు లింక్ టాక్సీవేలతో పాటు ఏ-321 మాడల్ 8 విమానాలు పార్కింగ్ చేసేందుకు అనువుగా ఉంది... ప్రస్తుతం ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్, ఇండిగో ఎయిర్ లైన్స్ ఇక్కడి నుంచి బెంగళూరు, ఢిల్లీ, గ్వాలియర్, అహ్మదాబాద్, ముంబై వంటి నగ రాలకు సర్వీసులు అందుబాటులోకి తెచ్చాయి. విమానాశ్రయం

రెండో దశ అభివృద్ధిలో 50 వేల చదరపు మీటర్ల కొత్త టెర్మినల్ నిర్మాణాన్ని డెవలప్ చేసేలా ప్లాన్ చేశారు. రన్వే 2,200 చదరపు మీటర్ల నుంచి 3,750 మీ టర్లకు పెంచనున్నారు. 8 విమానాల నుంచి 18 విమానాల పార్కింగ్ స్థాయికి చేర్చేలా ప్రణాళికలు బరూపొందించారు.

**20 నెలల్లోనే నిర్మాణం... 253 ఎకరాలకు రూ.295 కోట్లు రిలీజ్..** ఓరుగల్లులో 40 ఏండ్లుగా ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలకు ఎన్నికల హామీగా పని చేసిన మామునూర్ ఎయిర్పోర్ట్ పునః ప్రారంభం విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. అడ్డంకులను ఒక్కొక్కటిగా క్లియర్ చేసింది. విమానాశ్రయానికి 949.14 ఎకరాల భూములు అవసరమని అధికారులు తేల్చగా, 696.14 ఎకరాలు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు మరికొన్ని చోట్ల సర్కారు భూములు ఉన్న నేపథ్యంలో, 253 ఎకరాలు (220 సాగు భూములు, 33 ఎకరాలు ఖాళీ స్థలాలు, ప్లాట్లు) సేకరించాల్సి వచ్చింది. భూమిలిచ్చే రైతులకు పరిహారం అందించేందుకు మొదట్లో రూ.205 కోట్లు అవుతాయని భావించి, గతేడాది నవంబర్ 17న నిధులు కేటాయించింది. తీరా రైతులకు ఒక్కో ఎకరానికి రూ.1.20 కోట్ల చొప్పున పరిహారం పెంచడంతో ఖర్చు పెరిగింది. దీంతో మరో రూ.90 కోట్లను సైతం రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 27న రిలీజ్ చేసింది.

**త్వరలోనే భూసేకరణ కంప్లీట్ చేస్తాం...** రాష్ట్ర ప్రభుత్వం మామునూర్ ఎయిర్ పోర్ట్ భూసేకరణకు నిధులను ఇవ్వడంతో ఈ ప్రక్రియను స్పీడప్ చేశాం. అయోధ్య ఎయిర్పోర్ట్ తరహాలో మామునూర్ ఎయిర్పోర్ట్ ను తక్కువ టైంలో పూర్తి చేసేందుకు విమానయాన శాఖ రెడీగా ఉంది. ప్రభుత్వ ఆదేశాలతో భూసేకరణపై స్పెషల్ ఫోకస్ పెట్టాం. త్వరలోనే భూసేకరణ పూర్తిచేసి

– ఎయిర్పోర్ట్ అథారిటీకి అప్పగిస్తాం. –డాక్టర్ సత్యశారధ, కలెక్టర్, వరంగల్

# ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులో మార్పులు..

- **లబ్ధిదారుడి ఖాతాలోకే ఉపాధి హామీ, స్వచ్ఛ భారత్ నిధులు: పొంగులేటి**
- **ఇకపై స్లాబ్ పూర్తయిన తర్వాత రూ.1.60 లక్షలు చెల్లిస్తామని వెల్లడి**



హైదరాబాద్: ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ లబ్ధి దారులకు నాలుగు విడతలుగా అందజేస్తున్న బిల్లుల చెల్లింపు ప్రక్రియలో స్వల్ప మార్పులు చేసినట్టు హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇండ్ల నిర్మాణంలో ఉపాధి హామీ పథకం కింద 90 పని దినాలు, స్వచ్ఛ భారత్ స్కీమ్ కింద టా యిలెట్ల నిర్మాణ పనులను చేసుకోడానికి కేంద్ర ప్రభు త్వం అనుమతి ఇచ్చినందున ఈ మార్పులు చేసినట్టు తెలిపారు. ఈ మేరకు అక్టోబర్ 27న ప్రకటన విడుదల చేశారు. కేవలం చెల్లింపుల షెడ్యూల్లో మాత్రమే మార్పులు చేశామని, లబ్ధిదారులకు మంజూరు చేసే రూ.5 లక్షల మొత్తంలో ఎలాంటి మార్పు ఉండదని మంత్రి స్పష్టం చేశారు. “ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రస్తుతం ఇండ్ల నిర్మాణం బేస్మెంట్ వరకు పూర్తయితే రూ.లక్ష, స్లాబ్ లెవల్ వరకు వచ్చిన తరువాత మరో లక్ష, స్లాబ్ పూర్తయిన తర్వాత రూ.2 లక్షలు చెల్లిస్తున్నం. అయితే ఉపాధి హామీ,స్వచ్ఛ భారత్ పథకాల కింద కలుగుతున్న లబ్ధి (90 పనిదినాలు, టాయిలెట్ల నిర్మాణం)కి సంబంధించిన నిధులు రూ.60 వేలు నేరుగా లబ్ధిదారుడి ఖాతాలోనే జమవుతాయి. ఈ నేపథ్యంలో లబ్ధిదారులకు ఇంటి స్లాబ్ వేసిన తరువాత చెల్లించే మొత్తం ఇప్పటి వరకు రూ. 2 లక్షలు ఉండగా, ఇకపై రూ.1.60 లక్షలుగా అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది” అని వెల్లడించారు. ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మిగిలిన లక్ష విడుదల చేస్తామని పేర్కొన్నారు. లబ్ధి దారులు ఈ మార్పులను గమనించి, ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

# ఆదిలాబాద్ లో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్...




ఆ ఒక్క నిర్ణయంతో మారనున్న ఆ జిల్లా ముఖచిత్రం అడవుల జిల్లా ఆదిలాబాద్ దశ మారబోతోంది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న విమానశ్రయ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. అటు కేంద్రం ఇటు రాష్ట్రం ఆదిలాబాద్ విమానశ్రయ నిర్మాణానికి పచ్చ జెండా ఊపడంతో భారీ విమానశ్రయ నిర్మాణం రూపుదిద్దుకోబోతోంది. సుమారు 3 కిలోమీటర్ల పొడవైన రన్వే.. నైట్ ల్యాండింగ్ సదుపాయం తో ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసింది. చిన్న విమానాశ్రయాన్నే నిర్మించాలని ముందుగా భావించినా భవిష్యత్తు అవసరాలను దృష్ట్యా భారీ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ఏఏఐ నిర్ణయం తీసుకుంది.అడవుల జిల్లా ఆదిలాబాద్.. విలువైన ఖనిజ సంపదకు కేరాఫ్ అడ్రస్. కశ్మీర్ టూ కన్యకుమారీలకు ప్రధాన ద్వారం. జిల్లాకు రైలు మార్గం ఉన్నా.. రాష్ట్ర రాజధానికి చేరుకోవాలంటే బస్ మార్గం మాత్రమే దిక్కు. రాష్ట్రం నుండి విసిరేసినట్టుగా ఉండటంతో అభివృద్ధిలోను ఈ జిల్లా ఆమడ దూరంలో నిలిచిపోయింది. మహారాష్ట్రకు కూత వేటు దూరంలోనే ఉండటంతో ఇక్కడ విమానశ్రయాన్ని ఏర్పాటు చేస్తే అభివృద్ధి సాధ్యం అవుతుందని ఆనాటి పాలకులు ఆలోచించారు. స్వాతంత్ర్యానికి ముందే ఇక్కడ విమానాలు ఎగిరిన ఘన చరిత్ర కూడా ఉండటంతో ఇక్కడ విమానాశ్రయాన్ని నిర్మించాలని మొదట్లో భావించారు. నిజాం కాలంలో యుద్ధవిమానాలకు ఊపిరిపోసిన చరిత్ర ఆదిలాబాద్ సొంతం కావడం.. 1930లోనే యుద్ధభూమికి వెళ్లే యుద్ధ విమానాలకు ఇంధనం నింపడానికి ఏకంగా 369 ఎకరాల భూమిలో ఒక ఏరోడ్రోమ్‌ను స్థాపించడం ఈ జిల్లా చరిత్ర సొంతం. ఇప్పుడు ఆ చరిత్రను నిజం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదిలాబాద్ లో విమానశ్రయాన్ని నిర్మించాలని ముందుకు వచ్చాయి.ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఏరోడ్రమ్ ప్రాంతంలో గతంలోనే సర్వే నిర్వహించిన 369 ఎకరాల భూమిలో చిన్న విమానాశ్రయాన్ని నిర్మించాలని అనుకున్నారు. అయితే భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంతంలో భారీ విమానాశ్రయాన్ని నిర్మించాలని ఏఏఐ నిర్ణయించడంతో.. ఓవైపు విమానాశ్రయం.. మరోవైపు భారతీయ వాయుసేన (ఐఏఎఫ్) స్టేషన్ ను ఇక్కడ నిర్మించాలని ఫిక్స్ అయ్యారు.1930లోనే యుద్ధభూమికి వెళ్లే యుద్ధ విమానాలకు ఇంధనం నింపడానికి ఏరోడ్రమ్ ప్రాంతాన్ని వినియోగించిన వాయు సేన.. తాజాగా తమ వైమానిక దళాలకు చెందిన విమానాల కోసం ఇక్కడ ఒక స్టేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 1970 చివరి వరకు పైలట్లకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించే హెలికాప్టర్లకు ఇంధనం నింపే కేంద్రంగా ఈ ప్రాంతాన్ని వాడుకున్న వాయుసేన.. 2014లో ఏరోడ్రోమ్‌ను పూర్తి స్థాయి వైమానిక దళ స్టేషన్‌గా మార్చాలని %ıజఓ% ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో పౌర విమానాలకు సైతం అవకాశం ఇవ్వాలన్న ఒప్పందంతో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆదిలాబాద్‌లో పౌర విమానాలు, ఎయిర్‌ఫోర్స్ విమానాలకు కామన్ రన్వే నిర్మించాలని కేంద్రం డిసైడ్ అయింది.ఎయిర్బస్ ఏ–320, బోయింగ్–737 రకం విమానాల రాకపోకలకు వీలుగా ఈ విమానాశ్రయాన్ని నిర్మించాలన్న రాష్ట్ర ప్రభుత్వ విన్నపానికి ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఆమోదం తెలిపింది. ఉదయం వేళల్లోనే కాకుండా రాత్రివేళల్లోనూ విమానాల ల్యాండింగ్, టేకాఫ్లు జరిగేలా వసతుల కల్పనకు కూడా సమ్మతించింది ఏఏఐ. ఈ నిర్ణయంతో ఏడు దశాబ్దాల కల పట్టాలెక్కినట్లైంది.ఆదిలాబాద్ పట్టణ శివారులోని శాంతి నగర్ లో నిజాంకాలం నాటి ఎయిర్ స్టాప్ ఉంది. ప్రస్తుతం ఇక్కడ ఉన్న 369 ఎకరాలకు అదనంగా మరో 300 ఎకరాల స్థలాన్ని సేకరించాలని నిర్ణయించారు. తాజాగా అన్ని అడ్డంకులు తీరిపోవడంతో భూసేకరణ ప్రక్రియ ప్రారంభించారు. వచ్చే 30 ఏళ్ల అవసరాలు తీర్చేలా ఇక్కడ నైట్

ల్యాండింగ్ లతో కూడిన పెద్ద విమానాశ్రయాన్నే నిర్మించనున్నారు. కన్సల్టెన్సీ సేవలు అందిస్తున్న ఏఏఐ తాజాగా ప్రభుత్వానికి రాసిన లేఖలో ఆదిలాబాద్లో ఎయిర్బస్ -380, బోయింగ్-777 విమానాలు (అతిపెద్ద విమానాలు) దిగే సామర్థ్యంతో కూడిన రన్వే అవసరమా లేక ఎయిర్బస్-ఏ320, బోయింగ్-737 రకం విమానాలు దిగే సామర్థ్యంతో కూడిన రన్వే కావాలా అని ప్రశ్నించింది.ఎయిర్బస్-ఏ320, బోయింగ్-737 స్థాయి విమానాలు దిగే రన్వే సరిపోతుందని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో 2 కి. మీ. నుంచి 3 కి.మీ. పొడవైన రన్వే నిర్మాణానికి నిర్ణయించింది ఏఏఐ. ఓ వైపు ప్రయాణికుల విమానాలు నిలిచే స్థలం, ప్రయాణికుల ప్రాంగణం మరోవైపు ఎయిర్ఫోర్స్ స్టేషన్ నిర్మాణం కానుంది. వాయుసేనకు దాదాపు 50-80 ఎకరాల స్థలం కేటాయించి మిగతా మొత్తాన్ని ప్రయాణికుల విమానాశ్రయానికి వినియోగించనున్నారు. విమానాశ్రయం ఏర్పాటుకోసం ఇప్పటికే ఆదిలాబాద్ శివారులో 369 ఎకరాలు విమానాశ్రయ భూములు ఉన్నాయి. వీటితో పాటు ఎయిర్ స్ట్రిప్ నిర్మాణానికి ఆదిలాబాద్ శివారులోని ఖానాపూర్లో 481.16 ఎకరాల పట్టా భూములు, 50 ఎకరాల అసైన్డ్ భూములు, అనుకుంటలో 535.38 ఎకరాల పట్టా భూములు, 34.04 ఎకరాల అసైన్డ్ భూములు, తంతోలిలో 261.27 ఎకరాల పట్టా భూములు, 5.02 ఎకరాల అసైన్డ్ భూములు కేటాయించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. మొత్తంగా 1590 ఎకరాల్లో విమానశ్రయాన్ని నిర్మాణం చేయాలని అధికారులు 2019 లోనే కేంద్రానికి రిపోర్ట్ పంపించారు. విద్యుత్, నీరు, రోడ్లు, భవనాల కోసం 40 కోట్ల నిధులు అవసరమవుతాయని అదికారులు అంచనా వేశారు. 2019 కి ముందు నుండే ఈ ప్రాంతంలో బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం కు అనుమతులు నిలిపేశారు. ఎయిర్ఫోర్స్ విభాగం అధికారులు కూడా ఇప్పటికే 12 సార్లు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. తాజాగా ఏఏఐ భారీ విమానశ్రయ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆదిలాబాద్ వాసుల ఆనందం అంబరాన్ని అంటుతోంది.ఆదిలాబాద్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటైతే ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.. అంతర్జాతీయ స్థాయిలో ఈ మూడు జిల్లాలకు గుర్తింపు వస్తుంది.. ఉత్తర భారతంతో తెలంగాణకు రాకపోకలు పెరిగి వ్యాపారంతో పాటు ఉన్నతాధికారులు, జాతీయ నాయకుల తాకిడి పెరుగుతుంది. ఈ భారీ విమానాశ్రయ నిర్మాణం పట్టాలెక్కితే అడవుల జిల్లా ఖ్యాతి ఖండాంతరాలు దాటడం ఖాయం.

# అయోధ్య ఆలయ పనులు పూర్తి..




అయోధ్య: చారిత్రక నగరం అయోధ్యలో శ్రీ రామ జన్మభూమి ఆలయానికి సంబంధించిన నిర్మాణ పనులన్నీ పూర్తయినట్టు శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రకటించింది. ప్రధాన ఆలయ ప్రాంగణంతో పాటు శివుడు, గణపతి, హనుమంతుడు, సూర్యదేవుడు, భగవతి దేవి, అన్నపూర్ణ దేవి, శేషావతార్ ఆలయ నిర్మాణాలు పూర్తయినట్టు 'ఎక్స్' లో వెల్లడించింది. "ఆలయ నిర్మాణానికి సంబంధించిన అన్ని పనులు పూర్తయ్యాయని రాముడి భక్తులందరికీ తెలియజేయడానికి మేం చాలా సంతోషిస్తున్నాము. ఈ దేవాలయాలపై జెండాలు, కలశాలను కూడా ప్రతిష్ఠించాం" అని ట్రస్ట్ పేర్కొంది. మహర్షి వాల్మీకి, రిషి వశిష్ఠ, రిషి విశ్వామిత్ర, రిషి అగస్త్య, నిషాద్రాజ్, శబరి, దేవి అహల్యకు అంకితం చేసిన ఏడు మండపాల నిర్మాణం కూడా పూర్తయిందని ట్రస్ట్ తెలిపింది. "సంత్ తులసీదాస్ ఆలయ నిర్మాణం పూర్తయింది. జటాయువు, పవిత్రమైన ఉడుత విగ్రహాలను సైతం ప్రతిష్ఠించాం" అని ట్రస్ట్ వివరించింది. ప్రస్తుతం ప్రజలకు నేరుగా సంబంధం లేని పనులు మాత్రమే కొనసాగుతున్నాయని చెప్పింది. సరిహద్దు గోడ, ట్రస్ట్ కార్యాలయం, గెస్ట్ హౌస్, ఆడిటోరియం వంటి పనులు జరుగుతున్నాయని పేర్కొంది.

# కృష్ణా ప్రాజెక్టులపై గత ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యం...

- **నల్లగొండ, పాలమూరుకు తీరని అన్యాయం: సీఎం రేవంత్ రెడ్డి**
- **పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ఎస్ఎల్బీసీని పట్టించుకోలే..**
- **ఎస్ఎల్బీసీ పూర్తి చేసి నల్లగొండకు నీళ్లిస్తం**
- **గ్రీన్ చానల్ ద్వారా నిధులు విడుదల చేస్తం**
- **42 కి.మీ టన్నెల్ ద్వారా ప్రపంచంలో ఎక్కడా లేదు**
- **గ్రావిటీ ద్వారా నాలుగు వేల క్యూసెక్కులు తరలిస్తం**
- **తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీళ్లు తీసుకెళ్తం**



కృష్ణా ప్రాజెక్టులను పదేండ్లు ఏలిన గత ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టించుకోలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నవంబర్ 3న ఆయన ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను చేపట్టేందుకు అత్యంత కీలకమైన ఏరియల్ ఎలక్ట్రోమాగ్నెటిక్ సర్వేని ప్రారంభించారు. తొలిరోజు సర్వేను స్వయంగా పరిశీలించారు. అనంతరం నాగర్ కర్నూలు జిల్లా మన్నేవారి పల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీ పూర్తి చేసేందుకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు.ఇందుకోసం గ్రీన్ చానల్ ద్వారా నిధులు విడుదల చేస్తామని చెప్పారు. నవంబర్ 3న ప్రారంభించిన ఏరియల్ ఎలక్ట్రోమాగ్నెటిక్ సర్వే టన్నెల్ తవ్వడంలో కీలకంగా వ్యవహరిస్తుందని చెప్పారు. మిలిటరీ టెక్నాలజీ అని అన్నారు. రెండున్నర మీటర్ల ముందుగానే లోపల ఉన్న మట్టి పరిస్థితిని వివరిస్తుందని ముందుకు వెళ్లొచ్చా..? లేదా..? అనేది ఇండికేట్ చేస్తుందని, దానికి అనుగుణంగా ఏర్పాట్లతో టన్నెల్ పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.టన్నెల్ పూర్తి అయితే గ్రావిటీ ద్వారా నాలుగు వేల క్యూసెక్కుల నీటిని తీసుకెళ్లొచ్చని అన్నారు. ప్రపంచంలో 42 కిలో మీటర్ల టన్నెల్ లేదని అన్నారు. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీటిని తీసుకెళ్లనున్నట్టు చెప్పారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు 1983లో మంజూరు అయిందని సీఎం అన్నారు. నలభై ఏండ్లు దాటినా ఇప్పటి వరకూ పూర్తి కాలేదని చెప్పారు. గతప్రభుత్వం కృష్ణా ప్రాజెక్టులను గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ ప్రాజెక్టును పూర్తి చేయలేదని అన్నారు. పాలమూరు జిల్లాకు చెందిన తాను సీఎంగా, నల్లగొండ జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నామని, ఈ ప్రాజెక్టు ఇప్పుడు కాకుంటే ఎప్పుడూ పూర్తి కాదని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం జరిగినందునే తెలంగాణ ఉద్యమం వచ్చిందని సీఎం అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కూడా ప్రాజెక్టు పూర్తి కాలేదంటే కేసీఆర్ కు చిత్తశుద్ధి లేదనేది అర్థమవుతుందని

అన్నారు. తెలంగాణ ఏర్పడేనాటికి 30కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయిందని కానీ కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10 కి.మీ టన్నెల్ పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. ఈ ప్రాజెక్టులో కమీషన్ కూడా రాదని కేసీఆర్, హరీశ్ రావు ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారని ఆరోపించారు. ఏపీలో జగన్ ప్రభుత్వంపోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరు కున్నారని ధ్వజమెత్తారు. రూ. 2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే నల్గొండ జిల్లాకు నీరు అందేది కదా అని అని ప్రశ్నించారు.

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 27 వేల కోట్లు ఖర్చు చేసినట్టు చెప్తున్న కేసీఆర్ ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదని విమర్శించారు. సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**డిసెంబర్ 31 లోగా ముంపు బాధితుల సమస్య పరిష్కారం :** ఎల్ఎల్బీసీ కారణంగా ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్య తండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుంటామని సీఎం చెప్పారు. డిసెంబర్ 31 లోగా సమస్యలు పరిష్కరించే బాధ్యత తమదని అన్నారు.

# కేంద్రం సహకరించకపోయినా మక్కలు కొంటున్నాం

- **ఇందుకోసం రూ.2,400 కోట్లు కేటాయించాం: మంత్రి తుమ్మల**
- **పంటల సేకరణపై అధికారులతో సమీక్ష**



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేకపోయినా రైతుల నుంచి మక్కలు కొంటున్నామని, ఇందుకోసం రూ.2,400 కోట్లు కేటాయించామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. పక్క రాష్ట్రాల్లో మద్దతు ధర అమలు చేయకపోవడం వల్ల అక్కడి రైతులు ఇక్కడికి వచ్చి అమ్ముకునే అవకాశం ఉందని, దీని వల్ల మన రైతులు నష్టపోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాల రైతులు మన దగ్గర అమ్మితే సదరు అధికారులపై కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. అక్టోబర్ 25 న సెక్రటేరియెట్లో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల ఉన్నతాధికా రులతో మంత్రి పంటల కొనుగోళ్లపై ఆయన సమీక్ష నిర్వహిం చారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ...పత్తి, సోయా, పెసర లాంటి పంటలకు మద్దతు ధర దక్కేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రైస్ సపోర్ట్ స్కీమ్ కింద సోయాపెసర కొనుగోళ్లకు కేంద్రం నుంచి అనుమతుల కోసం కేంద్ర అధికారులకు లేఖ రాయాలని సూచించారు. రైతులు పత్తిని దళారులకు అమ్మి మోసపో కుండా, సీసీఐ సెంటర్లలో అమ్మేలా చర్యలు తీసుకోవాల న్నారు. మార్కెట్ యార్డుల్లో తేమ శాతం పరీక్షించే మాయిశ్చర్ పరిక రాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని ఆదే శించారు. మార్కెటింగ్ శాఖ యంత్రాలు, పరికరా లకు ఇన్వెంటరీ నిర్వహిస్తూ క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయాలన్నారు.

**సోయా, పెసర, మినుములు కేంద్రమే కొనాలి**

రాష్ట్రంలో సాగైన సోయా, పెసర, మినుము పంటలను కేంద్రం ప్రభుత్వం కొనాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాను మంత్రి తుమ్మల లెటర్ రాశారు. "రాష్ట్రంలో వానాకాలం సీజన్లో సోయాబీన్, పెసర, మినుముల దిగుబడులు ఊహించిన దానికంటే ఎక్కువగా రావడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ పంటలను కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ అంచనాల ప్రకారం... సోయా 3.66 లక్షల ఎకరాల్లో సాగు కాగా 2.79 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనాలు ఉన్నాయి. అలాగే, పెసర 58.7 వేల ఎకరాల్లో సాగు కాగా 16.3 వేల టన్నులు, మినుము 21.45 వేల ఎకరాల్లో సాగవగా 6.84 వేల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశాం. ఈ పంటలు అక్టోబర్, నవంబర్ నెలల్లో మార్కెటు వస్తాయి. ప్రస్తుత మార్కెట్ రేట్లు మద్దతు ధర కంటే చాలా తక్కువగా ఉన్నాయి. కేంద్రం త్వరగా నాఫెడ్, ఎన్ సీఎఫ్ ద్వారా రాష్ట్రంలో మార్కెఫెడు నోడల్ ఏజెన్సీగా నియమించి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలి" అని తుమ్మల కోరారు.